
ఖర్చులు తగ్గించుకొనేందుకు-
సిఫార్సుప్రకారం ఎరువులను వాడండి







వర్షాధారపు వేరుశనగ పంటకు సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన చాలా లాభకరం.

ఏ పంటకైనా ఎరువుల వాడకం ద్వారా ఒక క్వింటాలు దిగుబడి కయ్యే ఖర్చును తగ్గించవచ్చు వర్షాధారపు వేరుశనగకు. సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన ఒక క్వింటాలు వేరుశనగ పండించ టానికి అయ్యే ఖర్చు క్రింద సూచించిన విధంగా తగ్గుతుంది

వర్షాధారపు వేరుశనగ	ఎరువులు వేయకపోతే	సిఫార్సు ప్రకారం ఎరువులు వేసినప్పుడు
ఎకరానికి సాగుబడి ఖర్చు	రు 520/-లు	రు 680/-లు
ఎకరానికి దిగుబడి	3 క్వింటాళ్లు	6 క్వింటాళ్లు
క్వింటాలుకు ఖర్చు	రు 173/-లు	రు 113/-లు

పంట ఖర్చులు తగ్గించుకోవాలన్నా, హెచ్చు లాభాలు పొందాలన్నా సిఫార్సు ప్రకారం ఎరువులను వాడాలి ఎరువుల వాడకంద్వారా పైరు బెట్ట పరిస్థితులను కూడా చాలావరకు తట్టుకొని, ఆశించిన ఫలితాన్ని యిస్తుంది.

వర్షాధారపు వేరుశనగకు అనువైన ఎరువు విజయ్ 14-28-14. ఎకరానికి 45 కిలోల విజయ్ 14-28-14 ను 10 కిలోల మ్యురేట్ ఆఫ్ పొటాష్‌తో కలిపి దుక్కిలో విత్తేటప్పుడు విత్తనానికి 5 సెం మీ. లోతుగాను, 5 సెం మీ. ప్రక్కగాను వేయండి.

హెచ్చు లాభం పొందటానికి అనువుగా మీరు వర్షాధారపు వేరుశనగతోపాటు కందిని మిశ్రమ పంటగా వేసుకోవచ్చును.

ఇంకా వివరాలకు ఈ క్రింది విరునామా నుండి ఈ పంటకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు
లిమిటెడ్
44, శాంతినగర్,
హైదరాబాద్-500 028

VIJAY
MADRAS FERTILIZERS



పైర్ల సరియైన పోషణకు
విజయ్

HTM-MFL-2793

విజయ్ 14-28-14 ఎరువుల నిర్ణీత పరిమాణముల శాతం	
నత్రజని	14
భాస్వరం	28
పొటాష్	14
నింపుడు పదార్థం (మెత్తటి ఇసుక లేదా డాలమైట్)	11 5



ముఖచిత్రం

ఆ.వె. గుడ్డలన్ని విప్పి— గోచి బిగియగట్టి,
ఉరధరమ్ము దోడిగి—ఉలుకులోద, (బుట్ట)
వంపు వెన్నుజూపు వయ్యారి మాధవిన్—
వెర్రి జూచువారు— వేనవేలు.

డాక్టరు సమ్మెట శ్రీనివాసరావు (విశాఖపట్నం)

* * *

23—4—82 వార పత్రికపై ముఖచిత్రం (మాధవి) చాల జుగుప్సాకరంగా ఉన్నది. ప్రతివారం అనేక మంది చిన్నపిల్లల చేతుల్లో కూడా తిరుగాడే బహుళ ప్రచారం గల మీ పత్రికలో ఆ విధమైన చిత్రాలు ప్రచురించటం, సకుటుంబముగా చూడ లేని చిత్రాలస్థాయికి మీ పత్రిక గూడా దిగజారి పోవుటం చాలా శోచనీయం. ఇకముందు అటువంటి పరిసితి రాకుండుగాక.

ఎస్. కృష్ణమాచార్య (విల్లివాకం, మద్రాసు)

ముఖచిత్రం మాధవిని చూస్తుంటే మాకు చాల బాధ కలిగింది. మా ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం ఒక శృంగార, అర్ధనగ్న ముఖచిత్రాలతో వెలవరిస్తుంటే మా ఇంట్లో ఆ సంచిక ఏవిధంగా చూడాలో అర్థం కాలేదు ఈ సంచిక వచ్చినవెంటనే చదివేయాలన్న ఆతృతఅంతా ఆవిరై పోయింది. దానికి కారణం ముఖ చిత్రమే అని వేరేగా చెప్ప అవసరం వుందా ?

పి. ఉమామోహన్ (కాశీబుగ్గ)

23—4—82వ తేదీతో వెలువడిన 'పత్రిక' చాలా బాగుంది. కానీ "మాధవి" భంగిమ బాగో లేదని తెలియ జేయడానికి కించిత్ బాధ కల్గు తోంది. దయచేసి "సభ్యత"కి ప్రాధాన్యతనివ్వండి. తెలుగుసినిమాలో అస్తమానూ, "అర్ధనగ్న" దృశ్యా లతో విసిగెత్తిపోయిన ప్రజలకి "పత్రిక" పై ముఖ చిత్రాలు రిలీఫ్‌నిస్తూవచ్చాయి.కాబట్టి దయచేసి...

పెన్మెత్స సూరిబాబు (హైదరాబాద్)

* * *

తేది23—4—82పత్రికనుచూసి మా ఇంట్లో వాళ్ళందరు మనపత్రికేనా ఇది ?అని ఆశ్చర్యపోయారు, ఈ ఒక్క అశ్లీన ముఖచిత్రంవల్ల మా (నా) అభి మాన పత్రికనుఅందరు తిట్టడం నాకు చాలా బాధగా ఉన్నది. దయచేసి ఇటువంటి ముఖచిత్రాలు ప్రచు రించవద్దు.

ఎస్. బాబు (పెద్దాపురం)

(66 వ పేజీ చూడండి)


ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 21–5–'82
దుందుభినామ సం. వైశాఖ బ. త్రయోదశి
సంపుటము 75 : సంచిక 37
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్ట్‌లో ఏడాది చందా రు. 67–60
ఆరు మాసాల చందా రు. 33–80
విడిప్రతి వెల రు. 1–25 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి పూజా సక్సేనా
ఫొటో : కాజాన్

లోకంపోకడ * డామెన్



సీరియల్

ఒడిదుడుకులు

"విశాఖి"

3

(గత సంచిక తరువాయి)

కలకత్తాకి వచ్చి చేరేంతవరకూ భర్తని ఏమీ ప్రశ్నించకుండా మామూలువిషయాలే మాట్లాడుతూ జాగ్రత్తగా గడిపింది. కలకత్తాలో అలీపూరులో అత్తగారింటిలోకి వెళ్ళాక కాస్త బాధ పడింది, క్రొత్త పెళ్ళి కూతురు గృహప్రవేశం ఇలాగేనా? అని. హారతి యిచ్చేవాళ్ళు లేరు. 'కుడికాలు పెట్టమ్మా' అనేవారు లేరు. తాళం పెట్టిన ఇంటి తలుపుల్ని తాళం తీసి భర్త లోపలికి వెళ్ళగానే తాను కుడికాలు లోపలికి పెట్టి వచ్చింది. రంగనాథ్ లోపలికి తీసుకెళ్ళాడు.

"ఇదే డ్రాయింగు రూము" అంటూ ఆ హాలులోకి తీసికెళ్ళాడు.

ఆ డ్రాయింగు రూము అతి సుందరంగా అలంకరించబడివుంది. అందమైన బొమ్మల్నీ, విగ్రహాలనీ, పెయింటింగ్సునీ చూస్తూ నేలమీద పరచిన తివాచీమీద మెత్త మెత్తగా అడుగులు వేస్తూ అంతా ఆనందంతో మైమరచి చూసింది. రంగనాథ్ వాళ్ళు డబ్బున్నవాళ్ళని తనకంటే గొప్పవారనీ తండ్రి చెప్పటం విన్నది - కానీ యింత ధనవంతులని అనుకోలేదు.

"మాలినీ రా లోపలికి వంటిల్లు చూపిస్తాను సుందరం వంటవాడన్నాడు. కబురంపితే వస్తాడు" అన్న మాటలతో మళ్ళీ మామూలు స్థితికి వచ్చి భర్త వెనుకే ఇల్లంతా తిరిగి చూసింది. తనగది అన్న గదిని పరీక్షించి చూసింది లేత గులాబీ రంగుతో ఉన్న సిల్కు గోడలు డన్‌లప్ పరుపులు, పెద్ద డ్రెస్సింగ్ టేబులు, వార్డ్‌రోబ్, బుల్లి ఫ్రిజిడేరు, కార్పెటు అన్నిటినీ విస్మయంగా చూసింది.

తను బట్టలన్నీ సర్దేసరికి రంగనాథ్ "గీజర్‌లో నీళ్ళు వేడిగా వుంటాయి, స్నానం చెయ్యి" అంటూ తనతలని తుడుచుకుంటూ బయటికి వెళ్ళిపోయాడు. చక్కగా స్నానం చేసి బట్టలు మార్చుకుని డైనింగ్ హాలులోకి వచ్చేసరికే, ఎప్పుడొచ్చాడోగానీ వంట మనిషి పొగలు కక్కే కాఫీని చేతికిస్తూ "నమస్కారమమ్మా!" అన్నాడు తల వంకించి కాఫీ త్రాగుతూ వెనకాలే వచ్చిన భర్తని చూస్తూ "ఎప్పుడు బయటికి వెళ్ళారు" అని ప్రశ్నించింది.

"వీళ్ళు యిక్కడే వెనకప్రక్క సర్వెంటు క్వార్టర్సులో వుంటారు. ఇక్కడికి వెళ్ళక్కర లేదు. మనం వచ్చిన అలికిడి అవగానే వచ్చేస్తారు. అంతగా వాళ్ళు చూసుకోకపోతే మనం పిలవగానే వస్తారు" అన్నాడు

కాఫీ త్రాగాక మరీ అలసటగా లేకపోతే కలకత్తా ఒకసారి తిరిగివద్దాం అనుకుంది.

మనస్సులోని మాట తెల్సికొన్నట్లు రంగనాథ్- "అలా ఒక రవుండు వెళ్ళి వద్దామా" అన్నాడు.

"ఊఁ" అంది.

జరిగిన కథ — 1 : శోభనం రాత్రే భర్త రంగనాథ్ మూర్ఛ రోగ్రగస్తుడని గ్రహిస్తుంది డాక్టర్ మాలిని. తండ్రికి తెలియనివ్వక ట్రీట్‌మెంట్ కోసం అతనిని కలకత్తా తీసుకెళ్తుంది.

షెడ్డులోంచి కారు బయటకి తీస్తున్న భర్త రూపంకేసి మైమరచి చూసింది. అంతట్లోనే భయం! డ్రైవు చేస్తుంటే ఫిట్సు వస్తే అన్న అనుమానం. మళ్ళీ అంతగా వస్తే చూద్దాం అనుకొని కారెక్కింది. "మరి వంట..." అంటూన్న మాలినిని చూస్తూ "వంట ఏమిటని కూడా చెప్పక్కరలేదు. వంటతనికి అన్నీ తెలుసు. మా యింట్లో ఎవరికేది యిష్టమో అది వండటం చేతనవును" అంటూ అతి స్టైలుగా డ్రయివు చేస్తూ, ప్రూర్వాని చోట్లని చూపుతూ "ఇదే చౌరంగి, ఇదే మైదాన్, ఇది రాష్‌బిహారీ అవెన్యూ, ఇది లేక్ మార్కెట్టు, మద్రాసీలంతా ఈ చోట వుంటారు. ఈ మార్కెట్లో, వాళ్ళది" అంటూ కలకత్తాకి గైడులాగ ఊరిలో చాలా భాగాల్ని చూపి మళ్ళీ ఇంటికి తీసుకొచ్చాడు.

భోజనమయ్యాక మాలిని కాస్త స్థిమితంగా ఊపిరి వదిలింది డ్రయివింగ్ చేస్తుంటే రంగనాథ్ కేమీ కాలేదు. ప్రయాణం అలసట కూడా భర్తని ఏం చెయ్యలేదు అని తృప్తి పడింది.

అన్నిపనులూ అయి వంటతను సర్వెంటు క్వార్టర్సులోకి వెళ్ళాక తనగదిలోకి వెళ్ళే ముందు రంగనాథ్ తలుపులన్నీ మూసి వీధి తలుపు తాళంవేసి వచ్చాడు. గదిలో మంచం దగ్గరగా నిల్చున్న మాలినిని చూడంగానే రంగనాథ్‌కి నిన్నటివిషయం గుర్తుకువచ్చింది. ఆదుర్దా, ఆందోళనా ఎక్కువయి గబగబా మంచం దగ్గరకొస్తూ మళ్ళీ వస్తుందేమో, మళ్ళీ వస్తుందేమో అన్న బెంగెక్కువ అవడంతో మంచంమీదకి ఒరిగిపోయాడు.

పెట్టు కేటం పోనీలాగా స్పష్టంగా దాకి పోయినా రావడం వచ్చింది. మాలిని అతని గమనించి అన సూట్‌కేసులోంచి చుట్టలు తీసింది. భర్తని వాటా ఎక్కి పచారాలు చేసింది. కొన్ని రోజులు గడిచి రంగనాథ్ మంచి నిద్ర దిగిన తర్వాత లేచుకుని సెట్టు జగ్‌తోసహా వచ్చింది. అన్ని సిద్ధం చేసి నిద్రా భంగా పడుకున్న భర్తని చూసి మరునాడు అప్పో డాక్టరుని డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళాలి అని నిశ్చయించుకుని ఆ మంచం పైననే ఒక వారగా కూర్చున్నట్టూ గాక, పడుకున్నట్టు గాక విశ్రమించింది.

4

మర్నాడు బ్రేక్‌ఫాస్టు అయ్యాక వెళ్ళగా భర్తను సమీపించి వంటి గదిని చూసి "ఇది మీకు తెలుసా" అని అడిగింది.

"రాష్ట్ర గారి వలసని గారు లటారా? విన్నావే చెప్పానుగా మ్యాగజైన్లంతా అక్కడే వుంటారని. ఏం ఎందుకు?" అన్నాడు.

"అన్న"నంది

"సరే తీసుకెళ్ళను ఎందుకు చెప్పి?"

"అదే వినాలికే తెలిసిన డాక్టరు కోసరమని" నవ్వుతూ, తియ్యపడుతూ చెప్పింది.

"మ్యారేజ్ వద్దను కోసగా అయితే నన్ను చిన్నప్పుడు చూసిన డాక్టరు మూర్తి దగ్గరకే వెళ్దాం" అన్న రంగనాథ్ మాటలకి కాస్త వులిక్కిపడింది

"సరే మీ ఇష్టం, డాక్టరు మూర్తి దగ్గరకే వెళ్దాం" అంది.

కారు డ్రయివు చేస్తానంటే వద్దంది. తానే స్టీరింగు తీసుకుంది. భర్త ఇమ్మన్న ఇన్‌స్ట్రక్షన్స్‌తో జాగ్రత్తగా డాక్టరు మూర్తి గారింటికి తీసుకెళ్ళింది

డాక్టరుగారు బయటికి వచ్చారు —

"నౌమస్కార్ అంకుల్" అని చాలాకాలం అని పిల్చినాని తల గుండ్లో మాటాడ్డం సాగారు.

"రండి, రండి. ఎలా జరిగింది? మీరు సంతోషంగా వింటూనే సమాలు నేర్చుకున్నా కమ్మని డాక్టర్" అంటున్న మూర్తికి తామా ఒక డాక్టరునే అని చెప్పింది. ఇన్విటేషన్లో పెట్టకపోయినా తనకి తెలుసు నన్నారాయన.

"వెరీగుడ్" అంటున్న డాక్టరు గారితో రంగనాథ్ గబ గబ తనగారితో తన ఫిట్సు గురించిలా వుంది చెప్తున్నంతసేపు వింటూ కూర్చుంది.

"ఐయామ్ సో సారి. ఇన్నేళ్ళకెలావచ్చింది? అందుకే మారేజ్ మే నాట్ బి గుడ్ అంటే మీ పేరెంట్సు డిడ్ నాట్ కేర్" అంటూ మాలిని కేసి తిరిగి యింగ్లీషులో చెప్పేరు. మరీ చిన్నతనంలో ఎపిలెప్సీ లాగ వచ్చిన రంగనాథ్‌ని అతి జాగ్రత్తగా ట్రీటు చేసి మామూలు మనిషిని చేసాననీ, అందుకే అనవసరపడి పెళ్ళి చెయ్యవద్దన్నాననీ చెప్పేరు. అయినదానికి విచారించకుండా ఇప్పుడు మళ్ళీ ట్రీటుమెంటు ప్రారంభించి చూస్తే సరి. అంతగా లొంగిక పోతే మ్యెడ్రాసులో తన జూనియర్ అయినా తన కంటె జీనియస్ అయిన డాక్టరు మూర్తిగార్కి చూపించవచ్చనీ, అంతదాక ఇద్దరూకూడా జాగ్రత్తగా వుండాలనీ పెళ్ళయిన విషయం మరచి పూరికే స్నేహితులుగావుండండనీ అంటూన్న డాక్టరు మాటలకిద్దరు తలలూ పేరు. డాక్టరుగారు వ్రాసిచ్చిన మందులతో టి ఇంటికి చేరుకున్నారు.

రంగనాథ్ కి మనస్సంతా వీదోలా అయిపోయింది. తనకీ విషయం అమ్మానాన్నా చెప్పివుంటే ఇలాగ జరగకపోవును కదా అని బాధ పడ్డాడు. మాలిని మాత్రం భర్తని జాగ్రత్తగా చూసుకుని మామూలు మనిషిని చెయ్యాలని, మందులని జాగ్రత్తగా వాడాలని, ఒక్కపూట కూడా మానకూడదని భర్తతో పదే పదే చెప్పి తానే స్వయంగా మొదటిసారి మాత్రలని యిచ్చి మాత్రలు మింగేంతవరకూ చూపింది.

"జరిగిన దాన్ని గురించి ఆలోచించకండి.



ఏడడుగులు

జరగబోయేదాన్ని గురించి నే చూసుకుంటాను. సరేనా" అంటూ భర్తతో చెప్పి భోజనం గురించి చూట్టానికి వెళ్ళింది.

ఆ రోజు ఇద్దరూ జాగ్రత్తగా వున్నారు. మరో మాటలకి అవకాశం రాకుండా ఇద్దరూ పుస్తకాలు చదివేరు. ఎవరికి వారే విడదీసిన మంచాల మీద పడుకున్నారు. మధ్యలో ఏ టేబిల్ లైటు రాత్రి రెండు గంటల దాకా వెలుగుతూనే వుంది. నిద్రపోతూన్నట్టు నటిస్తూన్న మాలినిని చూస్తూ దీపం ఆర్పేడు రంగనాధ్. కానీ ఇద్దరికీ ఆ రాత్రి శివరాత్రే అయింది. ఎప్పుడో అలసిన మనస్సులతో మెల్లగా నిద్రలోకి జారుకున్నారు—

ఒక వారం రోజులు అతిజాగ్రత్తగా మందులు వాడాక ఇంక ఫిట్సు రాదన్నట్టుగా అనిపించి ఆ రోజు ఆఫీసుకి వెళ్తానన్నాడు రంగనాధ్. డాక్టరు ముఖర్జీకి ఫోను చేసి సరేనన్నాక అలాగే వెళమంది. ఆఫీసుకి వెళ్ళాడు రంగనాధ్. సామాన్లన్నీ సరిచేసి కూర్చున్న మాలినికి వీధిలో కారు హారన్ వినిపించింది. కారులోంచి అత్తగారు సుశీలమ్మ, మావగారు, లావణ్యా దిగారు. డ్రైవరు సామాన్లన్నీ లోపల పెట్టాక వాళ్ళు లోపలికి వచ్చేరు. వాళ్ళని చూసి లేచి నిల్చుంది.

"ఏడేడమ్మా" అన్న మావగారి ప్రశ్నకి "ఆఫీసు కెళ్ళారు" అంది.

అబ్బ వీళ్ళొచ్చేసారు! ఇంక సగం భారం తగ్గింది. అయిన్నీ గురించి అన్నీ వివరంగా కనుక్కోవచ్చుననుకుంది. మానవునిలో ఈ ఆశ అన్నదే లేకపోతే జీవితమే దుర్భరమైపోతుంది.

అత్తగారి దగ్గర్నుంచి ఆప్యాయతని ఎదురు చూసింది మాలిని. లావణ్య నుంచి స్నేహాన్ని ఎదురు చూసింది.

సాయంత్రం భర్త వచ్చేవరకు వాళ్ళ ప్రయాణ విశేషాలు వింటూ వాళ్ళతో బాటే వుంది. సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చి రాగానే రంగనాధ్ ఆత్రుతగా తండ్రి దగ్గరగా వెళ్ళి "డాడీ డాక్టరు ముఖర్జీ మీకేం చెప్పేడు?" అంటూ సూటిగా ఉపోద్ఘాతమేం లేకుండా అడిగేడు. సుశీలమ్మ, లావణ్యా నిర్ఘాంత పోయేరు. "నే చెప్పితే విన్నావు కాదు కదా" అన్నట్టుగా సుశీలమ్మగారి కేసి

అంతర్రాష్ట్రీయ స్థాయి పనితనం. అత్యాధునికమైన ఆకారం.


నెల్కో కేసెట్ రికార్డర్లూ, 2-ఇన్-1లూ... అధునికమైన జపాన్ ఐ.సి.టెక్నాలజీతో.

అంతర్రాష్ట్రీయ స్థాయి ఫీచర్లు :
నెల్కో కేసెట్ రికార్డర్లు, 2-ఇన్-1లు చూడండి. వాటి అంతరాష్ట్రీయ స్థాయి విశేష ఫీచర్లు, అత్యాధునికమైన ఆకారం మిమ్మల్ని ముగ్ధుల్ని చేస్తాయి. మన దేశంలో కవివినీ ఎరుగని కొన్ని విశేషాలు వీటిలో ఉన్నాయి. ఉదాహరణకి— మల్టీ ఫంక్షన్, ఆడియో మరియు రేడియో ఐ సి లు, మ్యూజిక్‌లో తక్కువ డిస్టార్షన్ కోసం డి.సి ఎలెక్ట్రానిక్స్ గడబడలేని రేడియో ప్రసారం కోసం సెరమిక్ ఫిల్టర్, డబల్ ట్యూన్డ్ ఐ ఎఫ్ టి. లు వేరియబుల్ మానిటరింగ్ సౌండ్ కంట్రోల్.

అంతర్రాష్ట్రీయ స్థాయి నాణ్యత :
నెల్కో కేసెట్ రికార్డర్లలో మీకు ఇష్టమైన మ్యూజిక్ ఎంతో చక్కగా వినవచ్చును. అంతరాష్ట్రీయ స్థాయి మ్యూజిక్ నాణ్యత మీకు తెలుస్తుంది, మీరు ఒకసారి వీటిని విన్నారంటే డబ్బా శబ్దం భరించవలసిన అవసరం ఇంక లేనేలేదు!

అంతర్రాష్ట్రీయ స్థాయి మ్యూజిక్ :
ఎక్కువకాలం, నాణ్యతతో విశ్వాసనీయంగా పని చేయడం కోసం, అంతరాష్ట్రీయ స్థాయి ఐ. సి. లు, టేప్ మెకానిజాలు విలాసైన కాంపొనెంట్లూ ఉపయోగించబడ్డాయి. అందుకే, మీ కిష్టమైన ఘంటసాల గొంతులో జీర, బాలసుబ్రహ్మణ్యం గొంతు బొంగురు పోవడంవంటివి జరగనే జరగదు. ఎన్ని రోజులు తర్వాతైనా!

XDK 5021: 3 బాండ్ రేడియో కేసెట్ రికార్డర్.
XDK 6031: పోర్టబుల్ స్టీరియో రేడియో కేసెట్ సిస్టమ్
ADK 1021: డీలక్స్ పోర్టబుల్ కేసెట్ రికార్డర్.
ADK 1013: పోర్టబుల్ కేసెట్ రికార్డర్.



Creative Unit-5223 Tel.

చూపిని రాజేశ్వర్ కొడుకుని చూస్తూ "మన్నెప్పుడు చూసావతన్ని" అడిగారు.

"నాకు మళ్లీ అటాక్ వచ్చిందండీ" అంటున్న రంగనాథ్ కేసి బెంగగా చూసేరు అందరూ.

5

అత్తగారు వచ్చాక మెల్లగా అన్నీ సర్దుకుంటాయి. రొటీనులో పడితే తన ప్రాక్టీసు గురించి అడుగుదామని అనుకున్న మాలినికి ప్రశ్నలెక్కువయ్యాయి.

డాక్టర్ ముఖర్జీ రంగనాథ్‌కి వివాహం అంత మంచిది కాదని వివరించినా మాతృత్వంలో అన్నీ విషయాలు మర్చిపోయి తన కొడుక్కి పెళ్లి చేయాలి, లోకంలో అందరిలాగే వాడూ ఉండాలి, ఈ ఆస్తికి వారసుడినివ్వాలన్న ప్యార్థంతో డాక్టరుగారి మాటల్ని లెక్కచెయ్యకుండా రంగనాథ్‌కి చిన్నప్పుడు ఫిట్సు వచ్చిన సంగతి ఎవరికీ తెలవనివ్వకుండా పెళ్లి సంబంధాలు వెదికిన సుశీలమ్మ, పెళ్లి జరిగాక ఫిట్సు వస్తే తమతో బాటు మరో ఆడపిల్లని కూడా మనోవేదనకి గురి చేస్తామని ఆలోచించ లేదు. కానీ అతి తెలివైన దాన్ననుకుని డాక్టరునే కోడలుగా తెచ్చుకుంటే అన్నీ సర్దుకుంటాయనుకుంది. డాక్టరయితే మాత్రం ఆడపిల్ల ఆడపిల్లే కదా! ఆ పిల్లకి ఆస్పత్రి వదలి ఇంటికొచ్చాక సంసారం, సుఖం ఉండొద్దు. ఆస్పత్రి వదిలి ఇంటికొస్తే ఇల్లు ఒక ఆస్పత్రి అయితే ఆ పిల్ల కెలాగుంటుంది?

దాచిపెట్టి పెళ్లి చేయించింది. కానీ ఆ పెళ్లి అలసట, ప్రయాణం అలసట, స్నాతకం నాటి ఉపోషం మనస్సులో ఏదో మూలన రంగనాథ్‌కే తెలియకుండా ఒక బెరుకు అన్నీ కల్సి కార్యం నాడే ఫిట్సు వచ్చాయి. మాలినిని చూసి జాలిపడి, చేతనయిన సహాయం చేయడానికి బదులు ఆ అమ్మాయి వల్లే తన కొడుకుకి మళ్లీ ఆరోగ్యం చెడిందన్నట్టుగా, తప్పంతా మాలినిమీదే త్రోసి ఏదో శత్రువులాగా చూడసాగిందావిడ.

ఇది మానవ సహజమే నేమో, తను తెలిసీ తెలిసీ తప్పుచేసినా ఆ తప్పుకి కారణాలు వెదకటం, దేనికోదాన్ని ఆపాదించడం దొరికితే ఆ తప్పుని వేరొకరి మీద రుద్దటం ఒక రకమైన వీక్నెస్సేమేను.

లావణ్యకి వదిన చాలా నచ్చింది.

భారతి

ఏప్రిల్ 1982 సంచికలో

కుసుమాంజలి	శ్రీ గడియారం శేషఫణిశర్మ
నా కాళ్ల మీద నేను!	శ్రీ పులికంటి కృష్ణారెడ్డి
కథకుడు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రికీ కవి దేవులపల్లి కృష్ణశాస్త్రికీ మధ్య నడిచిన లేఖలు	'కనక్ ప్రవాసి'
ఆరని ఆవేశం!	శ్రీ నిఖిలేశ్వర్
ప్రశ్న	శ్రీ పి. ఆర్. భానుమూర్తి
దేశ ప్రజపై న్యాయవ్యవస్థ దాడి?	చాణుక్య
ఉగాది	ఇసుకపల్లి సుజాత
సిక్క	శ్రీ నందిని సిధారెడ్డి
బందీ	శ్రీ భగ్వాన్
సైకోట్రానిక్స	శ్రీ వసంతరావు వేంకటరావు
ఉగాది గీతి	శ్రీ పాతకోట రాధాకృష్ణమూర్తి
ప్లాటినస్	డా॥ హెచ్. ఎస్. బ్రహ్మానంద
రాలిన నక్షత్రాలు	శ్రీ కె. దినకర్
బేహారి	'ఉపాధ్యాయ'
తెలుగు అకాడెమీ ప్రచురణలు	శ్రీ వి. శ్రీరామచంద్ర
అణ్వాస్త్రం	శ్రీ దిలావర్
ఆహ్వానం	సాంధ్యశ్రీ
ప్రాచీనతెలుగుకావ్యాలలో బడుగువర్గాల వర్ణన	శ్రీ బండ్లపల్లె ఓబుళరెడ్డి
మళ్ళీ బ్రతుకులోకి	శ్రీ జి. వెంకటేశ్వర్లు
అహం	పూర్ణ
అభ్యుదయోద్యమం-వచన కవిత	శ్రీ టి. ఎల్. కాంతారావు
జీవనగీతం	శ్రీ కె. రాంమోహనరాజు
కర్తవ్యం	శ్రీ కొడవంటి లీలామోహనరావు
నిత్య చైతన్య స్రవంతి	డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు
నిరాశావాదులు	హిందీమూలం: శ్రీ గోరక్ పాండే; తెలుగుఅనువాదం: శ్రీ బి.బి.జి. తిలక్
అరవప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధి మార్గాలు	డా॥ బి. ఆర్. కె. రావు
ఎదుగు శిలువ	శ్రీ గన్ను కృష్ణమూర్తి
జల	శ్రీ కొంపెల్ల రామకృష్ణమూర్తి

విడి ప్రతి వెల: రూ. 4-00 లు.

చదివితో ప్రేమగా వున్నానూ తల్లి అంటే భయం వల్ల దేనిలోనూ కలుగచేసుకోకుండా తామరాకు మీద నీటి బొట్టులా వుండి పోయింది. మాలినికి రోజు రోజుకీ అత్తగారి సాధింపు లెక్కువయ్యాయి. దీనికి సాయం చేతిలో పని లేదు. విశాఖపట్నంలో వున్నపుడు చేతినిండా పనేను తీరిక వుండేది కాదు. ఇన్ని గొడవలుండేవావు. తండ్రీ, తనూ కల్సి కబుర్లు కజిన్సువస్తే ఏ సినిమాకో పోవడం అంతే! తల్లి లేదన్న లోటు తప్ప ఏ విధమైన కష్టాలూ ఎరగని మాలినికి, ఈ సాధింపులు భరించే మనోబలం లేకపోయింది.

ఎప్పుడూ నిశ్శబ్దంగా కూర్చోవటం అలవాటు చేసుకుంది. వింత తన చుట్టూ గీత గీసుకుని కూర్చున్నా, భోజనాల వేళల సాయంత్రాలు నలుగురు కలిసేవారు. వింత సేపు అత్తగారు 'విశేషంలా వున్న పిల్లాడిని పెళ్ళి అంటూ చేసి పాడుచేసుకున్నాను. కోడలు వచ్చిన వేళావిశేషం ...' అలా ఇలా ఏదో అంటూనే ఉండటం, మాలిని కళ్ళ నీళ్ళు పెట్టుకోవటం, వీటి మధ్య రంగనాధ్ మానసిక ఉద్రేకాలు, ఆందోళనలూ ఎక్కువ కావటంతో ఫిట్సు రోజూ రావటం మొదలయ్యాయి. దానితో ఆఫీసుకి రాజీనామా ఉత్తరం ఇవ్వాల్సి వచ్చింది. ఉద్యోగం లేకపోతే జరగదని కాదు గాని చేతిలో ఒక వ్యాపకం లేకపోవడంతో ఆలోచనలు, బెంగలెక్కువయ్యాయి.

ఏడడుగులు

ఈ పరిస్థితిలో మావగారు కూడా ఆఫీసు పనిమీద జపాన్‌కి వెళ్ళిపోయారు. లావణ్య కాలేజీ తెరవటంతో లావణ్య కూడా కాలేజీకి వెళ్ళటం ప్రారంభించింది. ఇంట్లో అత్తగారు మాత్రమే ఉండడంతో మాలిని పరిస్థితి మరీ హీనమయింది.

ఇంత డాక్టరీచదివి, ఇలాంటిపరిస్థితుల్లో ఇరుక్కుని చదివిన చదువు వేస్టవడం, మానసికంగా కృంగిపోవడం తనలాంటి వారికి సరైనది కాదని మనస్సుని దృఢపర్చుకుని డ్రైవరుని కారు అడిగి వనజను చూట్టానికి బయల్దేరింది. డ్రైవరు తానే వసాన్తవని వనజ ఏడసుకి తీసుకెళ్ళాడు.

రాష్ బిహారీ అవెన్యూలో రెండు చిన్న గదుల్లో ప్రాక్టీసు. కన్సల్టింగు రూములో పేషంటుని చూస్తున్న వనజ మాలినిని చూడగానే ఆ పేషెంటు నోటో ధర్మామీటరు పెట్టేసి "హాయ్ మాలిని! నువ్వెపు డొచ్చేవే ఈ ఊరు" అంటూ వచ్చింది. "పాపం ముందరా బాబునిచూసి పంపు. చూడు పాపం నోట్లో ధర్మామీటరుతో ఎలా అవస్థ పడుతున్నాడో" అంటూ నవ్వింది మాలిని

వనజ అతన్ని పంపేక మాలిని వనజకి తన పరిస్థితిని గురించి చెప్పింది.

"నీకు ఇక్కడేదైనా క్లినిక్‌లోగానీ ఆస్పత్రిలోగానీపనియిప్పించడం అంతతేలికైన విషయం కాక పోయినా చెయ్యగల్గుతానులే. అన్నయ్యకి చాలామంది తెలుసును. కానీ నీ ప్రాబ్లముకి అది సొల్యూషను కాదు నువ్వు రంగనాధ్‌తో సహా ఇక్కడుంచి మీ నాన్నగారి దగ్గరకే వెళ్ళిపోకూడదూ. అక్కడే శివరావు ద్వారా ట్రీటుమెంటిప్పించి మామూలు మనిషిని జెయ్యవచ్చును."

"అది వద్దే వనజా నాన్నగారికీ విషయం తెలియనివ్వను. అందుకేగదా అంత హడావుడిగా బయల్దేరి వచ్చేసేను"

"ఆ... వుండు. మనకి మూడేళ్ళ సీనియర్ రుక్మిణి గుర్తుందా? ఆదేనే పిచ్చిళ్ళ బసాలాగా ఉండేది. అంది ఉత్తరం వ్రాసింది. అది ఇప్పుడు మెటర్నిటీ క్లినిక్ పెట్టిందిట. తనకి ఒక అసిస్టెంటుకావాలని వ్రాసింది. నీ పేరు వ్రాయనేంటి? నువ్వా ఊరు వెళ్తావా? అరవబోర్ అంటావా?"

"అబ్బే నే నెప్పుడైనా భాషల్నిబట్టిగాని, రాష్ట్రాల్ని బట్టిగాని ఎవరినైనా వేళాకోళం చేసానటే?"

"ఆ వూరెళ్ళితే న్యూరో సర్జను చాలా మంది వుంటారు. రంగనాధ్‌కి మంచి ట్రీటుమెంటూ ఇప్పించవచ్చును. ఏమంటావు?"

"నేను సరేనంటాను. కాని ఆయన్ని అడిగి..." అంటూన్న మాలినిని మధ్యలోనే ఆపి "నేను రుక్మిణికి ఉత్తరం వ్రాస్తాను. తను సరేనందంటే అప్పుడుకదా మిగతావి. ఊ సర్లే. ఈ వూర్లో ఏం చూశావు? శివరా వెలావున్నాడు? మీ రాధ, శ్యామల ఎలా వున్నారు? సందేష్ తిన్నావా? లుచీ (మైదా పూరీలు) తిన్నావా?" అంటూ వరుసగా అడుగుతున్న వనజని చూసి మాలిని తన కష్టాలన్నీ మర్చి నవ్వేసింది.

"ఒక్కొక్క ప్రశ్న అడుగు, జవాబుచెప్పతాను. మెడికలు వైవాకంటే కష్టంగా ప్రశ్నలు వెయ్యక" అంటూ జోక్ చేసింది. ఇద్దరూ కబుర్లు చెప్పుకోవడంలో టైము కేసి చూళ్ళేదు. డ్రయివరు వచ్చి లావణ్యకి వేళయిందనేంత వరకూ కబుర్లు చెప్పుకున్నారు. డ్రయివరుతో లావణ్య కాలేజీకి వెళ్ళి లావణ్యని పికప్ చేసుకుని అలీపూరుకి చేరుకుంది మాలిని.

(ఇంకా ఉంది)

ఏమను కొంటున్నావ్ ! నేను ఓ పెద్ద పెయింటరునవుతా !!



ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టలసబ్బు

వారఫలం

21-5-1982 శుక్రవారం మొదలు 27-5-1982 గురువారం వరకు

★ మేషం : అధికారవర్గం వారి సహాయం లభించే అవకాశం గలవారం, చాలమందికి వ్యాపారంలో అనుకూలత చెప్పదగిన సమయం. వ్యాపారంలో నూతన మార్గాన్వేషణకు ఆదరువు, అనుకూలత, ఆరోగ్యం గలవారం. స్త్రీలకు: నూతన విషయాలు తెలిసి కోగలరు. ఆరోగ్యలోపంలేదు.

★ వృషభం : సులభంగా జరుగదగిన విషయాలలో, ఆలస్యం జరగటం, ధనాదాయం లేక పోవటం, అప్పులు వసూలు కావటంలో ఆలస్యం ఉండటం గమనిస్తారు. ఒకానొక విషయంలో తృప్తి, భూ సంపాదన, సాహిత్య రంగంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు: ఉద్యోగ వ్యాపారాలందు అభివృద్ధి, వస్తు సేకరణ గలవారం.

★ మిథునం : మీ వ్యాపారం బాగా సాగిపోయే అవకాశంగలదు. మీకు, కళాసాహిత్య రంగంలో అభివృద్ధిగలదు. మీకు రాజకీయంగా అభివృద్ధి చెందే అవకాశాలుండగలవు. మీకు రాదగిన ధనం సమయానికి రాగలదు. స్త్రీలకు: నూతన వస్తు సేకరణ, వస్త్రములు కొనగలగటం, భూసంపాదనా మార్గాలుండటం గమనిస్తారు.

★ కర్కాటకం : మనసంతో కార్యసాధనకు అవకాశమున్నది. ఆదాయం కూడా ఎలాగో అభివృద్ధి చెందగలదు. రాజకీయంగా కొందరకు అవకాశాలుంటాయి. చేయి తిరిగిన వారికి సాహిత్య రంగానుకూలత ఏర్పడగలవారం, స్త్రీలకు: నూతన పద్ధతులలో ధనాదాయానికి అవకాశం, రాజకీయంగా బాగుండటం గమనార్హము.

★ సింహం : చాలమందికి మిత్ర సహాయమును పనులు నెరవేరటం, బంధు సమాగమం, శుభ కార్యాలోచనలుండటం, భూసంపాదనామార్గం అన్వేషించటం, రాజకీయంగా చాలమందికి, కొన్ని పనులు నెరవేరటం, గమనించగలరు. స్త్రీలకు: అన్నిపనులు సులభంగా నెరవేరటం, ఆదాయం కూడా సంభవం.

★ కన్య : మీకు రాజకీయ వాతావరణం అనుకూలంగా ఉండటం, పోటీవారిలో మేటిగా పేరు గొందటం, ప్రయాణం అనుకూలంగా సాగటం, అప్రయత్నంగా అనుకూలత ఏర్పడగలదు. అధికారుల ఆదరణ లభ్యంకావటం జరుగుతుంది. స్త్రీలకు: నూతనోద్యోగావకాశాలు, నూతన విషయ సేకరణకు అనుకూలవారమే.

★ తుల : ఆదాయలోపం లేనివారం, సుఖశాంతులకు ఏదోవిధంగా కనిపిస్తుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖలందున్న వారికి ప్రగతి [illegible] పిస్తుంది. ఉద్యోగంలో [illegible] నూతనావకాశాలు ఉండగలవు, [illegible] స్త్రీలకు: [illegible] [illegible] గలవారం.

★ వృశ్చికం : [illegible] చాలామందికి [illegible]. కొందరికి రాజకీయంగా [illegible] లుండగలవు. మిత్రులవలన, బంధు [illegible] [illegible] ప్రయాణ కార్యాలు [illegible] గలవారం. స్త్రీలకు: అన్ని రంగాలలో [illegible].

★ ధనుస్సు : [illegible], [illegible], అనుకూలం, ఆదాయం, [illegible] [illegible] వారం. కొందరికి రాజకీయంగా అనుకూలత [illegible] రటం, కొందరికి ప్రయాణంలో నూతనావకాశాలుండగలవు. అయినా వారితో గౌరవ రాకుండా చూసుకోవలసినవారం. స్త్రీలకు: గౌరవ ప్రతిష్ఠలు, కళా సాహిత్య రంగాలలో [illegible] లుండగలవు.

★ మకరం : మీకు వ్యాపారంలో [illegible] అవకాశాలుంటాయి. మీకు అన్ని రంగాల్లో [illegible] అవకాశాలు లభించి, ఆరోగ్యం [illegible]. నూతన [illegible] [illegible]. స్త్రీలకు: [illegible] [illegible] యంగా కొందరికి [illegible].

★ కుంభం : [illegible] గడిపే పంథ వించేవారం. మిత్ర సంభాషణలో ఇబ్బంది కలిగే మార్గమున్నది. రాజకీయనాయకులకు, ప్రజాసేవలో కొందరికి ఏదో విధంగా మేలు జరిగే అవకాశం, తృప్తి గలవారం. స్త్రీలకు: నూతన విషయాలలో జోక్యం, ఉత్తరాల మూలంగా విషయ సేకరణకు అవకాశాలున్నాయి.

★ మీనం : మీకు అనవసరంగల విషయాలతో [illegible] [illegible] ఏర్పడగలదు. రాజకీయంగా కొందరికి నూతనావకాశాలుండగలవు. కొందరికి సభా కార్యక్రమంలో జోక్యం ఏర్పడగలదు. కొందరికి శుభకార్యానుకూలతకు అవకాశంగలదు. స్త్రీలకు: గౌరవం, నూతన విధానాలలో ఆదాయం ఏర్పడగలదు. రాజకీయంగా ప్రయత్నాలకు దిగగలవారికి శుభదాయకవారమే.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

హెయిర్ డ్రెసింగ్

వాలడుగు
వెంకటేశ్వరరావు



ఆ రోజు శివరావు ఆఫీసు నుంచి అలిసిపోయి ఇల్లు చేరేసరికి తాయారు అద్దం ముందు నిలబడి వుంది. కాళ్ళూ చేతులూ కడుక్కుని, తువ్వాలుతో తుడుచుకొని, ఫ్లాస్కులో పోసి వుంచిన ఒక కప్పుడు వేడి వేడి కాఫీని తాగి, పేద దీరి, బెడ్‌రూంలో ప్రవేశించాడు శివరావు, చేతులూపుకుంటూ.

అలా ప్రవేశించి, అద్దం ముందు విలబడి రకరకాల కోణాలలో తన అందచందాల్ని చూసుకుంటూ పరవశించి పోతూ వున్న తాయారుని చూసి, ఆశ్చర్యపోయేడు. వండర్‌ఫుల్ !

అలా కొన్ని క్షణాలు ఆశ్చర్యపడిపోయి ఆ తర్వాత ఎంతో ఆనంద పడిపోయేడు శివరావు.

హెయిర్ డ్రెసింగ్

అలాగ పడిపోయి, పడిపోయిన నోటిని, అతిప్రయత్నం మీద కొన్ని నిముషాల తరువాత పెగల్చుకుని-శివరావు,

'మై గాడ్ ! తాయారూ ! నువ్వేనా ? ! ఎవరో టీనేజిగర్ల్ మనింట్లోకి వచ్చిందను కున్నాను' అని అభినందించేడు, హృదయ పూర్వకంగా.

ఆ మాటకి తాయారూ పడిపోయి, వింతో ఆనందించి-గర్వించి —

'ఎలా వున్నానూ ?' అంది చిర్నవ్వు నవ్వి, ఓరగా చూసి. ఆ చూపుకి సోలియి, జావగారి పోయి — 'వండ్రఫుల్ ! ముద్దెట్టుకోవాలని పిస్తూ వుంది' అన్నాడు, శివరావు పెదాలు కొరుక్కుంటూ. ఆ మాటకి సిగ్గుపడి నట్టయిన తాయారు 'ఛీ పొండి' అని తన అంగీకారాన్ని — అభ్యంతరం రూపంలో — తెలియజేసింది. తాయారు మాటలెప్పుడూ అలాగే వుంటాయి.

'మిసెస్ జోషీ ఇవాళ వుదయం డ్రెసింగ్ సెంటర్‌కి వెళ్తూ నన్నుకూడా తీసికెళ్ళింది. అక్కడ ఆమెతో పాటు నేనూ డ్రెసింగ్ చేయించుకున్నాను. చాలా బావుంది గదూ ?' అంది తాయారు అద్దంలో పడీ పడీ చూసు కుంటూ.

'మిసెస్ జోషీకేం ? ఆమె తండ్రి కోటీశ్వరుడు. ఆ అండవల్లనే పొట్ట గోస్తే అక్షరమ్ముక్కరాని ఆ జోషీగాడు అసిస్టెంట్ జనరల్ మేనేజరయినాడు. వున్నది చాలనట్టు — అధికారాన్ని వుపయోగించుకుని రెండు చేతులా సంపాదిస్తున్నాడు. వాడు సంపాదిం చిందాన్ని ఈమె నాలుగు చేతుల్తో తగలేసినా తరిగిపోదు' — అనుకుంటూ పళ్ళు కొరుక్కుంటూ, తాయారుని కవుగిట్లోకి తీసుకుని ముద్దు పెట్టుకోబోయాడు శివరావు.

అంతలో వీధి తలుపు చప్పుడయింది.

'ఆగండి, ఎవరోవచ్చారు' అంటూ అతన్ని వదిలించుకుంది తాయారు. 'నీ హెయిర్ డ్రెసింగ్ బాగా వుంది గానీ — ఎంత తగలే సావూ ?' అని విసుక్కున్నాడు శివరావు ఆమె బాబ్డ్ హెయిర్ వంక చూస్తూ. రసభంగం అయినందుకు అతనికి చాలా కోపం వచ్చింది.

'ఎంతా ?' వందరూపాయలే. డ్రెసింగ్ సెంటర్ ప్రొప్రయిటర్ మిసెస్ జోషీకి తెలిసినావిడటా !' — నవ్వింది తాయారు. 'ఆవిడా ఈవిడా కలిసి డ్రెసింగ్ చేయించుకునే దాకా వచ్చారులే దు.'

'ఈ వ్యాళ్లో ఆవిడకి తెలిసి రెవ్వరబ్బా?' — అనుకున్నాడు శివరావు. 'మని [illegible], ఏ రోజూ నిత్యదరిద్రం గద ! [illegible] ఫస్ట్‌కి ఇచ్చేసానంటే నరేసంది [illegible] ధోరణిలో తాను చెప్పుకుపోతూ [illegible] వరండాలోకి నడిచి తలుపు తీసింది తాయారు. ఆ వెంటనే పామును చూసినట్టు వులిక్కిపడి గబగబా లోపలికి వచ్చేసింది, [illegible] బంతిలాగ.

అలా వచ్చేసి-శివరావుని వురిమి చూసి —

'మీ నాన్న వచ్చారు. తెల్లారి [illegible] ఇదొక సంతా !' అని విసుక్కుంది తాయారు.

శివరావు ముందు వరండాలోకి వెళ్ళేడు.

వీరుకాని రంగులోకి మారిన [illegible] లాల్చీ, పై పంచాలతో, [illegible] పంచీతో, మొహాన్ని [illegible] ఎదురయిన కామయ్య శివరావుని [illegible] వులిక్కిపడ్డాడు ఎప్పటిలాగే.

తండ్రికి కనీస మర్యాదలు [illegible] గంభీరంగా ఆయన [illegible] పోయాడు. తండ్రీ కొడుకులు [illegible] విప్పుడూ అంతే. ఎవరి భయం వారిది

కామయ్య స్కూలు మేష్టారు. ఆయన పెద్దకొడుకు శివరావు. చదువులో చురుగ్గా వుండే శివరావుని బాగా చదివించి బి. టెక్. చేయించటానికి [illegible] అప్పులూ, మరెన్నో [illegible] కున్నాడు కామయ్య. శివరావుకి [illegible] వలన చదువు పూర్తవగానే క్లాస్‌వన్ ఆఫీసరుగా వుద్యోగం వచ్చింది. శివరావు తర్వాత కామయ్యకి ముగ్గురు కొడుకులూ, నలుగురు కూతుళ్ళూను. శివరావుకి మంచి వుద్యోగం వచ్చింది. ఇక తన కష్టాలు గట్టెక్కాయి. పెద్దవాడు కుటుంబాన్ని ఆదుకుని ఎలాగో తన చెల్లెళ్ళని, తమ్ముళ్ళనీ గట్టెక్కిస్తాడు-అని ఆశించాడు కామయ్య. అలా ఆశించటంలో తప్పులేదు. తల్లిదండ్రులు తాము కని కష్టపడి పెంచి పెద్దజేసిన ప్రయోజకులయిన సంతానాన్ని గురించి అటువంటి ఆశలు పెట్టుకోవటంలో అసహజం ఏమీ లేదు.

జనకుడు కామయ్య తన భుజాలమీద వుంచదలచిన ఆ బరువు సామాన్యమయిందేం

గాదని శివరావుకీ తెలుసు. అయినా తప్పదు గనుక శివరావు అందుకు సంసిద్ధుడయిన ఆ సమయంలో ఒక పొరపాటు జరిగి పోయింది. శివరావు చదువుకోసం కామయ్య చేసిన అప్పులు రోజు రోజుకీ భయంకరంగా పెరుగుతూ అలాగ వుండిపోయాయి ? చదువుకుంటూ అన్నలాగే తామూ పైకి వస్తామంటున్న తమ్ముళ్ళూ, రెపరెపా పెళ్ళికి ఎదిగి వస్తూ వున్న చెల్లెళ్ళూ శివరావు మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, జన్మ నిచ్చిన స్వంత తల్లిదండ్రుల వలెనే?—

ఆ సమయంలో శివరావుకి కట్నం ఇచ్చి కన్యాదానం చేస్తామని ఎందరో ఆడపిల్లల తండ్రులు ముందుకు రాగా, వాళ్ళల్లో హోటల్ యజమాని హరిశ్చంద్రయ్య ఒకడు కాగా, ఆయనకూతురు తాయారు కామయ్య దంపతులతోపాటు శివరావుకీ నచ్చింది. హరిశ్చంద్రయ్య హోటల్ మీద రూపాయ లాభం వస్తే మరో రూపాయి అప్పుదెచ్చి ఆ రెండ్రూపాయలూ తగలేసే మనిషి. అందువల్లనే మడత నలగని సిల్కుబట్టలూ, తాకట్టు పెట్టబడిన మేడా, నున్నగామెరిసే కారూ, వీటితోపాటు గోల్డుఫ్లేక్ సిగరెట్ల టిన్నులూ, బోల్డు కనపడని అప్పులూ మిగిలేయి హరిశ్చంద్రయ్యకి హరిశ్చంద్రయ్య పటాటోపమూ, అతను ఇస్తానన్న ముప్ఫయి వేల రూపాయల కట్నమూ కామయ్య దంపతులని ఆకర్షించేయి. ఆ సంబంధం సెటిలయింది అది ఆ పొరపాటు.

ధాం, ధూంమని తాయారు పెళ్ళి చేసి (అప్పుజేసి పప్పుకూడు!) వెంటనే కాపురానికి పంపించి, ఆ వెంటనే అప్పులవాళ్ళు చుట్టు ముట్టగా వున్నదంతా అమ్మి- అప్పులిచ్చిన వాళ్ళని ఏడ్పించి, వాళందరికీ రూపాయికి పావలా కాడికి ముట్టజెప్పి, కామయ్యకి ఇస్తానన్న ఆ కట్నం డబ్బు సంగతిని గాలికి వదిలేసి, నిష్కామశీలియై, గుల్బర్గాలో భర్త వదిలేసి పోయిన పాతికేకరాల మాగాణిని చూసే దిక్కులేని, విధవ వదినగారి దగ్గరికి భార్యతోసహా. ఆమెకి సహాయం చేయటానికని హరిశ్చంద్రయ్య గోల్డ్ ఫ్లేక్ సిగరెట్ కాల్చు కుంటూ తరలిపోగా- మెడకి సంసారం అనే పదిబండని తగిలించుకున్నటువంటి శివరావు ఆ సంసారానికి అంటుకుపోగా- జీవితమనే అడవిలో పిచ్చితీగల్లాగ తనని అల్లుకున్న ఏ సమస్యలూ పరిష్కారం కాని కామయ్య మిగిలిపోయాడు.


వియ్యంకుడు ఎలాగూ ముంచాడు(?)ఇక చేసేదేముందీ? కొడుకయినా కాస్త చేయూత నివ్వకపోతాడా అని ఆశించాడు కామయ్య. కామయ్య ఏ మాశిస్తున్నాడో అది శివరావుకి తెలుసు.శివరావుకి నెలకి రెండువేలు పైగానే వస్తుంది. అయితే-

తాయారుకి- తండ్రి ధనరూపేణా ఏమీ ముట్టజెప్పకపోయినా- తన అలవాట్లు కొన్నిటిని నేర్పాడు. అందువలన శివరావు మొదట నాలుగు నెలల సంపాదనా కొత్త సంసారానికి కావలసిన సామాన్లు సమకూర్చు కోవటానికే సరిపోయింది. కానీ, సంసారం సాగరం అన్న సంగతి శివరావుకి నానాటికీ అర్థమవసాగింది. అదొక పెద్ద అగ్నిగుండమనీ తెలియసాగింది. తాయారుది తండ్రికిలాగానే పెద్దచెయ్యి. అందువలన శివరావు నెలనెలా తెచ్చే రెండువేల చిల్లరా ఆ సంసారానికి అవసరమైన (కనీసపు అవసరాలనేవి అయా సంసారాన్నిబట్టి వుంటాయి గదా!)సోఫాలూ, మెత్తలూ, బీరువాలూ, డ్రెసింగ్ టేబుల్లూ, కర్టెన్లూ, కుషన్లూ, టి. వి. లూ, డబుల్ బెడ్ మంచాలూ, స్టీలు సామాన్లూ, కుక్కర్లూ, గ్రైండర్లూ,చీరలూ, లంగాలు బ్రాలూ, సూటింగ్‌లూ, డబ్బిచ్చిపెట్టుకొనే నవుకర్లూ, పార్టీలూ, ఫ్రెండ్సుని ఎంటర్టైయిన్ చెయ్యటాలూ — వీటికి ఏ మూలా సరిపోక పోవటం వలన- తాయారు ఆ అత్యవసరమయిన సామాన్లన్నింటినీ ఇన్‌స్టాల్‌మెంటు బేసిస్ మీద ముందు తెచ్చి ఇంట్లో పడేసి, ఆ అప్పుల్ని నెల నెలా తీర్చే భారం శివరావు భుజాల మీద పెట్టింది.

ఒక రూపాయి తను సంపాదించుకున్న వాడు, తొంభయి అయిదు పయిసలు ఖర్చు పెట్టినా, కనీసం అయిదు పయిసల్ని వెనకేసిన వాడు తెలివి గలవాడు. వందరూపాయలు సంపాదించినా, మరొక పదిరూపాయలు అప్పుచేసి నూటపది తగలేయటం అలవాటయిన పెద్దమనిషి కష్టాలు కొని తెచ్చుకుంటాడు—అన్న సూక్తిని శివరావు, ఎప్పుడో చదువుకునేటప్పుడు, ఎక్కడో చదివాడు. కాని సంసారం అన్నది భార్యా భర్తలన్న రెండు చక్రాల బండి లాంటిదనీ, ఆ రెండు చక్రాలలో ఏ చక్రం సరిగా నడవకపోయినా, ఆ బండి ముందుకు సాగదనీ, ఆ సంసారంలో అపోహలనే ముళ్ళుల కష్టాలు తొంగిచూస్తే అది నరక ప్రాయమవుతుందనీ, ఆ కొన్ని నెలల సంసార జీవితంలో అనుభవం సంపాదించిన వాడవటం వల్లనా,

పెళ్ళాన్ని కొత్త మోజులో నెత్తిమీదకి ఎక్కించుకున్న మగాడు తాత్కాలికంగా బ్రహ్మానందానికి లోనయినా, ఆ తర్వాత ఆ భార్యామణి, తన పిచ్చితనంతోను, కుర్రతనం తోను అక్కడి నుంచి దిగిరానని మొరాయించి నప్పుడు, సంసారంలో శాంతి, సుఖ సౌఖ్యాలను ఆశించిన మగ మహానుభావుడు తానే నర్దు కుని పోవటం తప్ప వేరు మార్గం లేదనీ, ఈ సంసారం అనేది స్వర్గమేగాక నరక ప్రాయంగా కూడా కొండొకచో అయినప్పుడు సమాధానపడి బండికిబిగించబడిన ఎద్దుల్లాగా ఆ సంసార శకటాన్ని ఓపికగా లాగుకొని పోవటంతప్ప జీవుడికి గత్యంతరం లేదనీ గ్రహించిన వాడవటంవల్లనా,

కేవలం రెండేళ్ళకే వందేళ్ళ అనుభవం పొందిన వాడయిన శివరావు, అలాగ తండ్రి



కామయ్య ఎదురయినప్పుడు గంభీర ముద్రని దాలుస్తాడు. గుంభనగా వుంటాడు.

కొడుకు అలాగ గంభీర ముద్రని దాల్చేటప్పటికి, కామయ్య ఆలోచనలన్నీ ఆవిరయిపోయి, అడగదల్చిన నాలుగు మాటలూ నోటిలోనే ఆగిపోయి, కామయ్య పులిక్కిపడతాడు, బిక్కమొహం వేస్తాడు. కుంచించుకుని పోతాడు.

'నాన్నా. ఇప్పుడు నా సంసారం నాకే బరువుగా అయింది. ఇక నీ బరువుని నే నెక్కడ బుజాల మీదకి ఎత్తుకునేది? అటువంటి విధంగా ఆశించిన వాడివి నా పెళ్ళి ఎందుకు చేసావు? నన్నీ సంసార లంపటంలోకి ఎందుకు తోశావు? ఎంత చేసుకున్న వాడికి అంతంత మహానుభావా అన్నట్టు అంత చాతగాని వాడివి అసలు అంత మందిని ఎందుకు కన్నావు? — అని కొడుకు తనని నిలదీసి అడిగినట్టనిపించి నిలువునా జావగారి పోతాడు కామయ్య.

కామయ్యతో కోడలు ఏ నాడూ మాట్లాడి ఎరుగదు. అత్తా కోడళ్ళకి మొదట మంచీ పడదు. కొడుకు నోటికి తాళం వేసుకుని గంభీరంగా వుండిపోతాడు. సంసారపు అవసరాలు, తెచ్చి పెట్టిన కోరికలు మనసులో గుడ గుడ లాడతాయి. చెయ్యి జాచి దేహీ అవదలచిన వాడిది ఎప్పుడూ క్రింద చెయ్యి మాత్రమే. ఆ అవస్థ, మనిషిని మానసికంగా కృంగదీసి ఎదుటి వాడి దగ్గర (వాడు కన్న కొడుకయినా గానీ) తల వంచుకొనేటట్టు చేస్తుంది. అటువంటిదే ఆ యిద్దరి మధ్య ఉన్న పరిస్థితి.

ఆ పరిస్థితిలో వీళ్ళెదుట తల వంచుకుని కూర్చుని వున్న కామయ్యని శివరావు పొడి పొడిగా కుటుంబ సంబంధమయిన కొన్ని ప్రశ్నలు అడిగాడు.

వాటికి కామయ్య ముక్తసరిగా సమాధానం ఇవ్వగా— తన బాధ్యత తీరిందనుకున్న శివరావు లేచి లోపలికి వెళ్లాడు, అర్జంటు పన్ను చూసుకుంటానికన్నట్టుగా.

ఇంట్లో ఈ లోపల, తాయారు గిన్నెలతో సంగీత విభావరి వినిపిస్తోంది. ఆ ఇంటికి అతిథి వారొస్తే ఆమె అలాగే చేస్తుంది. శివరావు తరపు వాళ్ళు ఎవరు ఎప్పుడువచ్చినా ఆ ఇంట్లో అది మామూలే అన్నట్టుగా అయ్యింది.

'ఎందుకు వచ్చాడట ముసలాయనా?'

హెయిర్ డ్రెసింగ్

అంది తీక్షణంగా చూస్తూ తయారు. 'ఏమో' అన్నట్టు పెదవి విరిచాడు శివరావు.

"ఎందుకో తెలీదా —? మరి ఇంతసేపు మాటాడి వచ్చారు మీరు?! బహుశా డబ్బు కోసమే అయి వుంటుంది. అవునా?" అంది తాయారు. శివరావు బోనులో నిలబడిన ముద్దాయే అయాడు. నోరు కుట్టేసిన జీవుడే అయ్యాడు, దోషి వలె నిలబడి పోయేడు.

తాయారు గట్టిగా అరవసాగింది. అరుపు అతోపాటు సాధింపులన్నూ. అవి కనపడని కత్తులే! శివరావు నోటికి తాళం వేసి నిలబడ్డాడు. అది అతనికి అలవాటయింది.

విజయవాడ

పీడన్న పీడా,
విజయవాడ!
పీడనూ లేదు
ఇలాంటి పీడు—
అయితే,
ఒక్కటే లోపం!
అందులోనే ఉంది,
దోమల గూడా!

— పైడిపాటి సుబ్బరామశాస్త్రి

అలా అరగంటసేపు నిరాఘాటంగా వాగి, అలిసి, ఆగిపోయింది తాయారు.

అప్పటికి వాన వెలిసినట్టయింది. మామూలు వాతావరణం నెలకొన్నదని అనుకుని —

'మాకు అన్నం వడ్డిస్తావా?" అని అడిగాడు శివరావు, ధైర్యాన్ని కూడ దీసుకుని. 'అయ్యో! ఎందుకు వడ్డించనూ? రాండి, కూర్చోండి. కుంభం కుమ్మరిస్తానులే! తప్పేదేముంది? పైగా ఆ మాట కూడా ఒకటి నాకెందుకూ?' అని మళ్ళీ గిన్నెలతో సంగీత విభావరి ప్రారంభించింది తాయారు.

శివరావు తల విదిలించుకుంటూ ముందు వరండాలోకి వచ్చాడు, కామయ్యని భోజనానికి పిలుద్దామని. ఏది తప్పినా సాపాటు తప్పదు గదా?

వరండాలో సోఫాలు ఖాళీగా వున్నాయి శివరావు వెతికాడు, ఇంట్లోనూ బయటా.

టీపాయి మీద పేపరు వెయిటు క్రింద చీటీ గాలికి రెప రెప లాడుతూ వుంది. అది తీసి చదివాడు శివరావు—

'నాయనా! శివా!

పరిస్థితులు రాజాను తరాజుగాను, తరాజును రాజుగాను తయారు చేసాయి. నాలాగా మోయలేని బరువుని బుజాల కెత్తుకున్న ప్రతి వాడూ కూలిపోవలసిందే. కొడుకయినా, తండ్రయినా, ఎవరి స్వార్థం వారిదే. ఈ రోజులు అటువంటివి. అందువలన ఎంత కన్న కొడుకు వయినా నీ పరిస్థితిని చూసాక నా బరువుని కొంత పంచుకొమ్మని నిన్ను కోరటానికి నాకు నోరు రాలేదు వదిలెయ్యి, ఇక నీకు ఆ బాధ లేదు. నా బాధ నేనే పడ్తా.

బాబూ! ఈ కోరికలు మనిషి నెత్తి మీద భయంకరంగా పెరిగే వెంట్రుకల వంటివి. లెక్క ప్రకారం వాటిని కత్తిరించకపోతే అసహ్యంగా పెరిగి దుర్భరంగా అనిపిస్తాయి. ప్రస్తుతం నువ్వు ఆ పరిస్థితిలోపడి వున్నావు. నా గతి నీకూ పట్టకూడదనే నా కోరిక. అందువలన విజ్ఞతతో నడిచి, నువ్వు అయినా సుఖపడాలని నా తాపత్రయం చదువుకున్న వాడివి గనుక గ్రహించగలవు. ఇంతకీ ఈరోజు నేను వచ్చిన పని—తొందరపడి, ఈ వాసనా బంధాలని వదిలించుకున్న సౌభాగ్యవతి నీ తల్లి ఈ రోజు వుదయం పరమపదించింది. నేనూ, నా కుటుంబం, భరించలేని శోకంలో మునిగి వున్నాము. ఎంత కాదనుకున్నా అయిన వాడి వయిన నీ నుంచి కొంత సాంత్వనని ఆశించి నేను రావటం జరిగింది. నీ కన్న తల్లి శ్మశానయాత్రలో పాలు పంచుకొనవలసిన బాధ్యత నీకూ వుందని అనుకుని నిన్ను తీసుకు వెళ్లాలని వచ్చిన నేను — వెంటనే వెళ్ళిపోతున్నాను. నువ్వు వెంటనే రా. ఆ పుణ్యాత్మురాలికి సంస్కార క్రియలకి ఏర్పాట్లు చేయవలసిన అవసరం నా బుజాల మీద వున్నది గదా— ఇట్లు దుఃఖ భాగుడయిన నీ తండ్రి కామయ్య.'

ఆ వుత్తరం చదివి విభ్రాంతుడయ్యాడు శివరావు. అప్రయత్నంగానే అతని కనుల వెంట నీరు గారి చెంపల్ని తడిపేసింది.

లోపల్నుంచి గిన్నెల సంగీతం వినిపిస్తూనే వుంది.

ఊహాల ఉయ్యాల - 8

రంగుల బొమ్మల కథ

బాపు



(ఇంకా ఉంది)



సినిమా



'ఏకలవ్య'లో జయప్రద

శుభలేఖలో టెలిగ్రామ్

నవ్వుతూ నిలుచొనున్న బొమ్మ (నిర్మల)ను చూసి మూర్తి (చిరంజీవి) నివ్వెరపోయాడు "ఏమిటే, బొమ్మా! నీకు సీరియస్‌గా ఉందని టెలిగ్రామా! నేను హడలి చచ్చాననుకో ఎందుకట్లా చేశావ్ ?"

"అలా చావుకి పెడితేగాని లంకణానికి దిగవని," అంది బొమ్మ ఇంకా నవ్వుతూనే

"చక్కగా ఉత్తరాలు రాయొచ్చుగా ?"

"ఎన్ని ఉత్తరాలు బాబాయ్‌చేత రాయించాను ? ఒక్కదానికీ ఓ రాకగాని, సమాధానంగాని ఏడ్చావా ?"

"ఎందుకూ – వచ్చిందగ్గర్నుంచీ పెళ్ళి పెళ్ళని ప్రాణం తియ్యడానికేగా ?"

"నన్ను కాబట్టి ఇలా రఠాయిస్తున్నావ్ అసలు మీ అమ్మా, నాన్నా ఉంటే, ఈపాటికి నీ పెళ్ళయ్యేది. మీ తాతయ్య ఉంటే, మునిమనవళ్ళని చూసేవారు"

"అప్పుడు నేను పసివాడి, బొట్టురాలి, బట్టతలలో పిల్లల పుస్తకాలకి అట్టలు వేసుకుంటూ కూర్చునేవాడ్ని," అని మూర్తి అంటూండగా భావనారాయణ (సాక్షి రంగారావు) విచారవదనంతో వచ్చాడు. "బాబాయ్, నువ్వు కూడా ఈవిడతోచేరి టెలిగ్రామ్ ఇస్తావా ? నేను కంగారుపడి ఏమిటని అడిగితే నువ్వు నటిస్తావా ?" అన్నాడు

"నటించడం కాదురా - జీవిస్తున్నాను నువ్వొచ్చేటప్పటికి లోపల మీ పిన్ని నొప్పులు పడుతోంది మళ్ళీ మైనస్సే!" అంటూ భావనారాయణ నెత్తి బాదుకున్నాడు.

కె. విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వి. వి. శాస్త్రి నిర్మించే ప్రశాంతి క్రియేషన్స్ "శుభలేఖ" చిత్రంలో సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రమణమూర్తి, రాళ్ళపల్లి, వంకాయల, హేమసుందర్, తులసి, సుమలత, పుష్పకుమారి, అనుపమ, గిరీష్, సుధాకర్, అరుణకుమార్ పాత్రధారులు. గొల్లపూడి, మహదేవన్, వేటూరి, లోక్‌సింగ్, జి. జి. కృష్ణారావు ప్రభృత సాంకేతిక బలంతో ఈ చిత్రం అల్లు రామలింగయ్య సమర్పణ

'పెళ్ళిళ్ల పేరయ్య'లో అరుణ, కృష్ణవేణి, కవిత, ప్రభ, సత్యనారాయణ



విశేషాలు

-జి. వి. జి.

అవిల్ ప్రొడక్షన్స్‌లో కృష్ణ

"గాలిపటాలు" అనంతరం కృష్ణ నటించే అవిల్ ప్రొడక్షన్స్ "పాదాభిషేకం" చిత్రంలో శ్రీదేవి నాయిక. నూతన్‌ప్రసాద్, సత్యనారాయణ, రావు గోపాలరావు ప్రభృతులు కూడా ఉంటారు. తాతినేని ప్రసాద్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే ఈ చిత్రానికి భీశెట్టి కథ రాశారు. చక్రవర్తి సంగీతం, పి. దేవరాజ్ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, గూనా నాగేంద్రప్రసాద్ సహ దర్శకత్వం నిర్వహిస్తారు "అక్టోబర్ – డిసెంబర్ మాసాల్లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాత తాతినేని ప్రకాశరావు.

తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో మరో చిత్రం

"చంద్రమోహన్, మురళీమోహన్, సుహాసిని ప్రధాన పాత్రధారులు," అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే,దర్శకత్వంలో కె. సత్యనారాయణ, ఎస్. గోపాలరెడ్డి జూన్‌లో మొదలెట్టే చిత్రానికి "ఒరు కుటుంబం – ఒరు కదంబం" అనే తమిళ హిట్ చిత్రం ఆధారం. చక్రవర్తి, ఆర్. కె. రాజా, కె. రామలింగేశ్వరరావు, కె. సత్యం, గూనా ప్రభృత సాంకేతిక వర్గంతో డాక్టర్ టి. కె. ఎం. ఛటర్జీ సమర్పిస్తారీ భార్గవ విఠల్ కంబైన్స్ చిత్రాన్ని.



'చిన్నారి మనసులు'లో శరత్‌బాబు, రాణీ పద్మిని


ఎ. ఎన్. ఆర్. కొత్త చిత్రం

"అన్యోన్య దాంపత్యంమీద ఓ వినూత్నమైన కథను సెలెక్ట్ చేశాం," అన్నారు నిర్మాత జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి. వీరి జగన్మాతా ప్రొడక్షన్స్ చిత్రంలో ఎ. ఎన్. ఆర్. సరసన జయసుధ నాయిక. మరో ప్రముఖ నటికి కూడా ఈ చిత్రంలో విలక్షణమైన పాత్ర ఉందట "జూలై – అక్టోబర్ నెలల్లో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు ఈ చిత్ర దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు.

"దేవీ కన్యాకుమారి"

దేసు వెంకటసుబ్బారావు సమర్పించే శబరి ఆర్ట్ పిక్చర్స్ వారి పై చిత్రంలో మంజుభార్గవి, దీప, కాంతారావు ప్రధాన పాత్రధారులు. మాటలు, పాటలు : వేటూరి. నిర్మాత : వి. సామ్రాజ్యలక్ష్మి


'వయ్యారి భామలు—వగలమారి భర్తలు'లో ఎన్ టి. రామారావు, శ్రీదేవి, రాధిక, కృష్ణ



సినిమా

ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో కృష్ణ

"మా హీరో కృష్ణగారి పుట్టినరోజు – మే 31న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరుగుతుంది," అన్నారు నిర్మాత ఎస్. రామలింగేశ్వర రావు (ఈయన 'నాయుడుగారబ్బాయి' నిర్మాతలలో ఒకరు). శ్రీదేవి, రావు గోపాలరావు ఆదిగాగల వారుంటారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. "జూలై 16 నుంచి 25, ఆగస్ట్ 1 నుంచి 10, సెప్టెంబర్ 6 నుంచి 15 వరకు మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు డైరెక్టర్ ఎ. కోదండరామిరెడ్డి. రావ్‌ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి ఈ చిత్రాన్ని నందిగం దేవీప్రసాద్ సమర్పిస్తారు.




"ఈ గోడమీద ఒక **పోస్టరు** అంటించు నాయనా, **నేనేమీ** అనుకోనుగానీ!"

యువ చిత్ర మూడవ చిత్రం తొలి షెడ్యూల్ పూర్తి

"ఏప్రిల్ 20వ తేదీ వరకు జరిగిన మొదటి షెడ్యూల్‌లో మూడు సాంగ్స్ పిక్చరైజ్ చేశాం," అన్నారు కె. మురారి. లోగడ 'సీతామాలక్ష్మి, గోరింటాకు' లాంటి హిట్ చిత్రాలు నిర్మించిన ఈయన ఇప్పుడు సమర్పించే యువ చిత్ర మూడవ చిత్రానికి ఏప్రిల్ 11న రాజమండ్రి దగ్గరున్న గుమ్మళ్ళదొడ్డి గుడిలో ప్రారంభోత్సవం జరి[illegible] దాసరి నారాయణరావు తొలి క్లాప్ ఇచ్చారు. అ[illegible] ఫలిప్స్ జగదీశ్ కెమెరాకు చలనం కలిగించారు. కృష్ణంరాజు, శ్రీదేవి, రాధిక, ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు ప్రభృత నటవర్గం. సత్యానంద్, మహదేవన్, కె. ఎస్. ప్రకాష్, జి. జి. కృష్ణారావు, తోట, తార, వర్మ, హరి, ఎం. రామారావు, యోగానంద్ వగైరా సాంకేతికవర్గంతో కె. నరసింహంనాయుడు నిర్మించే ఈ చిత్రానికి కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

'నాలుగు స్తంభాలాట'లో పూర్ణిమ, నరేష్ కుమార్





'డాక్టర్ - సినీ యాక్టర్' లో ఒక దృశ్యం





'కలహాల కాపురం'లో సరిత, చంద్రమోహన్

సినిమా

ఏకలవ్య గురుభక్తి

"గురుదేవా !" అని ఏకలవ్యుడు (కృష్ణ) పలుమార్లు సంబోధిస్తుంటే ద్రోణుడు (గుమ్మడి) "నీ మంచితనంతో నా గుండెల్లో అలజడి రేపుతున్నావ్, నాయనా ! కనీసం విల్లు ఎలా పట్టుకోవాలో కూడా నేర్పని నన్ను మాటిమాటికీ నువ్వు గురుదేవా గురుదేవా అంటూంటే " అనేలోగా ఏకలవ్యుడు "అంత మాటనకండి, గురుదేవా ! మీ కృపా కటాక్షంతోనే నేనింతవాడ్నయ్యాను," అన్నాడు

"నా కృపా కటాక్షంతోనా ? హస్తినాపురంలో నేను, అడవిలో నువ్వు ఎలా సంభవం ?"

"భక్తుడి ఆకాంక్షను భగవంతుడు సమక్షంలో ఉండే తీరుస్తున్నాడా ? మీరెక్కడుంటేనేం – నేను మట్టితో మలుచుకొన్న మీ మూర్తే నాకు స్ఫూర్తినిప్రసాదించి, నన్నింతటివాడ్ని చేసింది. నేను గుడి కట్టి పూజించుకుంటున్న నా గురుదేవుని మీరే ఒక్కసారి కళ్ళారా చూడండి," అంటూ ఏకలవ్యుడు వెళ్ళి ద్రోణ మందిరం తలుపు తెరచి, "అకుంఠితమైన నా దీక్షకు మెచ్చి అవ్యాజమైన వాత్సల్యంతో అమోఘ శస్త్రాస్త్రములను నాకు ప్రసాదించిన ఆ మూర్తి మీదో – కాదో చూసి మీరే నిర్ణయించండి, గురుదేవా !" అన్నాడు

గుడిలోని విగ్రహం తనది కావడంతో ద్రోణుడికి ఎంతైనా విస్మయం కలిగింది. "ఏకలవ్యా ! శారదాదేవి అనుగ్రహంవల్లనే నీ వింతటివాడవయ్యావు "

"గురుదేవా ! ఆ శారదాదేవి ఎలా ఉంటుందో కూడా నాకు తెలియదు మీ దివ్య మంగళ విగ్రహం ముందు నిద్రాహారాలు మాని నిరంతరం నేను చేసిన తపస్సుకు మెచ్చి, మీరే నన్నింతటివాడ్ని చేశారు నా ప్రతి చర్యను ప్రత్యక్షంగా తిలకించిన పంచ భూతాల చేత సాక్షమిప్పిస్తాను ".

"అక్కర్లేదు."

"అయితే చెప్పండి, గురుదేవా ! ఇప్పుడైనా నేను మీ శిష్యుడ్నని ఒక్క మాట మీరు అంటే, నా జన్మ తరిస్తుంది "



'దేవుని రూపాలు'లో కవిత

"ఏకలవ్యా ! నీ జన్మ ఎప్పుడో తరించింది నిన్ను నా శిష్యుడుగా అంగీకరించి, నా జన్మ తరింప చేసుకుంటాను."

"గురుదేవా ! ఇప్పుడు నా విద్యకొక సార్థకత చేకూరింది నా జీవితానికొక పరమార్థం సిద్ధించింది. గురుదక్షిణగా మీకేం కావాలో సెలవివ్వండి."

"ఏకలవ్యా, ప్రస్తుతం నాకు విశ్రాంతి కావాలి."

ఎం. ఎస్ రెడ్డి నిర్మించే కౌముదీ పిక్చర్స్ "ఏకలవ్య" చిత్రానికి మల్లెమాల పాటలు, పద్యాలు, సంభాషణలను కొండవీటి వేంకటకవి, అప్పలాచార్య రాశారు. మహదేవన్ సంగీతం, ఎస్. ఎస్. లాల్ ఛాయతో విజయారెడ్డి దర్శకుడు.

'శుభలేఖ'లో చిరంజీవి, సుమలత, తులసి





హైదరాబాదు మరియు సికందరాబాదులో మాత్రమే లభ్యం.
చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం.
STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH.

Rediffusion/GPI/1698 R TL

షంషేర్ శంకర్‌లో మొసలి కన్నీరు

ఓ పెద్ద కారు వచ్చి పోర్టికోలో ఆగింది. శంకర్ (కృష్ణ), సుజాత (శ్రీదేవి) దిగి హాలులోకి ప్రవేశించారు. మేడమెట్లు దిగివస్తూన్న ధర్మరాజు (రావు గోపాలరావు) సుజాతను చూసి ముందు తెల్లబోయినా -- తర్వాత తమాయించుకుంటూ, "అమ్మా, సుజాతా! ఈ లంకంత కొంపలో ఈ మామయ్యని ఒంటరిగా వదిలేసి ఎక్కడికి వెళ్ళావు, తల్లీ? నువ్వు ఇల్లు విడిచి వెళ్ళిన దగ్గర్నుంచీ నేను కడుపు నిండా కూడు తింటే ఒట్టు. కంటి నిండా కునుకుతీస్తే ఒట్టు. తండ్రిపోయిన దుఃఖం భరించలేక నువ్వు ఏ అఘాయిత్యం చేసుకున్నావోనని నేను ఎంత ఫీల్ అయిపోయానో చెప్పలేను. కాని, నువ్వు బాంక్‌లో డబ్బు పెద్ద మొత్తంలో డ్రా చేశావని తెలుసుకున్నాక మనసు కొస్త కుదుట పడ్డది — అమ్మాయి వెళ్ళింది ఆత్మహత్యకు కాదు; రెస్ట్ తీసుకోడానికని." అంటూ గుటక మింగాడు.

ధర్మరాజును తరెకంగా పరిశీలించిన శంకర్ "ఇటువంటి మనిషొకడ్ని మద్రాసు ఏర్‌పోర్ట్ దగ్గర చాలాసార్లు చూశా," అన్నాడు సుజాతతో



'ఇంట్లో రామయ్య—వీధిలో కృష్ణయ్య'లో సంగీత

ధర్మరాజు అమాయకంగా చూస్తూ, "నేనటు పక్కకి కూడా రాలేదే! ఇంతకీ, అతనప్పుడు ఏం చేస్తూంటాడు?" అన్నాడు.

"ఉడతలు పడుతూంటాడు."

"అయితే, నేను కాదు - వాడెవడో " అని ధర్మరాజు వాక్యం పూర్తి చేయకుండానే హఠాత్తుగా "మాటల్లోబడి ఇంటికి వచ్చిన చుట్టాన్ని మర్యాద చెయ్యడమే మరచిపోయాను. ఈ చిరంజీవి ఎవరో చెప్పలేదు?" అన్నాడు.

"ఇతను మిస్టర్ శంకర్. షంషేర్ శంకర్. మేమిద్దరం పెళ్ళి చేసుకోబోతున్నాం," అంది సుజాత.

ధర్మరాజు షాక్ తట్టుకుంటూనే "మా తండ్రే .. మా నాయనే ... మంచి వరసవాళ్ళి .. చంద్ర బింబంలాంటి ఆ ఫేస్, ఆ ఫేస్‌లో ఆ లైట్లన్నీ ఆపద్బాంధవుడి లక్షణాలే," అంటూ శంకర్ చెంపలు తాకి ముద్దెట్టుకొని, "చాలా కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుని కాపాడి ఉంటావు. అనూంతం అమ్మాయి మనసు ఇచ్చేసి ఉంటుంది. నువ్వు పుచ్చేసుకొని ఉంటావు," అన్నాడు. వెంటనే సుజాత వంక తిరిగి, "అమ్మా, సుజాతా! ఇక రావనుకున్న నువ్వు అనుకోకుండా తిరిగొచ్చావు ... నిజంగా మనకిది పండగరోజు. మన బంధువుల్నీ, స్నేహితుల్నీ, అందర్నీ ఆహ్వానించి పెద్ద డిన్నర్ పార్టీ ఏర్పాటు చేస్తాను," అన్నాడు.

కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో పి. పద్మనాభం నిర్మించే "షంషేర్ శంకర్" చిత్రానికి డి. వి. నరసరాజు స్క్రీన్‌ప్లే, మాటలు రాశారు. సత్యం సంగీత దర్శకుడు. కళ, నిర్వహణ. బి. చలం. ★

హిందీ చిత్రసీమలో విషాదాంతాలు!

★ బొంబాయిలోని ఒక ధర్మాసుపత్రిలో చిక్కి శల్యమై ఉన్న ఓ వ్యక్తి "రెడీ...మానిటర్... లైట్స్ ఆన్ ... టేక్ ... ఓ–కే!" అని హీనస్వరంలో మూల్గుతూ మూల్గుతూ అలాగే కన్ను మూశాడు. అతను ఒకప్పుడు రాజ్‌కపూర్, ప్రేమ్‌నాథ్, రాజేంద్రకుమార్, హేమమాలిని వగైరా తారలను హిందీ చిత్రసీమకు పరిచయం చేసిన సుప్రసిద్ధ దర్శకుడు మహేష్‌కౌల్ హేమమాలిని, దేవ్‌ఆనంద్ ఇచ్చిన విరాళాలతో అతనికి అంత్యక్రియలు జరిగాయి.

★ జయమాలిని, జ్యోతిలక్ష్మిలలాగే ఆనాడు 'కుక్కూ' డాన్స్‌లేని హిందీ హిట్ చిత్రముండేది కాదు. ఇటీవలే ఆ నర్తకి చేతిలో ఎర్రని ఏగానీ అయినా లేకుండ గుటుక్కుమంది! ఆమె మరణానికి విచారించేవారే కరువయ్యారు.

★ వ్యసనానికి బలియై మీనాకుమారి ఎలా మృత్యువును కొని తెచ్చుకుందో, జీవితంపై విరక్తి చెంది గురుదత్ ఎలా ఆత్మహత్య చేసుకున్నాడో అందరికీ తెలుసు.

★ "పుకార్" చిత్రంలో జహంగీర్‌గా మహాద్భుతంగా నటించిన చంద్రమోహన్ శవం వెంట స్మశానానికి వెళ్ళిన వారిని వేళ్ళమీద లెక్కెట్టొచ్చు.

★ శాంతారాం చిత్రం "పడోసి"లో అద్వితీయంగా నటించి, ఆ తర్వాత ఎన్నో చిత్రాలను రూపొందించిన దర్శక నిర్మాత మజహర్‌ఖాన్ చివరికి తన పిల్లలను బొంబాయి ప్రాంతంలో ప్లాట్‌ఫామ్‌ల వద్ద ముష్టెత్తుకునేవాళ్ళుగా చేసి అస్తమించాడు.

★ కేరెక్టర్ ఆర్టిస్ట్ రణధీర్‌కపూర్, ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కథలు సమకూర్చిన ధ్రువ చటర్జీలు ఎంతో దయనీయమైన స్థితిలో అసువులు బాశారు.

★ "హ్రమాజ్, నానక్ నామ్ జహాజ్ హై"లో ప్రధాన భూమికలు ధరించిన నటి విమి అంతిమయాత్ర మునిసిపల్ వాన్‌లో . .

★ అన్వారీ అనే అలనాటి నటీమణి దాదర్‌లో ముష్టెత్తుకొని తిరుగుతూ, సొమ్మసిల్లిపడి చనిపోయింది.


★ ఎల్. వి. ప్రసాద్, వి. శాంతారాం ప్రభృతుల చిత్రాల్లో(వందకుపై) నటించిన పరశురామ్ అనే నటుడు క్షుద్బాధకు మలమలమాడి మరణించాడు.

★ ఒకేరోజు రెండుకోట్లరూపాయలను గుర్రపు పందాలలో ఒడ్డి, "టూఫాన్" వగైరా 123 చిత్రాలు నిర్మించిన రంజిత్ స్టూడియోస్ అధినేత సర్దార్ చందులాల్‌షా చివరి రోజులను ఇతరుల దయాదాక్షిణ్యాలమీద గడిపాడు.

★ "మేలా, బాబుల్, ఉరన్‌ఖటోలా, కోహినూర్" లాంటి స్వర్ణోత్సవ, రజతోత్సవ చిత్రాల నిర్మాత ఎస్. యు. సున్ని చనిపోయినప్పుడు ఆయన వద్ద మిగిలిన ఆస్తి ఒక చిరిగిన పైజామా, జుబ్బా.

★ "మదర్ ఇండియా" వంటి ఎన్నో గొప్ప చిత్రాలు తీసిన దర్శక నిర్మాత మెహబూబ్ చివరి చిత్రం "సన్ ఆఫ్ ఇండియా" ఫ్లాప్ అవడంతో ఖిన్నుడై, క్రుంగి, కృశించి చనిపోయాడు.

★ హాస్య చిత్రాలను నిర్మించడంలో తనకు తానే సాటి అనిపించుకున్న నటుడు, దర్శక నిర్మాత వినాయక్ (నటి నంద తండ్రి) నిరుపేదగా దివంగతుడయ్యాడు.


కవితాగానం చేసే కళ్లకు...
ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
యవ్వనంతో మురిపించే వనితల వదనాలను
ఆకర్షించే అతివల కళ్లను, అనందంగా
కొనచూపులతో నటనమాడించేది ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్లను దోషమేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది...
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
ఐటెక్స్ 38 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన పేరు
EYETEX
REGD.
Eyetex
REGD
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033
Imageads AL 1293 Tel

సీరియల్

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

18

కిటికీలోనుంచి ఎండ ముఖంమీదపడి చురచుర మంటోంది.

సుజాత మత్తుగా కళ్ళు తెరిచింది.

ఏటవాలుగా కిటికీలోనుంచి ఎండ పడుతోంది. సుజాత చివ్వున లేచి పక్కమీద కూర్చుంది

బారెడు పొద్దెక్కింది.

మంచం దిగి చీర కుచ్చిళ్ళు సర్దుకుంది.

చెంపలమీద పడుతున్న ముంగురులను వెనక్కు సర్దుకుంటూ హాల్లోకి వచ్చింది.

హాల్లో గడియారంకేసి చూసింది. తొమ్మిదింబావు.

ఏమిటి తను ఇంత వళ్ళు తెలియకుండా నిద్ర పోయింది? ఆయనన్నైనా లేపొచ్చుగా? నర్సమ్మ రాలేదా? వస్తే అదయినా లేపి ఉండేది.

వంటగదిలోకి వచ్చింది. గిన్నెలన్నీ తోమి గట్టుమీద బోర్లించిపెట్టి ఉన్నాయి. వంటిల్లంతా శుభ్రంగా తుడిచి ఉంది.

అయితే అది పనిచేసుకొని వెళ్ళిపోయినట్టుంది

ప్రసాదుకు లేస్తూనే కాఫీ కావాలి మరింత సేపు ఎలా ఉన్నాడో? పాలసీసాల కోసం చూసింది ఖాళీ సీసాలు ఓ మూలగాపెట్టి ఉన్నాయి. పాలు కాచిన గిన్నె పొయ్యి గట్టుమీద కన్పించింది

"ఏమండీ! నేను టీ చేసుకొని తాగేశాను. కాఫీ కాచి మీ కోసం ఫ్లాస్కులో పోశాను ముఖం కడుక్కొని రండి. కాఫీ పోసిస్తాను."

సుజాత అతని వంక ఆశ్చర్యంగా చూసింది.

"కాఫీ పెట్టడం మీకొచ్చా?"

సుజాతకు మనసులో ఆనందంగానే ఉంది.

"వంటకూడా చేతనవుతుంది. ఈ పూట నా చేతి వంట రుచి చూడండి."

సుజాత లోలోన సంబరపడిపోయింది.

"ఛా! ఛా! మీరు వంట చెయ్యడం ఏమిటి?"

"ఏం? తప్పా?"

"తప్పో ఒప్పో! మగవాళ్ళు మీరు వంట చెయ్యడం ఏమిటి?"

"స్టార్ హోటల్సులో వంటవాడి జీతం ఐ. ఏ. యస్. ఆఫీసర్ కంటే ఎక్కువ ఉంటుంది తెలుసా?"

సుజాత పక్కున నవ్వింది.

"అయితే మీ స్నేహితులిద్దరూ వంట నేర్చుకొని ఏ స్టార్ హోటల్లోనో వంటవాళ్ళుగా చేరిపోతే పోయేదిగా? ఈ పి. హెచ్. డీ.లూ – డాక్టరేట్లూ ఎందుకూ?" వచ్చే నవ్వును ఆపుకుంటూ అన్నది

శరత్‌బాబు మెల్లగా నవ్వాడు.

హాయిగా నవ్వాడు.

"ముందు మీరెళ్ళి ముఖం కడుక్కొరండి ఈ పూట నా చేతిమీదగా మీకు కాఫీ అందిస్తాను"

అతను చూపిస్తున్న ఆదరణ సుజాతకు లోలోపల సంతోషాన్ని కలిగించింది

"మీకెందుకీ శ్రమ?"

"నో! ఇట్ ఈజ్ మై ప్లజర్!" శరత్‌బాబు కొంచెం తలవంచుకొని అన్నాడు.

అతణ్ని చూస్తుంటే ఆమెకు గాలిలో తేలిపోతున్నట్టుగా ఉంది.

మనసులో ఏదో చెప్పలేని హాయిగా ఉంది. ఆనందంగా ఉంది. వంటగదిలోంచి డైనింగ్ హాల్లోకి వచ్చింది. ఖాళీగా ఉన్న సోఫాలకేసి చూస్తూ "వారెక్కడ?" అని అడిగింది

"ఎయిర్‌లైన్ ఆఫీసుకు వెళ్ళాడు."

"ఎప్పుడూ?"

"ఇంతకుముందే. అరగంటయి వుంటుంది."

"ఎందుకూ?"

"టికెట్ బుక్ చేసుకొని వస్తానన్నాడు."

"ఎక్కడికీ?"

"ఢిల్లీకి."

సుజాత భృకుటి ముడిపడింది.

"ఢిల్లీకా? ఇప్పుడెందుకూ? కాన్ఫరెన్సు అయిపోయిందిగా?"

"అయిపోయింది. ప్రసాద్ పేపరు కాన్ఫరెన్సులో ప్రెజెంటు చేశారట. కొన్ని వివరణలు కావాలట. ఉదయం ట్రంకాల్ వచ్చింది. ప్రసాద్‌ను వెంటనే రమ్మన్నారు. ప్రసాద్‌తో చర్చించిన తర్వాత తుది నిర్ణయం చేస్తారట ..."

శరత్‌బాబు చెప్పుకుపోతున్నాడు.

సుజాతకు మబ్బులు విడిపోయినట్టుంది.

విశాల వినీలాకాశం ఆమె మనోనేత్రం ముందు పరుచుకుంటూ ఉన్నది.

ఆయన కృషి వృథా కాలేదు. అప్పుడు ఢిల్లీ వెళ్ళకపోవడానికి వేరే కారణాలు ఏమీలేవు. స్నేహితుడి కోసమే ఉండిపోయాడు. అతని మానసిక స్థితి సరిగా ఉండకపోవడం వల్లనే ఆయన ఢిల్లీ ప్రయాణం మానుకున్నాడు

"అలాగే నిలబడ్డారు. మీ కాఫీ ."

సుజాత తలెత్తి చూసింది

ఇతడికి మానసిక రుగ్మత ఏమిటి?

ఆ ముఖంలో ఎక్కడా అలాంటి సూచనలు లేవు, పైగా ఎంతో ఇదిగా, మామూలు మనుషుల కంటే నిబ్బరంగా, తెలివిగా, సభ్యతగా ..

"కప్పులో పోసి తీసుకొస్తాను. ఈలోపల మీరు ..."

ఆమె మాటకు ఎదురు చూడకుండానే డైనింగ్ టేబుల్ దగ్గరకు వెళ్ళాడు.

ఆమె బాత్‌రూం నుంచి బయటికి వచ్చేసరికి డైనింగ్ టేబుల్‌మీద ఫ్లాస్కూ, కప్పూ ముందు పెట్టుకొని కూర్చుని ఉన్నాడు

అతని చేతుల్లోనుంచి ఫ్లాస్కు అందుకోబోయింది.

అతను ఇవ్వకుండా ఫ్లాస్కు తెరిచి కాఫీ కప్పులో పొయ్యసాగాడు.

"ఉండండి! ఒక్క నిముషం! మీకు టీ చేసి తెస్తాను."

"అవసరంలేదు. నేను తాగాను"

"గెస్టును ఊరికే కూర్చోబెట్టి నేను కాఫీ తాగడం మర్యాదేనా?"

"ఇప్పుడు మీరే గెస్టు! నేను హోస్టును."

సుజాత అతనికేసి వింతగా చూసింది.

"ఐ మీన్. నేనే కాఫీ తయారుచేశానుగా? అందుకని నేను హోస్టును మీరు గెస్టు" శరత్‌బాబు మందహాసం చేశాడు.

ఆమె వచ్చే నవ్వును పెదవుల మధ్య బంధించి, అతను అందించిన కాఫీ కప్పును సుతారంగా అందుకుంది.

చైనా పింగాణీ కప్పు ఆమె పెదవుల్ని సుతారంగా తాకుతున్నది.

ఆమె పెదవుల వంపుల్ని చూస్తున్న శరత్

జరిగిన కథ - 12 : శరత్‌బాబుపై సుజాత పెంచుకొన్న అనుమానాలు వట్టి భ్రమలు మాత్రమేనని రేడియోలో వచ్చిన వార్తల ద్వారా తేలిపోతుంది. అయినా ఆమె అనుమానం మాత్రం అలాగే మిగిలిపోతుంది. శరత్‌బాబుకి 'మతి స్థిమితంలేదు' అని శివప్రసాద్ ద్వారా తెలుసుకొన్న సుజాత అతనిపై తన సానుభూతిని వ్యక్తం చేస్తుంది. సుజాత గత స్మృతుల్లోకి జారుకొంటుంది. సుజాతను చూడటానికి శివప్రసాద్ వస్తాడు. శరత్‌బాబు పెళ్ళయిన కొద్దికాలానికే పిచ్చివాడయ్యాడని శివప్రసాద్ చెప్పగా, సుజాత దానికి కారణం అతని భార్యేనని వూహించుకొంటుంది శరత్ భార్య సునంద తనలాగే ఉంటుందనీ, ఈత నేర్చుకొంటూ నీళ్ళల్లోపడి మరణించిందని భర్త ద్వారా విన్న సుజాత శరత్తే ఆమెని చంపి వుంటాడని అనుకొంటుంది. సుజాత ఏవేవో పీడ కలలు కంటుంది.


కళ్ళల్లో వద్దారి పావయ్య వర్ణచిత్రాలు కదిలాయి తన్మయుడై ఆమెకేసి తదేకంగా చూస్తున్నాడు.

"అబ్బ!" కప్పు నోటి ముందునుంచి తీసి టేబుల్‌మీద పెట్టింది.

పెదవులు విరుచుకొని మూతి గుండ్రంగా తిప్పింది.

"విషం! చేదువిషం!"

"సారీ! పంచదార వెయ్యడం మర్చిపోయాను కాఫీలో ముందే పంచదార వేస్తే రుచిపోతుంది తాగేప్పుడే వేసుకోవాలి."



ఆమె లేచే ముందే అతను లేచి వంటింట్లోకి వెళ్ళాడు.

శరత్‌బాబు పంచదార డబ్బాతో తిరిగొచ్చాడు. డబ్బామూత తీసి "ఒక స్పూన్ చాలా? రెండు..." అంటూ తెరిచిన నోరు తెరిచినట్టే ఉండిపోయాడు.

కప్పు ఖాళీగా ఉంది.

"అయ్యో తాగేశారా?"

ఆమె తల ఊపింది.

"చేదుగా లేదా?"

"అయినా తాగేశాను."

"అంత తొందరగా ..." శరత్‌బాబుకు ఆపైన మాటరాలేదు. డైనింగ్ టేబుల్ దగ్గర్లో ఉన్న వాష్‌బేసిన్‌కేసి చూసి విస్మయుడై నిలబడిపోయాడు.

తెల్లటి బేసిన్‌లో కాఫీ మరకలు!

ఆమె చివాలున లేచింది.

వాష్‌బేసిన్ దగ్గరకెళ్ళి టాప్ తిప్పింది.

జుయ్యిన శబ్దం చేస్తూ నీళ్ళు చిమ్మాయి.

కొద్ది క్షణాల తర్వాత టాప్ కట్టేసి డైనింగ్ టేబుల్ దగ్గిరకొచ్చింది.

ఖాళీ కప్పూ, పంచదార డబ్బాతీసుకొని వంట గదికేసి నడుస్తూ ఓ క్షణం ఆగింది.

"కాఫీ చల్లారిపోయింది. మీక్కూడా టీ చేసి తెస్తాను. ఉండండి!" అంటూ సుజాత వంట గదిలోకి వెళ్ళింది.

శరత్‌బాబు భుజాలు ఎగరేశాడు. నిట్టూర్చాడు. లోపలకు వెళ్తున్న సుజాతను చూస్తూ అలాగే నిలబడిపోయాడు.

పొయ్యిమీద పాలగిన్నె పెట్టి, అగ్గిపుల్ల గీచి గ్యాస్ తిప్పింది.

తనేం చేసింది?

ఎంత తెలివితక్కువ పని చేసింది?

ముందే బేసిన్ నీళ్ళు వదిలితేపోయేది.

అతడి చూపు గద్ద చూపు

ఆవలిస్తే పేగులు లెక్కపెట్టే తెలివితేటలు

అతని ముఖంలో వచ్చిన మార్పును తను స్పష్టంగాచూడగలిగింది. ఎందుకలా అయిపోయాడు? మనిషి నీరుగారిపోయాడు. నిరాశగా నిట్టూర్చాడు.

నిరాశగా – నిరాశగా – అంటే ... అతడు ఆశించిందేమిటి?

ఆ కాఫీలో ఏమన్నా కలిపాడా? అవును! లేకపోతే అంత చేదుగా ఎందుకుంటుంది? పంచదార కూడా వేసే ఉంటాడు. అయినా చేదుగా ఉందంటే, అందులో ఇంకేదో కలిపే ఉంటాడు. పంచదార మరో రెండు స్పూనులువేసి ఉంటే తనకు తెలిసేది కాదు.

అయితే ఏం కలిపాడు?

ఎందుకు కలిపాడు?

ఆయనగారేమో ఢిల్లీ వెళ్తున్నాడు.


ఇప్పుడు ఇతను ఈ పని చేశాడు.


తను లేచేసరికి కాఫీ కాచి సిద్ధంగా ఉంచితే తను ఎంతో సంతోషించింది ఎంతో మెచ్చుకుంది. దీని వెనక ఇంత కుతంత్రం ఉందని ఇప్పుడు తనకు అర్థం అవుతోంది ప్రసాదును వెళ్ళకుండా తను ఆపుచేస్తుందేమోనని వాళ్ళ భయం కావచ్చు. ఇద్దరూ కలిసి పన్నిన కుట్రే ఇది కాఫీలో మత్తు మందు కలిపి తనను నిద్రపుచ్చడానికి ప్రయత్నించారు ఈ పిచ్చివాడ్ని ఇంట్లో వదిలేసి తను ఢిల్లీ వెళ్ళిపోతాడా? ఇదేదో పన్నాగం! కుట్ర! మోసం!

"సుజాతా!"

సుజాత త్రుళ్ళిపడింది. పొంగుతున్న పాలల్లో ఇన్ని నీళ్ళు చల్లింది.

"నాకు ఢిల్లీకి టికెట్ కన్‌ఫరం అయింది. ఆఁ మర్చిపోయాను నీకు చెప్పలేదు కదూ? ఢిల్లీ ..."





''అవసరంలేదు. ఆయనంతా చెప్పారు''

''ఏమనీ ?''

-''మీరు చెప్పమన్నదంతా.''

ఠపీమని ముఖంమీద తలుపు కొట్టినట్టు అయింది ప్రసాదుకు.

''సుజా !'' అతడి ముఖం వివర్ణమైంది.

గిర్రున భర్త కేసి తిరిగింది అతడ్ని చూస్తూనే నీరుకారిపోయింది.

''ఏమిటండీ అలా ఉన్నారూ ?''

''ఏం లేదు. ఏం బాగానే ఉన్నా !'' బలవంతంగా తెచ్చుకున్న నవ్వును ముఖమంతా పులుముకున్నాడు.

''మీకు కూడా కాఫీ పెడ్తున్నా. మళ్లీ తాగుతారా ?''

''ఊఁ'' ప్రసాదు బయటకు వస్తూ అన్నాడు.

పది నిముషాల్లో సుజాత ట్రేలో ఒక కాఫీ కప్పూ, ఒక టీ కప్పూ పెట్టుకొని హాల్లోకి వచ్చింది.

''నో! నో ! ఉయ్ ఆర్ ఆన్ది రైట్ పాత్!''

''ఏమో నా కంతా అయోమయంగా ఉందిరా శరత్'' అంటున్నాడు.

''నీ పేపరు తప్పక యాక్సెప్ట్ చేస్తారు. నాకా నమ్మకం ఉంది'' అన్నాడు.

మార్చాడు ! మాట మార్చాడు ! తనను చూసి విషయం మార్చారు. సుజాత ట్రే బల్లమీదపెడ్తూ అనుకున్నది.

19

''ఈ పూట వంటపని పెట్టుకోకండి.''

''ఏం వంట్లో బాగాలేదా ?'' తలెత్తి శరత్ బాబుకేసి చూసింది సుజాత.

''బాగానే ఉంది.'' గార్డెన్ ఛైర్ లాక్కుని సుజాతకు ఎదురుగా కూర్చున్నాడు శరత్ బాబు.

''అయితే ఎందుకనీ ?''

''అలా బయటికెళ్ళి హోటల్లో తినొద్దామని.''

''అలాగే తినండి'' విసురుగా అన్నది.

''మీరుకూడా.''

సుజాత ఉలిక్కిపడింది. విస్మయంగా చూసింది.

''ఏమిటలా చూస్తారూ ? ఏం మీరు రాకూడదా ?''

మనసు కథ

ఈ పిచ్చివాడితో మాటలేమిటి అన్నట్టు సుజాత ముఖం పక్కకు తిప్పుకుంది.

ఆకాశం పడమటి అంచు ఆమె చీర అంచులా ఉంది

సూర్యుడు దిగిపోతున్నాడు.

తోటలో పూలమొక్కల మీదినుంచి వస్తున్న గాలి చల్లగా తాకుతోంది.

''మాట్లాడరేం ?'' కుర్చీలో ముందుకు వంగి ఆమె ముఖంలోకి చూస్తూ అన్నాడు.

ఆమె చివాలున లేచి నిలబడింది.

''ఏమిటలా వెళ్ళిపోతున్నారు ?''

ఆగి వెనక్కు తిరిగి చూసింది.

ఆమె కళ్ళు జేవురించి ఉన్నాయి.

ఆమె ముఖంలో పశ్చిమాకాశంలో అలుముకున్న రక్తపు వర్ణం ప్రతిఫలించింది. మళ్ళీ అడుగులు ముందుకు వేసింది.

వెనకనుంచి అతను వస్తున్న అడుగుల చప్పుడు

ఆమెకు వీపుమీద ఏదో పాకుతున్నట్టుగా అన్పించింది. నడక వేగం హెచ్చించింది.

వెనక అతడు విడుస్తున్న శ్వాస ఆమె మెడమీద వేడివేడిగా తగులుతూంది.

'రే'సు

అనుభవం

ఎక్స్‌రే లాంటిది !

లోపాలను కనిపెట్టి ముందుకు నడుపుతుంది !

ఆశ

సన్‌రే లాంటిది !

అహర్నిశలూ దారి చూపుతూ జాగ్రత్త పడమంటుంది !

దురాశ

లేసర్ రే లాంటిది !

బంగారు భవిష్యత్తును భస్మంచేసి పడేస్తుంది!

— డా. గుమ్మనూరు రమేష్‌బాబు

ఆమె హఠాత్తుగా ఆగి వెనక్కు చూసింది.

దాదాపు అతను ఆమెమీద పడ్డంతపని అయింది.

నిలదొక్కుకొని వెనక్కు తిరిగాడు.

''ఇడియట్ !''

శరత్ బాబు మరొక అడుగు వెనక్కువేసి నిజంగానే ఇడియట్‌లా ముఖం పెట్టాడు.

''మిమ్మల్ని కాదు.''

''ఎవర్నీ ?''

''మీ స్నేహితుడ్ని !'' ఒరలోనుంచి లాగిన కత్తి అంచు మెరుపులా ఉన్నాయామె చూపులు ! ఆ చూపు ఎంత వాడిగా ఉందో, ఆమె కంఠం అంత తీవ్రంగానూ ఉంది.

''ప్రసాదా ?''

''అవును ! స్టుపిడ్ ! నిన్నిక్కడ వదిలేసి పోయాడు.''

''మీ కంతకుముందు తెలియదా ?''

''ఏమిటి ?''

''వాడు ఇడియట్ అని.''

సుజాత ముఖంలో రంగులు మారాయి. వెన్ను ఝల్లుమన్నది.

''మీకు ఇప్పుడే తెలిసిందా ?'' శరత్ బాబు ఆమెను కవ్విస్తున్నాడు.

ఆమె బేలగా చూసింది

''పెళ్లయి ఏడాది కావస్తున్నా భర్త ఎలాంటివాడో ఇంతవరకూ తెలుసుకోలేకపోయారు. ఐయాం సారీ – ఫర్ యూ – ఐ పిటీ యూ – రియల్లీ పిటీ యూ...''

''స్టాపిట్ !'' బిగ్గరగా అరిచింది.

నిద్ర గన్నేరు చెట్టు మీదనుంచి కాకి ఒకటి లేచి అరుచుకుంటూ పోయింది.

ఆమె ముఖంలో వస్తున్న మార్పుల్ని గమనిస్తూ ఎదురుగా నిల్చున్నాడు శరత్.

''యూ గెట్ అవుట్ !''

''ఇప్పుడా ?''


''అవును ? ఇప్పుడే ! ఈ క్షణమే వెళ్ళిపొండి.''

''మిమ్మల్ని ఒంటరిగా వదిలి ఎలా వెళ్తాను. ప్రసాదుకు తెలిస్తే ఏమనుకుంటాడు ?''

''ఆయన వస్తు మీకు...'' ఆపై మాట పెగల్లేదు. దిగులు దిగులుగా చూసింది.

స్వయంగా మీకు
చాలినంత లభిస్తున్నదని నమ్మకంగా
మీరు చెప్పుకోగలరా?





చాలా మంది తల్లులు తమ తమ ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి ఏది మంచిదో అది చాలినంత లభిస్తుందో లేదో స్పష్టంగా చెప్పలేరు.

అందుచేతనే వారు హార్లిక్స్‌ను నమ్ముకున్నారు

హార్లిక్స్ రోజూ క్రమం తప్పకుండా తీసుకున్నట్లయితే మీ కుటుంబానికి పుష్టికరమైన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది.

ఎందుచేతనంటే, చిక్కటి పాలు, మాల్టెడ్ బార్లీ గోధుమ పుష్కలంగా హార్లిక్స్‌లో ఉన్నాయి. అవే ప్రధాన పోషకాహారానికి మూలం


హార్లిక్స్‌ను నిత్యం తీసుకోవటం ఎంతో మంచిది. మీ మనసులోని అన్ని చింతలనూ తొలగిస్తుంది.



'మా డాక్టరుగారు హార్లిక్స్‌ను సిఫారసు చేసినప్పటినుంచి మా కుటుంబమంతా రోజూ హార్లిక్స్ తీసుకునేట్టు అలవాటు చేశాను.
మీరు కూడా మీ కుటుంబానికి హార్లిక్స్ ఇస్తున్నారా?"

హార్లిక్స్-మంచి పుష్టికరమైనది

HTD-HMM-7042



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

మానవుడు - మార్జాలము

మానవుడు ఈ జన్మలో చేసుకున్న పుణ్య పాపాల ఫలాన్ని ఇప్పుడు కాకపోయినా జన్మాంతరంలో అనుభవిస్తాడని పెద్దలు చెప్పతూ ఉన్నారు అవి యీ జన్మలో పూర్తిగా అనుభవంలోకి రాక మిగిలిపోతాయి. వాటిని అనుభవించడానికే మరో జన్మ ఎత్తవలసి వస్తుంది. ప్రతి జన్మలోనూ మిగిలిపోయిన కర్మఫలాన్ని అనుభవించడానికి జన్మాంతరం ఎత్తవలసివస్తూ ఉంటుంది ఏ కర్మ చేసినా, నిష్కామంగా చెయ్యకపోతే తత్త్వాన్ని గ్రహించి జ్ఞాన చక్షువును తెరచి చూడకపోతే జన్మ పరంపరకు అంతమే ఉండదు. పుణ్య కర్మఫలం గాని, పాప కర్మఫలంగాని మిగులు లేకుండా అనుభవించినప్పడే ముక్తి కలుగుతుంది. అట్టి స్థితి రావడానికి మానవుడు లెక్కలేనన్ని జన్మ లెత్తవలసివస్తుంది. ఈ విషయంలో మానవుని కంటె మార్జాలమే కొంత మేలని భగవాన్ శ్రీ సత్యసాయిబాబాగారు ఒకప్పుడు తెలియ జేశారు.

పిల్లి పిల్లలను కూనిన తర్వాత ఏడు ఇళ్లకు తిప్పతుందని వాడుక. ఒకరోజు ఉంచిన యింటిలో మరొక రోజు ఉంచకుండా తిప్ప తుంది. ఇందులో సంఖ్య ముఖ్యం కాకపోవచ్చు. అది చాలా యిళ్లు తిప్పతూ వుండడం మనం చూస్తున్నాం. అలా ఎందుకు తిప్పతుంది ? పుట్టిన తర్వాత వారం రోజుల వరకూ పిల్లి పిల్లలు కళ్లు తెరవలేవు. అలాటప్పుడు వాటికి గండుపిల్లులు మున్నగు వాటివల్ల అపాయం సంభవించవచ్చు. తల్లి లేని సమయం కోసం అవి ఎదురుచూస్తూ వుంటాయి. ఒకే యింట్లో ఉంటే అపాయం తప్పదని, ఆ పిల్లలున్న చోటు కనిపెట్టకుండా వుండడానికి తల్లిపిల్లి యిలా పిల్లికూనలను తిప్పతుంది. కళ్లు విడితే అవి అపాయం నుంచి తప్పించుకోగలవు. వారం రోజులయేసరికి వాటి కళ్లు విడుతాయి. ఆమీద తల్లికి వాటిని గురించిన విచారం ఉండదు

పిల్లికూనలు ఏడిళ్లు తిరిగేసరికే — వారం రోజులకే కన్నులు విప్పి ప్రపంచం చూడగలుగు తాయి. కాని, మానవుడు ఎన్ని జన్మలెత్తినా — తన జ్ఞాన చక్షువును విప్పి యధార్థ విషయాన్ని గ్రహించలేకుండా ఉన్నాడని చెప్పడానికే యీ ఉదాహరణ ఈయబడింది

"వెళ్ళడానికి ఏకేం అభ్యంతరం లేదు కాని మిమ్మల్ని వంటరిగా వదిలి వెళ్ళడం భావ్యం కాదని అనుకొంటున్నాను."

"మీకు పుణ్యం ఉంటుంది నన్ను వంటరిగా ఉండనీయండి. నాకేదో అయిపోతుంది. నాలో ఏదో..." రెండు చేతుల్తో తల గట్టిగా పట్టు కుంది. భూమిమీద పట్టు దొరకనట్టు ఆమె అడుగులు తడబడ్డాయి.

శరత్ గబగబా రెండడుగులు ముందుకు వేశాడు. ఆమెను పట్టుకోబోయి అంతలోనే ఆగిపోయాడు.

ఆమె తమాయించుకొని అతనికేసి బెదిరిపోతూ చూసింది.

"ఈ ఒక్క రాత్రికీ ఓపికపట్టండి. రేపు ఉదయం మీ స్నేహితురాలింటికి వెళ్ళిపోదురుగాని. నేను హోటల్‌కు వెళ్ళిపోతాను."

"కాదు. ఇప్పుడే వెళ్తాను."

"అలాగే. నేనుకూడా వచ్చి పంపిస్తాను "

"అవసరం లేదు. నేను వెళ్ళగలను."

"మీ ఇష్టం ! ఫోన్ చేసి వెళ్ళండి. వాళ్ళున్నారో లేదో !"

"థ్యాంక్సు !"

"ఎందుకూ ?"

"మీ ఉచిత సలహాకు." పుల్లవిరుపుగా అన్నది.

విసురుగా తోటలోనుంచి ఇంట్లోకి వెళ్ళింది.

ఫోన్ చేసి వెళ్ళమంటున్నాడు. మళ్ళీ ఫోన్ పీకేశాడా ?

మనసు కథ

ఫోన్ దగ్గరకు వచ్చింది. దానికేసి ఓ క్షణం చూసింది. రిసీవర్ ఎత్తింది. చెవుదగ్గిర పెట్టు కుంది. ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసింది. ఫోన్ పని చేస్తున్నది. సంతోషంతో గబగబా డయల్ చేసింది.

రింగ్ అవుతోంది. అలాగే ఓ నిముషంపాటు వింటూ ఫోన్ పట్టుకుంది.

"హల్లో !"

"హల్లో ! సునీతను పిలవండి."

"మేడంగార్నా ?"

"అవును మేడంగార్నే !"

"ఊరెళ్ళారండీ !"

"ఎప్పుడూ ?" సుజాత ఆదుర్దాగా అడిగింది

"నిన్న !"

"మూర్తిగారు లేరా ?"

"అయ్యగారు క్యేంపు వెళ్ళారు."

"నువ్వెవరూ మాట్లాడేది ?"

"ఆర్డర్లీని "

సుజాత రిసీవర్ పెట్టేసింది. వంట్లోనుంచి సత్తువ లాగేసినట్టు అయింది. నిరాశతో కుంగి పోయింది. రాతిబొమ్మలా ఫోన్ దగ్గిరే కూర్చుండి పోయింది.

"టాక్సీ తీసుకురమ్మంటారా ?" శరత్‌బాబు లోపలకు వస్తూ అడిగాడు.

సుజాత రెప్ప వాల్చకుండా అతడికేసి చూసింది. అతని మాటల్లో నిజాయితీ తోచింది. అతని ముఖంలో ఆదరణా, మాటలో ఆప్యాయతా కన్పించాయి. అతని కళ్ళల్లో జాలి, కరుణా పొంగులు వారడం చూసింది.

"అవసరం లేదు."

"ఎలా వెళ్తారండీ !"

"వెళ్ళడంలేదు."

అతను ఆశ్చర్యంగా చూశాడు.

"అవును వెళ్ళదల్చుకోలేదు. వెళ్ళడంలేదు."

అతని ముఖంలో చిరునవ్వు తళుక్కుమన్నది.

నమ్మేశాడు !

బోల్తా కొట్టించింది.

అతన్ని చూస్తూ తనలో తనే నవ్వుకుంది

"ఇంట్లో క్యారియర్ ఉందిగా ?"

"ఎందుకూ ?"

"హోటల్‌కు వెళ్ళి భోజనం తెస్తాను."

"ఎందుకండీ మీకా శ్రమ ? అరగంటలో వంట అయిపోతుంది."

"మీరు అలిసిపోయి ఉన్నారు. రెస్టు తీసుకోండి."


"మీరే వెళ్ళి క్యారియర్ మోసుకొస్తారా ?"

"అదేమిటండీ ఆ మాత్రం చేతకాదంటారా ? రిక్షాలోనో, టాక్సీలోనో వెళ్ళొస్తాను."

శరత్‌బాబు వంట గదికేసి నడిచాడు.

"ఆ శ్రమ కూడా మీకెందుకండీ ? క్యారియర్ నేను తెస్తాను. ఉండండి." అంటూ సుజాత లేచి వంట గదిలోకి వెళ్ళింది.

(ఇంకా వుంది)



అధిక నిర్దుష్టమైన సాంకేతిక నైపుణ్యం సీకోను ప్రపంచంలోని గడియారాల నిర్మాతలందర్లోనూ అగ్రగామిగా చేసింది. అదే ఇప్పుడు అల్విన్‌ను దేశంలో దొరికే అత్యాధునికమైన గడియారాల్లో ఒకదానిగా చేసింది. ఆ శైలిలోనూ, నిక్కచ్చితనంలోనూ అత్యాధునికమైన అంతర్జాతీయ ప్రమాణాలు.

సాంకేతిక నైపుణ్యమా, లేక శైలా ?

ఆల్విన్ రెంటిలోనూ శ్రేష్ఠమైందే. అందంతోటి నిర్దుష్టత, చక్కదనంతోటి క్షణం పొల్లుపోని నిక్కచ్చితనం.

తక్కువ యంత్రభాగాలు, ఎక్కువ విశ్వసనీయత.

ఆల్విన్ గడియారంలో భాగాలు తక్కువ. దీనితోటి సులువైన మెకానిజం, నడకలో మరింత సామర్థ్యం, సర్వీసింగ్‌లో సౌకర్యం.

ఆల్విన్
గడియారాలు
లైసెన్సు సీకో
కాలం అందుకున్న కొత్త శిఖరం

ప్రకంపనాలగతి ఎక్కువ, మరింత నిక్కచ్చితనం.

సీకో లాగే ఆల్విన్ హాండ్ వవుండ్ గంటకు 21,600 ప్రకంపనాల గతి గలది. దేశంలో దొరికే మరే ఇతర గడియారానికన్న ఇది ఎక్కువన్నమాట.

చూసి ఎన్నుకోవల్సిన సమయం !

ఎంచుకునేందుకు 60 కన్న ఎక్కువ రకాలు. హాండ్‌వవుండ్‌లు, ఆటోమాటిక్‌లు, క్వార్ట్జ్‌లు. రకరకాల డయళ్ల, కేసుల మేళవింపులు. అత్యాధునికమైన అంతర్జాతీయ సీకో డిజైన్లు.

ఆల్విన్ వాచ్ షోరూంలో కాసింత సమయం గడపండి. ఈ గడియారాలు మీ హృదయాల్ని గెలవబోతున్నాయి—'టిక్' మనేలోగానే !

ఆల్విన్ గడియారాలు సీకో, జపాన్‌వారి లైసెన్సుతో తయారవుతున్నాయి.

HTB-HAL-7936

ంచుకోవడం అంటే ఇదేటయ్యా ? – ...వ్యమ్మ పోతోందంటూ లేచిపోవడమా ? అమ్మ గారికి వడుం నొప్పికీ, మీ ఆవిడకు పంటినొప్పికీ మందిస్తాను, తీసుకు వెళ్ళు !'' అంటూ చందూ కాయ పెట్టెలోంచి రెండు పొట్లాలు తీసి అతని చేతిలో పెడతాడు. అవి తీసుకుని, సుబ్బారావు లేచి వెళ్ళబోయేటంతలో, మళ్ళీ అతన్ని ఆపి ''పొట్లాలంటే తీసుకున్నావ్ ? బావుంది. కానీ వాటిని ఎట్లా, ఏ అనుపానాలలో వేసుకోవాలో అడగవేం ?'' అని ఆ వివరాలన్నీ చెప్పి, చివరగా ముక్తాయింపుగా, ''కిందటిసారీ మందుకు డబ్బులియ్యలేదు, ఇప్పుడన్నా ఇస్తావా, ఇదీ అరువు బరువేనా ?'' అంటాడు నిష్ఠూరంగా.

అంతమందిలో అంతమాట భట్టుమూర్తి అనడంతో సుబ్బారావుకు ప్రాణం చచ్చిపోతుంది ''లేదండీ ! ఇదిగో డబ్బులు !'' అంటూ అయిదో పదో చేతిలో పెడతాడు. తలవొంచుకుని గబగబా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోతాడు. ఇట్లా సుబ్బారావే కాదు, సుబ్బారావు, వెంకటరావు, సింహాచలం, శ్రీరామ్మూర్తి, చలపతిరావు, ఎవరైనా సరే, ఆ వీధిలో ఆ దారంట నడవడం తరవాయి, అతన్ని భట్టుమూర్తి వొడుపుగా పట్టేస్తాడు.

మందులు ఇవ్వడం కుదరకపోతే, మనిషినికట్టి ఎడసే కబుర్లు చెబుతాడు. ఆ కబుర్లలో రాజకీయాలమీద విసుర్లుంటాయి, సాహిత్య విమర్శ లుంటాయి. కళా సంబంధంగా అభిప్రాయ ప్రకటన లుంటాయి ఏ తిండి తింటే ఏ జబ్బులు వస్తాయో తెలియజెప్పడం వుంటుంది. కుటుంబ నియంత్రణ విధానాలమీద లెక్చర్లుంటాయి. అమెరికా అధ్యక్షుడి దగ్గర్నుంచి ఆంధ్రా లాటరీ వరకూ, అన్నివిషయాల మీదా ఉపన్యాసాలుంటాయి.

డాక్టరుగారిచ్చే మందుల్ని చూసీ, ఆయన అందించే ఉపన్యాసాల్ని చూసీ భయపడనివాడు మా టౌన్లో హోల్‌మొత్తంమీద కనబడడు. మొదటిసారి విని తల వూపినవాడు, రెండోసారికి తల పట్టు కుంటాడు. మూడోసారికి కళ్ళు తేలేస్తాడు. నాలుగోసారికి ఆ చుట్టుపక్కలకు రాకుండా పారి పోతాడు. ఆ తర్వాత కబురంపినా కనబడడు.

నేనూ అంతే. నలుగుర్లో ఒకణ్ణి. ఆయన మందులన్నా, ఆయన మాటలన్నా నాకు తగని భయం. ఆయన మందులు వున్న రోగాల్ని పోగొట్టడం మాట అటుంచి, లేని సమస్యల్ని, కొత్త బెడదల్ని సృష్టిస్తాయి. ఆయన మాటలు సంఘం మీద విరక్తినీ, ద్వేషాన్నీ కల్గించి, వున్న కాస్త ఆశనూ, ఉత్సాహాన్నీ ఆర్పేస్తాయి. ఆయనకే అంతా తెలుసనీ, మనకసలేం తెలీదనీ అన్పింపజేసి, ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌కు మనను గురిచేస్తాయి. ఎందుకీ బెడద ? ఆయన మందు వేసుకోకపోతే ఏం ? ఆయనకు శ్రోతగా వుండకపోతే ఏం ?

ఆ రోజు ఉదయం ఆ దారిగుండా వెళ్ళక తప్పలేదు. మా మామగారు వస్తున్నట్టుగా ఉత్తరం వచ్చింది. ఆయన ఒంటరిగా ఎప్పుడూ రారు, సకుటుంబంగా వస్తారు. మా ఆవిడ ఆయన పెద్ద కూతురు. ఆవిడంటే మా మావగారికీ మా అత్త గారికీ, మా ఆవిడ ఆరుగురి చెల్లెళ్ళకూ, ఒక్కగా నొక్క తమ్ముడికీ ఎంతో ఇష్టం. అందుకని మా మామగారు వచ్చేటప్పుడు ఆయన వాళ్ళందర్నీ వెంట బెట్టుకునే వస్తారు.

''ఏమండీ ! ఇంట్లో కూరగాయలు నిండు కున్నాయ్ ?'' అన్నది మా ఆవిడ కొంపలంటుకు పోయినంత ఆందోళనను గొంతులో ధ్వనింపజేస్తూ. కూరలయిపోతే, ఉత్త పప్పు చేయొచ్చు. పచ్చళ్ళు వేసి పెట్టవచ్చు. వడియాలూ, అప్పడాలూ వడ్డించ వచ్చు. ఏమైనా చెయ్యవచ్చు. ఉహూ, అదేం కుదరదు. వాళ్ళవాళ్ళు వచ్చేసరికి అంతా రంగ రంగ వైభోగంగ వుండాలి, అదీ సంగతి. ఈ జీవుడు, బక్కచిక్కిన, బ్రతకలేని బడిపంతులు వున్నాడు కదా, వీణ్ణి బజారుకు తరిమి, మార్కెట్టు అంతా కొనిపిస్తేగాని ఆవిడకు గౌరవంగా వుండదు, నిద్ర పట్టదు, తన కన్నవాళ్ళముందు తలెత్తుకోడానికి వీలుండదు. అంచేత సంచీ తీసుకుని బయటపడ్డాను.

''ఇదిగో సందులూ, గొందులూ, అడ్డ దారులూ, పార్కులూ, కాల్వకట్టలూ అంటూ కాలం వెళ్ళబుచ్చేరు. చక్కని రాజమార్గం వుంది కదా, ఆ దారంటే వెళ్ళి వెళ్ళినట్టే వచ్చేసేండి.'' అంటూ మా ఆవిడ లోపల్నుండి ముదలకించింది.

''అలాగేలేవే – రోడ్డుమీదకు కూడా వచ్చి నాకు పరాకులు పలకాలేవిటి ?'' అందుకని ఆవిడ మాట ప్రకారం ఆ దారిగుండా వెళ్ళేను. ఇరుక్కు పోయాను. ఉదయ సూర్యుడు ఆకాశంలో ఓ బారెడు దూరం పైకొచ్చేశాడు. ఎండ కరకరమంటూ నీడల్ని మింగేస్తోంది. రోడ్డుమీద రకరకాల ధ్వనులు – నిద్రపోతున్న రోడ్డు లేచి ఆవలిస్తు న్నట్టుగా వుంది. నేను గబగబా అడుగులు వేస్తున్నాను. వేణుగోపాలస్వామి మందిరం దాటాను. అదిగో జువ్విచెట్టు అమ్మయ్య ! అదీ దాటాను. కోనేరు దాటుతున్నాను. కోనేట్లో పూలు ఎంత అందంగా మెరుస్తున్నాయో ! అమ్మవారి కంటి వెలుగుల్లా వున్నాయ్ ! కోనేట్లో నీళ్ళు తళతళ లాడుతున్నాయ్. అయ్యగారి పెదవిమీద పూచిన చిరు నవ్వుల్లా వున్నాయ్. వాటిని చూస్తూ నడుస్తున్నాను.

ఎలక్ట్రానిక్ నిఘంటువు

జపానులోని షార్ప్ ఎలక్ట్రానిక్ కార్పొ రేషన వారు క్రొత్త ఎలక్ట్రానిక్ నిఘంటు వును తయారుచేశారు. ఇందులో చిన్నరకం నిఘంటువులో 6,700 మాటలు, పెద్దరకం నిఘంటువులో పది వేల మాటలు పొందు పరచబడి వుంటాయి. బటన్ నొక్కితే ఇంగ్లీషు పదానికి తగిన జపనీస్ పదం, లేక జపనీస్ పదానికి తగిన ఇంగ్లీషు పదం లభిస్తుంది. అంటే యిది రెండు రకాల నిఘంటువుగా వుపయోగపడుతుంది. అంతే గాక దీనిని చిన్నరకం కేలిక్యులేటరుగా కూడా వుపయోగించుకోవచ్చు.

టింగ్...టింగ్... టింగ్...టింగ్... సైకిలు బెల్లు మోగుతోంది.

పాయ్, పాప్పాయ్.. పా...య్ ! లారీ హారను బిగ్గరగా అరుస్తోంది.

వెస్పా స్కూటరొకటి కీచుమంటూ గొడవ పెడుతోంది.

ఏమైంది ?... ఏమైంది నాకు ? .. ఏదో అయింది. ఏదో వచ్చి ఢీ కొడుతోంది. అబ్బా !... అమ్మా ! కళ్ళు మూతలు పడుతున్నాయి, కాళ్ళు తేలిపోతున్నాయ్. గుండె ఆగిపోతున్నట్టుంది. ఒంట్లో చురుక్కుమంటున్న మంట, తలంతా దిమ్ము. తెలివి కొచ్చేసరికి ఎదురుగా డాక్టరు భట్టుమూర్తి కనిపించాడు – చేతులు తువ్వాలుతో తుడుచుకుంటూ.

''ఏం భయం లేదు – మన లోకంలోకి వచ్చేశాడుగా ?'' అంటున్నాడు పక్కనున్నవాళ్ళతో

మెల్లమెల్లగా అర్థం అవుతోంది నాకు యాక్సిడెంట్ అయిందని. నన్ను నలుగురూ సాయం పట్టి డాక్టరు భట్టుమూర్తి దగ్గరకు చేర్చారు. ఆయన ట్రీట్‌మెంట్‌తో, స్పృహ కోల్పోయిన నేను మళ్ళీ స్పృహలోకి రాగలిగాను !

''ఏవండీ శాస్త్రిగారూ, ఎట్లావుంది ?'' ఆయన నా మీదకు వంగి అడుగుతున్నాడు.

''మా ఇంటికి కబురు చెయ్యండీ !'' బలహీనంగా అన్నాను. ''నొప్పులండీ ! అబ్బా !''

'అట్లాగే ! ముందీ మాత్రవేసుకోండి !''

కాంపోజ్ ఇచ్చినట్టున్నాడు. నొప్పులు తెలీకుండా మగతలోకి జారిపోయాను. అట్లా ఎంతసేపున్నానో నాకు తెలీదు. ఏదో మత్తుగా, గమ్మత్తుగా మాత్రం వుంది. కళ్ళు తెరిచేసరికి కిటికీలోనుండి చంద్ర కిరణం ఒకటివచ్చి నా మంచంమీదపడి నన్ను మెల్లగా సేద తీరుస్తున్నది. గోడమీద వున్న బల్లి ఒకటి క్షణంసేపు ఆగి నాకేసి చూసి, తలాడిస్తూ ముందుకు పరుగెత్తింది. చిరుగాలి కెరటం వచ్చి ముంగురులను సవరిస్తూ ధైర్యం చెబుతున్నది. ఎదురుగా భట్టుమూర్తీ, ఆయన భార్యా. భట్టు మూర్తికి నేను మెలకువలోకి వచ్చిన సంగతి ఇంకా తెలీదులాగావుంది. నా గురించిన చింత లేకుండా తన భార్యతో మాట్లాడేస్తున్నాడు. ఆమె పెద్ద ముత్తయిదువ. పెద్ద బొట్టుపెట్టుకుంది వెలసి పోయిన చీర కట్టుకుంది. మొహం అంతా పచ్చగా వుంది. ఆమె కళ్ళు జగద్రహస్య సిద్ధాంతం తెలిపిన దానిలా మెరుస్తున్నాయి. ఆమె భట్టుమూర్తికి కాళ్ళు పడుతోంది.

''అయితే ఈ పూటకు బియ్యం సరిపోయి నయ్యంటావ్ ?''

''పొద్దున్న ఆ కాసిని డబ్బుల్తో బియ్యం, పప్పు, ఉప్పు కొన్నాను !''

''ఇంకా నయం, మేడలూ, మిద్దెలూ కూడా ఆ అయిదు రూపాయల్తోనే కొన్నానన్నావు కాదు'' డాక్టరు భట్టుమూర్తి నవ్వాడు. ''మనకు తగిలిందే ఒక్క పేషెంటు. వాడిచ్చిందే అయిదురూపాయలు. ఆ అయిదురూపాయలతో బియ్యమే కొన్నావా, పప్పులే కొన్నావా, పంచభక్ష్య పరమాన్నమే చేసి పెట్టావా ? నాకు తెలీదనుకోకు రాజ్యం !''

ఆయన వున్నట్టుండి ఆవిడ గడ్డం పట్టుకుని



బట్టలన్నీ
ఉతికేందుకు
కీ డిటర్జెంట్ పౌడర్ కన్న
మరింత
మంచిదేది?
కొత్తది! మెరుగు పరచ బడింది!
కీ
అంతేకాదు,
ఇంకా దీని ధర
యితర ప్రముఖ
డిటర్జెంట్ల కన్న
30% తక్కువే!
New
Super Action
KEY
BLUE DETERGENT WASHING POWDER WITH 3D EXTRA POWER
NOW!
IMPROVED
FORMULATION
ఈ మెరుగుదలలు చూడండి!
ఇప్పుడు కీ మరింత సమృద్ధిగా నురగ నిస్తుంది.
ఇప్పుడు కీ బట్టలకు మరింత తెల్లదనాన్ని, తళతళను ఇస్తుంది.
గోద్రెజ్
ఉత్పాదన
అందరికీ కనిపించే ఆ అదనపు తెల్లదనం, తళతళ–కొత్త, మెరుగు పరచబడిన కీ లో
CHAITRA-G-187 TEL

మొహం ఎత్తి, కళ్ళల్లోకి చూశాడు. ఆ కళ్ళు వెన్నెట్లో తడిపొడిగా మెరుస్తున్నాయి. "పిల్లలకు అన్నం పెట్టి వుంటావ్ – నాకు తెలుసు. నువ్వు తిన్నావా ?"

"మీకంటే సోమవారాలూ, గురువారాలూ అంటూ వున్నాయ్, నాకేం వున్నాయ్ ? ఇక్షణంగా తింటున్నాను, రెండు పూటలా, కడుపునిండా !" ఆవిడ గొంతు వణికింది. ఆయన తన కాళ్ళమీద నుండి ఆవిడ చేతులు తీసేశాడు.

"వస్తాయ్ రాజ్యం ! ఆ రోజులూ వస్తాయ్, సోమవారాలూ, గురువారాలూ అంటూ ఏకభుక్తం చేయవలసిన అవసరం నాకు వుండదు. నువ్వన్నట్టే రెండు పూటలా, కడుపునిండా నువ్వు తినగలవ్ !" భట్టుమూర్తి కంఠం బరువుగా ధ్వనించింది. నేను రెండు పూటలా తినడంలేదని కాదండీ నా బాధ ! మేం తినడం కోసమని వారానికి రెండు రోజులు మీరు అన్నం మానేస్తున్నారే అని ! లేమికి మతం పేరు పూసి —"

"రాజ్యం ! ఈ రాత్రిని చూడు, వెన్నెల ఎంత చల్లగా వుందో, ఎంత హాయిగా గాలి వీస్తోందో, ఆకాశంలో ఆ నక్షత్రాలు ఎంత భాగా మెరుస్తున్నాయో, ఇప్పుడెందుకా మాటలు ? సిరిదా వచ్చిన వచ్చును, సలలిత నారికేళ సలిలము భంగిన్ ! మనకూ మంచిరోజు లొస్తాయ్ ! మన పిల్లలూ కడుపునిండా అన్నం తింటారు, నచ్చిన గుడ్డ కట్టుకుంటారు. ఒక్క సంగతి చెబుతాను విను మనకన్నా దౌర్భాగ్య స్థితిలో ఎంతమంది లేరు ఈ దేశంలో ? ఉన్నవాళ్ళను చూసి ఈర్ష్య పడకుండా లేనివాళ్ళను చూసి, వాళ్ళకన్నా పై మెట్టుమీద నువ్వున్నందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలందించు ఏదీ ఓ అష్టపది అందుకో !"

ఆమె క్షణంసేపు మౌనంగా వుండిపోయింది. ఆ తర్వాత ఆ రాత్రివేళ, వెన్నెల వర్షంలో తడుస్తూ ఓ అష్టపదిని మెల్లగా పాడడం మొదలెట్టింది. ఆమె గొంతులో చెప్పుకోదగిన మాధుర్యం లేదు, కానీ చెప్పలేని గాంభీర్యం వుంది. ఆ గాంభీర్య ప్రవాహంలో పడి నేను మళ్ళీ నిద్రపోయాను.

మర్నాడు ఎప్పుడు కళ్ళు తెరిచానో నాకు తెలీదు. కళ్ళు తెరిచేసరికి ఎదురుగా కావలసిన వాళ్ళంతా కనిపించారు. మా ఆవిడ నామీదకు వంగి ఆత్రంగా చూస్తోంది. అత్తమామలూ, మరదళ్ళు, బావమరదీ మంచం చుట్టూతా నిలబడ్డారు.

రోరింగ్ ప్రాక్టీస్

"నా మంగళసూత్రం గట్టిది కాబట్టి మీరు బ్రతికిపోయ్యారు. పాపిష్టి వెధవలు – ఎవరండీ మిమ్మల్నొచ్చి గుద్దుకొన్నదీ – ఇంతకీ కూరలు కొన్నతర్వాత దెబ్బలు తగిలాయా ?... కూరలు కొనకముందేనా ?" మా ఆవిడకు నేను సమాధానం చెప్పలేదు.

"ఏం నాయనా, ఏ వెహికిల్ నిన్ను గుద్దుకొన్నదో ఆ వెహికిల్ నంబరు చూశావా, దానిమీద కేసు ఫైల్ వేద్దాం !" అన్నారు మావగారు; ఆయన ప్లీడరుగుమాస్తా

"కూరలూ, కేసులూ తర్వాత, ముందు కాస్త కాఫీ కావాలి !" అన్నాన్నేను నీరసంగా.

"ఇదిగో నాయనా !" భట్టుమూర్తిగారి భార్య కాఫీ కప్పుతో దగ్గరకు వచ్చింది.

"మీరా ?"

"తీసుకోవయ్యా పంతులూ ! ఎంతమందికి మా శ్రీమతి తన చేతులతో ప్రతిరోజూ ఇట్లా కాఫీ ఇస్తుందో నీకేం తెలుసు ? ప్రక్కన విస్తరి లేకుండా వొంటిపిల్లి రాకాసిలా భోంచేయడం మా ఇంటావంటా లేదు ఈ రోరింగ్ ప్రాక్టీస్‌తో ఇప్పుడంటే నాకు సరిగా భోంచేయడానికి కూడా వీల్లేకపోతోంది కానీ, లేకపోతే మా ఇల్లో దివాణం కాదూ ?"

"రాత్రి నేను చూసిన భట్టుమూర్తికీ, ఈయనకూ ఎంత భేదం ? ఆ మాటలకూ ఈ మాటలకూ ఎంత వ్యత్యాసం ? నాకు ఈ కప్పు కాఫీ ఇవ్వడంలో, వాళ్ళ పిల్లల్లో ఎవరికో ఒకరికి కాఫీ లేకుండాపోతుంది. ఆ సంగతి నాకు తెలుసని ఆయనకు తెలీదు. కానీ ఇప్పుడు నేను ఆ కాఫీ తాగకుండా వుంటే, ఆయన అనుమానిస్తాడు నిజం తెలిసిపోయిందేమోనన్న అనుమానంతో బాధ పడతాడు. ఆయనను బాధ పెట్టే హక్కు నాకెక్కడిదీ ?

"థ్యాంక్సండీ !" ఆ కాఫీకప్పును నవ్వుతూ అందుకున్నాను. నేను తాగడం చూసి ఆయన సంతృప్తితో అంటున్నాడు – "నా దగ్గరకొచ్చిన ప్రతి పేషెంటుకూ కాఫీ ఇస్తాను, భోజనం పెడతాను ఎంతమంది నా ఇంట్లో కాఫీలు తాగారో నాకు లెక్కలేదు. ఎంతమంది ఎంగిలిపడ్డారో జ్ఞాపకమే లేదు. కడుపుకు అన్నం పెట్టి, వొంటికి మందు వేసి, మనసుకు సంతోషం కల్గించడమే నా ధ్యేయం !"

మా అత్తగారు అప్పుడు కల్పించేసుకుంటూ అన్నది. "ఓహోహో ! ఏం గొప్ప గుణం ! ఎంత మంచి మనసు ?! ఈ కాలంలో ఇటువంటి డాక్టర్లుండడమే అరుదు సుమా ! మా అల్లుడు గారు, మీ వంటివారి చేతుల్లో పడడం ఆయన అదృష్టం !!"

"ఏనండీ బావగారూ, లేచివస్తారేమిటి ? వెళ్ళిపోదాం !" మా బావమరిది అడుగుతున్నాడు

"అమ్మమ్మ ! అప్పుడే వద్దు. రేపొద్దుటిదాకా వుండనీండి ! వేసిన పట్టీలు వదులు కాకూడదు. ఇక్కణ్ణుంచి కదిలితే ఇచ్చిన ఆరుకు పనిచేయదు !" భట్టుమూర్తి అభ్యంతరం తెలిపాడు.

"అట్లా అయితే ఇక్కడే వుండనీండి !" మా ఆవిడ అన్నది.

"బడికెళ్ళొద్దూ ?" అన్నాను నేను బెంగగా


"బడీ లేదు, బండలూ లేదు. సెలవుచీటీ పంపించేసి, హాయిగా రెస్టు పుచ్చుకోండి రెండ్రోజులు !" మా ఆవిడ తన నిర్ణయం ప్రకటించేసింది.


"మీరొచ్చింతర్వాతే వెళ్ళతాంలే బాబూ ! ఇంగా రేం లేదు !" మా అత్తగారన్నది.

అందరూ వెళ్ళడానికి బయల్దేరారు. డాక్టరు గారు వాళ్ళతో రెండడుగులు వేసి, "ఏమండీ ! కావర్స్ ఏవన్నా వున్నాయా ?" అంటూ మా మామగార్ని అడిగాడు. మా మామగారికి అర్థం కాలేదు. "అంటే ?" అన్నాడు నొసలు చిట్లించి.

"బిల్లు తర్వాత ఇస్తాను. ముందు కొంత అడ్వాన్సుగా... !"

"మా అల్లుడుగార్ని లేచి తిరగనీండి, ఆయనే ఇస్తాడు. అయినా మీరు వాళ్ళ ఇంటి డాక్టరట గదా ! మీక్కూడా అంత తొందరైతే ఎట్లాగండీ? అయినా మీరు చేసేది అల్లోపతీ వైద్యమా ఏమన్నానా ? – నాటువైద్యమేగా ! ఆకులూ, వేళ్ళూ నూరతారు. కాసిని పొడర్లు నీళ్ళలో కలుపుతారు. తగ్గితే మీ మహిమ అంటారు. తగ్గకపోతే మా ఖర్మ అంటారు. అయినా డాక్టరూ! మీరు చేసేది ఏం వైద్యమో స్పష్టంగా చెప్పండి. అల్లోపతీనా ? హోమియోపతీనా? ఆయుర్వేదమా? అన్నీ కలిసిన లకోటా వైద్యమా? ఏమిటో చెప్పండి మాకు ! అసలు మా అల్లుడుగారి లాంటివాళ్ళు మీ







ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా!
Bournvita
Bournvita
తాగండిక బోర్న్‌విటా.
మీ కుటుంబంలోని వారికి క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా యివ్వండి. దానిలోని రుచి అంటే వాళ్ళందరికీ మహా యిష్టం. బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల కోకో, మాల్ట్, పాలు, పంచదార సమృద్ధిగా వున్నాయి. దీన్ని తయారుచేసింది, 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య పానీయాలు తయారు చేయడంలో ప్రత్యేకత గణించిన క్యాడ్‌బరీవారు.
Cadbury's
Bournvita
The tastier food drink
Cadbury's
Bournvita
Money Saving Refill Pack
500
డబ్బు ఆదాచెయ్యండి...
అందరూ కోరుకునే
రీఫిల్ ప్యాక్ తెచ్చుకోండి!
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా
దీన్లోని మంచిదనం పెరుగుతుంది మీపైనిక.

OBM/7539/TL

దగ్గర వైద్యం చేయించుకోవడమే మీకు గొప్ప. ఇహ డబ్బు అంటారా ? వాళ్ళకు ఇవ్వకా తప్పదు, మీకు పుచ్చుకోకా తప్పదు. కొంచెం ముందూ వెనకా, అంతే !''

ఆయన తన భార్యనూ, కూతుళ్ళనూ, కొడుకునూ వెంటబెట్టుకొని వెళ్ళిపోయాడు డాక్టరుగారికి మరో మాట మాట్లాడే అవకాశం ఇవ్వకుండా.

మా మామగారి మాటలు విని భట్టుమూర్తి గారి మొహం నల్లగా మాడిపోయింది తనే తప్పు చేసినట్టు తలవంచుకుని నా వైపైనా చూడకుండా ఇంట్లోకి వెళ్ళిపోయాడు. నేనే పిలిచాను "భట్టు మూర్తిగారూ !''

ఆయన తలఎత్తాడు. ఏవిటన్నట్టుగావున్నాయి ఆయన చూపులు.

"ఎంత కావాలి మీకు ?''

ఆయన నవ్వాడు. ఎంతియ్యగలవయ్యా నువ్వు? ఆర్చేవాడివా, తీర్చేవాడివా అన్నట్టున్న నవ్వు అది

"ఓ లక్ష కావాలి !''

"లక్ష రూపాయలా ?!'' ఆశ్చర్యపోయాను.

"లేకపోతే ఎంత కావాలేమిటి పంతులుగారూ ! మీకు తోచినంత మీరిస్తారు. నాకు అదృష్టము న్నంత నాకు వస్తుంది. నా వృత్తికి, ఫిక్సెడ్ రూల్స్ అంటూ ఏమున్నాయి ? మా తాతగారు ఆయుర్వేదంలో భిషగ్రత్న. అపర ధన్వంతరి అవతారం. చచ్చిపోయేవాడికి ఆవకాయా, గోంగూరా పెట్టి మందిచ్చి బ్రతికించి పంపేవాడు ఇంటికి! లంకంత ఇల్లు కట్టాడు. యాభై ఎకరాల మాగాణీ సంపాయించాడు మా నాన్నగారు హోమియోపతీలో ఈ ఆరేడు జిల్లాల్లో అందెవేసిన చేయి అయితే ఏం ? యాభై ఎకరాలూ హారతి కర్పూరం అయి పోయాయి. ఇహ నేను మిగిలాను. ఏ వైద్యం కావాలంటే ఆ వైద్యం చేస్తాను. సంధిలో వున్న వాడ్ని బతికిస్తాను. క్షణం తీరికలేదు. ఇసకేస్తే రాలనంతమంది పేషెంట్లు. సంపాదనంటారా, ఆ దేవుడిచ్చినంత !!''

భట్టుమూర్తి అట్లా మాట్లాడుతుండగానే, కొద్ది నిమిషాల క్రితం తండ్రితో కలసి బయటకి వెళ్ళిపోయిన నా భార్య ఆపసోపాలు పడుతూ వెనక్కు తిరిగివచ్చి "ఏమండీ ! కూరలు కొనకుండానే జరిగి పోయింది కదూ ఈ యాక్సిడెంటు ! ఆ కూరల డబ్బులేమైనయ్ మరీ ?'' అనడిగింది.

"ఎక్కడో పడిపోయి వుంటాయ్!'' నింపాదిగా అన్నాను.

"అయ్యో! అయ్యో! పదిరూపాయలిచ్చి పంపించాను మనిషికి ! ఎంత యాక్సిడెంటు అయితే మటుకు, డబ్బులు పడిపోతే చూసుకోవద్దుటండీ— ఆ పదిరూపాయలూ మీ దగ్గరున్నాయేమో, వెళ్తా వెళ్తా కూరలన్నా కొనుక్కు వెళ్లొచ్చు అనుకుని, అమ్మనూ నాన్ననూ వీధిలో నిలబెట్టి మళ్ళీ వెనక్కు తిరిగొచ్చాను, పిచ్చిమొహం నాన్ని !''

నా వేపు తిరస్కారమూ, జాలీ కలిసిన చూపు చూసి వెళ్ళిపోయింది

ఆమె నాతో మాట్లాడుతూ వుండగానే, డాక్టరు భట్టుమూర్తి వరండామీదకు వెళ్ళిపోయాడు.

రోరింగ్ ప్రాక్టీస్

ఒక్కక్షణం నిశ్శబ్దం. అంతలో ఎవరో రావడం, వాళ్ళతో ఆయన పిచ్చాపాటీ కబుర్లు వాళ్ళు వెళ్ళి పోయారు. మళ్ళీ నిశ్శబ్దం. లోపల్నుంచి ఆయన భార్య రాజ్యం రాబోతుంది బయటకు. ఆవిడ గడప ఇవతలకు కాలువేయబోయేటంతలో, భట్టుమూర్తికి వీధిలో ఎవరో కనబడతారు. రమ్మంటు వాళ్ళను కేకవేస్తాడు. వాళ్ళతో తన రోరింగ్ ప్రాక్టీస్ గురించి కబుర్లు మొదలుపెడతాడు.

"చచ్చిపోతున్నానయ్యా బాబూ ! లోపల గదులన్నీ ఇవ్వాళే ఖాళీ అయ్యాయి. ఇంకా ఓ పేషెంటు వుండనేవున్నాడు డిస్‌ఛార్జి చేస్తానన్నా వెళ్ళనంటాడు. "డాక్టరుగారూ ! పూర్తిగా నయమయ్యేదాకా ఇక్కడే వుండనీండి నన్ను !'' అంటూ ఒకటే రిక్వెస్టు "కాదయ్యా బాబూ, అవతల క్యూలో నుంచున్నారు పేషెంట్లు ! వాళ్ళకు గదులు కావాలీ, ఖాళీచేసేయ్ ! నీ ప్రాణానికి ఏం ముప్పులేదూ !'' అన్నా వినడే !!''

ఈ మాటలు విని విని, అవతల మనిషి "వస్తానండీ !'' అంటూ వెళ్ళిపోబోయాడు

"పాత బాకీ ఏదో వున్నట్టుందీ ?'' అనబోయాడు డాక్టరుగారు

"ఈసారి వచ్చినప్పుడు లెండి !'' అతను విసురుగా వెళ్ళిపోయాడు.

అతను అటు వెళ్ళీవెళ్ళగానే ఇటు రాజ్యం వరండామీదకు దూకుడుగా వచ్చింది. "అవతల ఆ పెద్దమనిషి పడుకుని అంతా వింటూనేవున్నాడు. ఎందుకా అబద్ధాలూ ?'' అన్నది విసుగ్గా.

డాక్టరు భట్టుమూర్తి తన భార్యవేపు ఆశ్చర్యంగా చూశాడు. "ఈ అబద్ధాలే లేకపోతే, ఇక్కడికి వచ్చే ఆ ఒకళ్ళిద్దరు కూడా రారు రాజ్యం !! ఇదంతా ఎడ్వర్‌టైజ్‌మెంట్ల యుగం!! అబద్ధాల యుగం !! మసిబూసి మారేడుకాయ చేస్తేనే బ్రతకగలం ! నాకు ఇంకా ఆ విద్య సరిగా వంటపట్టకనే ఈ తిప్పలు !! కడుపు నిండినవాడినే అందరూ విందుకు పిలుస్తారు అట్లాగే రోరింగ్ ప్రాక్టీసు వున్నవాడి దగ్గరకే అందరూ వెళతారు గోళ్ళు గిల్లుకుంటూ కూచునేవాడి దగ్గర కెవరూ రారు. కూచుని కూచుని నాలాంటివాడికి విసుగెత్తి పోతుంది. నేర్చుకున్నది మర్చిపోవడం అవుతుంది. జీవితంమీద విరక్తి పుడుతుంది అట్లా జరక్కుండా వుండటానికేనే రాజ్యం ! — నన్ను నేను మోసపుచ్చు కుంటూ, జనాన్ని ఆకర్షించటానికి ప్రయత్నం చేస్తున్నాను. చెప్పు. ఇది తప్పంటావా ?''

"తప్పంటావా ?'' అన్న మాటను ఆయన గొంతు స్పష్టంగా పలకలేకపోయింది. ఆయన ప్రశ్నకు ఆయన భార్య సమాధానం చెప్పలేక పోయింది "మీరూ, మీ వ్యాఖ్యానాలూ నాకెప్పుడు అర్థమైనాయి గనుక !'' అనుకుంటూ లోపలకు వెళ్ళిపోయింది.

ఆయన పలుకులు విన్నతర్వాత, ఆయనమీద అంతవరకూ నాకు వున్న తక్కువ భావం తగ్గిపో యింది. జీవన పద్మవ్యూహంలో చిక్కుకుని బ్రతుకు తెరువు కోసం పోట్లాడుతున్న అభిమన్యుడుగా ఆయన నాకు కనిపించాడు.

ఆయనను దగ్గరకు పిలిచి నా గౌరవాన్ని ప్రకటిద్దామనుకునేటంతలో, గోలుగోలున ఏడుస్తూ ఆయన ఇంటిముందు ఓ కుటుంబం రిక్షాలోనుండి దిగింది. కళ్ళు అరమూతలుగా మూసుకుపోతున్న ఓ పదేళ్ళ కుర్రవాణ్ణి చేతుల్లో మోసుకుంటూ ఓ మధ్యవయసు తండ్రి వరండాలోకి వచ్చాడు ఆయన వెనకనే ఆయన భార్య ఓ మధ్యతరగతి ఇల్లాలు కళ్ళనీళ్ళలో, స్పష్టంగా వివిపించని పదజాలం పలకుతూ, అక్కడికి వచ్చింది.

పిల్లవాడి తండ్రి జేబులోనుండి ఓ వంద రూపాయల నోటు తీసి అక్కడ పెట్టాడు. రెండు చేతులూ జోడించాడు "డాక్టరుగారూ ! ప్రొద్దుటి నుంచీ మా కుర్రవాడు మన లోకంలో లేడు మన చూపు కాదు, మన వాలకం కాదు ఎట్లా అయినా కాపాడండి ఎంతైనా తీసుకోండి మా కుర్రవాణ్ణి మాకు దక్కించండి !'' ఆ మధ్యతరగతి ఇల్లాలు అంటున్నది — "అటు మూడు తరాలకూ ఇటు మూడు తరాలకూ మాకు వీడొక్కడే డాక్టరుగారూ! ఎంత ఫీజయినా పర్వాలేదు నా చేతిన గాజులున్నాయి మెళ్ళో గొలుసుంది ఎంత మంచి మందు వేయ టానికి వీలుంటే అంత మంచి మందు వేయండి నా బాబును నాకు ఇవ్వండి !''

డాక్టర్ భట్టుమూర్తి ఆ కుర్రవాణ్ణి పరీక్షిం చాడు. గుండె, నాడి, నాలుక, కళ్ళు అన్నీ చూశాడు. ఎదురుగా స్టూలుమీద వుంచిన వంద రూపాయలు నోటుకేసి ఒకసారీ, ఆ పిల్లవాడి తల్లికేసి ఒకసారీ చూచాడు.

"ఏమండీ ! మీ అబ్బాయిని తక్షణం మీరు ఆస్పత్రిలో చేర్పించండి. ఆపరేషన్ ఇమ్మీడియెట్‌గా చేయించాలి. తీసుకుపొండమ్మా తీసుకుపోండి! తక్షణం తీసుకుపోండి. మీ డబ్బులు నాకొద్దు. మీ నగలు నాకొద్దు. మీ అబ్బాయి బ్రతకడం నాకు కావాలి. మీ అబ్బాయిని నేను బ్రతికించలేను. నా శక్తి అందుకు చాలదు. నా ప్రాక్టీసు అంత లేదు నా దగ్గర మందు లందుకు లేవు వెళ్ళండమ్మా వెళ్ళండి ! ఆలస్యం చేయకండి. రిక్షాలో కాదు, ఆటోలో తీసుకుపోండి !''

వాళ్ళు వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళిం తర్వాత ఆయన భార్య లోపల్నుంచి వచ్చింది.

"నిజం చెప్పి తప్పు చేశానంటావా రాజ్యం ?'' అని అడిగాడాయన. "అబద్ధం చెప్పి ఆ డబ్బు తీసుకుంటే, ఆ కుర్రవాణ్ణి ఇక్కడే అట్టిపెట్టేస్తే, అతగాడు బ్రతకడు రాజ్యం! అది మహాపాపంకాదూ!''

ఆయన భార్య ఆయనవేపు నిశ్చలంగా చూసింది. "తప్పేం లేదండీ ! మీరు మంచిపనే చేశారు. ఆ కుర్రవాడు బ్రతికితే ఆ పుణ్యం చాలదూ?'' అంటూ లోపలకు వెళ్ళిపోయింది. నేను మెల్లగాలేచి ఆయన దగ్గరకు నడిచివచ్చి, నా దగ్గరవున్న డబ్బును ఆయన చేతిలోపెట్టి ఆయన గుప్పిట మూశాను. "మీ ప్రాక్టీస్ గురించి నేను చెప్తానందరికీ !! ఇందుకు నేనే ప్రత్యక్ష సాక్షిని !!'' అన్నాను. ఆ మాటలంటున్నప్పుడు నాకు నాకే ఎంతో తృప్తి అనిపించింది. ఒక మంచిపని చెయ్యబోతున్నానన్న తృప్తి అది !! ఇహనుండి ఆ దారంటనే నేను వెళతాను రహదారి వుండగా చుట్టుదారి ఎందుకూ ? ★


రిజల్ట్స్
అరె....నీ ఎడంవైపు చెవి ఏదిరా!!
పరీక్ష తప్పితే చెవి తెగ్గోసుకుంటానని పందెం కాసేను గదా!
చదువు రానివాడివని దిగులు చెందకు.....
వీడి వాలకం చూస్తుంటే ఈసారి పరీక్ష కూడా......
రిజల్ట్సు ఏమైందిరా!
పాసయితే తిరుపతి పంపిస్తానన్నావుగా.... ఆ చార్జీ డబ్బు తీస్తే పరీక్ష ఫీజు కట్టాను!
ఈసారి క్లాసొస్తుందిరా కవీ?
లాసు లేకుండా పాసయితే క్లాసొచ్చినట్లే!!
అమ్మాయి స్పీడు చూస్తుంటే పాసయ్యినట్లుగానే ఉందండోయ్!
నాతోపాటు ఆశా, రత్న, విజయ, రూప, రమ.. అందరూ తప్పేరోచ్...

తార — శ్రీమతి కామ్రేడ్

సీరియల్

(గత సంచిక తరువాయి)

కాలచక్రం తిరుగుతూనే ఉంటుంది! కాలం ఎవరికోసమూ ఆగదు! దాని కర్తవ్యం అది నెరవేరుస్తూనే ఉంటుంది! చీకటి వెంబడి వెలుగు, వెలుగు వెంబడి చీకటి అనే నిత్య సత్యాన్ని ఎప్పటి కప్పుడు చాటిచెప్తూనే ఉంటుంది!

ఆనాటికి వెంకటరత్నం చచ్చిపోయి రెండు సంవత్సరాలయింది!

ఏ రోజు కారోజు అతని జ్ఞాపకాల్ని సమాధి చేయటానికి ప్రయత్నిస్తూనే ఉంటుంది తార. కాని, ప్రతిసారీ ఓడిపోతూనే ఉంటుంది.

ఏదైతే వద్దు అనుకుంటామో అదే విశ్వరూపమై ఎదుట సాక్షాత్కరించినట్లుగా - మరచిపోవాలని ప్రయత్నించినకొద్దీ అతని జ్ఞాపకాలు మరింతగా ఆమెని పిచ్చిదాన్ని చేస్తుంటాయి.

ఆ రోజు పిల్లలతో తండ్రి ఫొటోకు పూజ చేయించింది తార. అతని కిష్టమయిన పదార్థాలు వండి పేదలను పిల్చి పంచిపెట్టింది.

వెంకటరత్నం చచ్చిపోయాక తార బయటకు రావటం దాదాపు పూర్తిగా మానేసిందనే చెప్పకో వచ్చు!

'ఒక వారం రోజులుండి వచ్చేద్దువుగాని రమ్మం'ది, జయమ్మ.

ఊహూఁ — వెళ్ళలేదు!

రామారావూ, అతని భార్యా వచ్చారు. వాళ్ళతో వెళ్ళటానికీ ఇష్టపడలేదు.

సత్యవతి వచ్చింది. "దమయంతికి పెళ్ళి కుదిరింది" అని చెప్పి "కొడుకు పోయినా కోడలే కొడుకు అనుకుంటాము నీవూ, నా కొడుకు బిడ్డలూ నా యింట్లోనే ఉండాలి" అంది.

సత్యవతి ఎన్ని చెప్పినా మాట్లాడకుండా, మౌనంగా కన్నీరు కారుస్తూ అలాగే కూర్చుంది తార. పోనీ పెళ్ళికయినా రమ్మంది.

వెళ్ళలేదు తార.

పెళ్ళి అయ్యాక క్రొత్త దంపతులు వచ్చినపుడు రెండు రోజులుంచుకుని క్రొత్త బట్టలు పెట్టి పంపించింది.

* * *

చంద్రం ధైర్యంచేసి ఒక స్నేహితునితో కలిసి కంట్రాక్టులు ప్రారంభించాడు. చిన్నదిగానే ప్రారంభించిన 'పని' రెండేళ్ళు తిరిగేసరికి అన్నిచోట్లా మంచి గుర్తింపు తెచ్చుకునేంతగా అభివృద్ధి అయింది.

ఇపుడు 'మోడరన్ బిల్డింగ్ కన్‌స్ట్రక్టర్సు'గా చంద్రానికి ఆ ఊరిలోనేకాక ఆ రాష్ట్రమంతా కూడా మంచి పేరుంది!

ఇంటిని అనేక మార్పులు చేసి చక్కని డిజైనులో చూడగానే ఇట్టే ఆకర్షించే విధంగా మార్పించాడు! ఇంటిముందు చక్కని తోటను వేయించాడు! ఆ ఇంటి ముందరనించి వెళ్తున్న వారెవరైనాసరే ఆ ఇల్లు చూసి ఒక్కక్షణం 'అబ్బ! ఎంత బాగుంది! ఈ ఇంట్లో ఉండేవాళ్ళు ఎంత అదృష్టవంతులో!' అని అనుకోకపోరు!

రామ్మోహన్ ఎమ్మెస్సీ చదువుతూండగా చంద్రం బిజినెస్ మూడుపువ్వులూ, ఆరుకాయలుగా వృద్ధి చెందుతున్నాది! అపుడే రామ్మోహన్‌ని మెడిసిన్‌లో చేర్పించాడు.

"ఇదేమిట్రా! నువ్వు సంపాదించటమూ, నేను చదువుకోటమూ — నాకేం నచ్చలేదురా!" అని మొహమాట పడుతూన్న రామ్మోహన్‌ని మందలించాడు.

"ఛ! అదేమిట్రా! అలాగ ఆలోచిస్తావు! నువ్వు ఒకటీ, నేను ఒకటీనా! నీకు చదువుమీద ఇంట్రెస్టు ఉంది! నువ్వు చదువుకో! నాకు బిజినెస్ మీద ఇంట్రెస్టు! అంతేగానీ మనలో మనకు ఈ తేడాలేమిట్రా!"

మోహన్ మెడిసన్ కోర్సులో చేరాడు.

చంద్రం పట్టుదలగా, దీక్షగా, కష్టపడి సంఘంలో ఒక చక్కని స్థానాన్ని సంపాదించుకున్నాడు. అంత చిన్న వయస్సులో, ఎవరూ సంపాదించుకోలేనంత పరువూ, ప్రతిష్ఠలతోపాటు డబ్బు కూడా పుష్కలంగా సంపాదిస్తున్నాడు. వీటితోపాటు సమాజంలో ఒక స్థాయినీ, మంచితనాన్నీ కూడా పెంచుకున్నాడు! అతను ఈ స్థానాన్ని చేరుకోవటానికి జయమ్మ, ప్రసాదు, రామ్మోహన్, తార, రాఘవయ్యగారు — ఎంతమంది కారకులైనాగానీ ముఖ్యంగా అతడి పట్టుదల, దీక్ష కలిసి అతడ్ని రాష్ట్రంలోని ఒక ఉన్నత స్థాయిలో నిలబెట్టాయి!

'కృషితో నాస్తి దుర్భిక్షమ్!' అన్నట్లు అత్యంత శ్రద్ధతో అతడు పరిశ్రమించిన దానికి సరితమే — అతని ఈ ఘన విజయం!

ముఖ్యంగా అతడు సాధించిన మరో గొప్పపని - నాగరత్నమ్మను కంట్రోలు చేయడం! ఎవరికీ - చివరకు తాళిగట్టిన భర్తకు కూడా భయపడని నాగరత్నమ్మకు చంద్రమంటే హడల్!

స్వప్న, రేణు అతనికి రెండు కళ్ళు! అతనికి సామాన్యంగా తీరిక అనేదే ఉండదు. ఎపుడయినా కాస్త సమయం చిక్కిందంటే అపుడు పూర్తిగా పిల్లలతోనే గడుపుతాడు!

రాఘవయ్యగారి ఆరోగ్యం కూడా చాలా మెరుగు అనిపిస్తోందిపుడు!

ప్రతి కష్టాన్ని డబ్బు తీర్చలేకపోవచ్చుకాని, చాలా సమస్యల్ని డబ్బుతో పరిష్కరించుకోవచ్చు!

ఒకప్పుడు అతిహీనమయిన స్థితికి దిగజారిపోయిన రాఘవయ్యగారి కుటుంబ పరిస్థితుల ఇప్పటికి మళ్ళీ ఒక దారిన పడ్డాయి!

కష్టకాలంలో ఉన్నపుడు కనిపిస్తే ఎక్కడ గోంగూర అడుగుతారో అని భయపడి తప్పించుకు తిరిగిన బంధువులందరకూ, చివరకు పెద్దకొడుక్కూ కూడా ఇపుడిపుడే మళ్ళీ రాఘవయ్యగారు చాలా దగ్గర బంధువుగా గుర్తొస్తున్నారు! ముఖ్యంగా ఆడపిల్లలున్న తండ్రులకు మరీ ఎక్కువగా ఆప్తుడయిపోతున్నారు!

మరి! చాకుల్లాంటి ఇద్దరు కొడుకు లున్నారయ్యో!

రాఘవయ్యగారికి అంత జబ్బుచేసి మంచంలోంచి లేవలేని పరిస్థితుల్లో ఉండగా కూడా — కనీసం వచ్చి పలకరించటానిక్కూడా సమయంలేని రామారావుకు ఇపుడు వారం వారం రావటానికి వీలవుతోంది!

"మనుషుల మనస్తత్వాలు ఇంత విచిత్రంగా కూడా ఉంటాయి కాబోలు!" అనుకుని నవ్వేసి ఊరుకుంది తార. కాని, చంద్రం ఆ విషయాన్ని అంత తేలిగ్గా వదల్లేదు. ఒక ఆదివారంనాడు ఉదయం బండికే భార్యనూ, కొడుకునూ తీసుకొని వాకిట్లోకి వచ్చిన రామారావుని ఖచ్చితంగా నిలదీసి మరీ అడిగేసాడు చంద్రం!

జరిగిన కథ—23 కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులలో ఒకడుగా పేరు తెచ్చుకుంటాడు వెంకటరత్నం. ఎవరెన్ని విధాల నచ్చజెప్పినా వినక వెంకటరత్నాన్నే పెళ్ళి చేసుకుంటుంది తార. ప్రకాశం మంత్రివర్గం ఏర్పాటయిన తరువాత కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. తత్ఫలితంగా వెంకట్‌ను పట్టుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తుంటుంది పోలీసుశాఖ. డి. యస్. పి. పళనియప్పన్ పేరు వింటేనే అందరూ వణికిపోతున్నారు. వెంకట్ జ్వరంతో మంచాన పడతాడు. డాక్టర్ రాఘవయ్యగారి మూలంగా కోలుకొంటాడు. మళ్లీ తన కార్యకలాపాలు కొనసాగించాలని నిర్ణయించుకొంటాడు. యింటి నించి పారిపోయి మారువేషంలో తిరుగుతున్న వెంకట్‌ని వెంబడించి, పసిగట్టి చాటుగా తుపాకీతో కాల్చిచంపిన డి. యస్. పి. పళనియప్పన్‌ని విప్లవకారులు నరికేస్తారు. తార పిల్లలతో పుట్టింటికి వచ్చేస్తుంది.

'పెద్దవాడు అని చూడకుండా అలా, మాట్లాడుతూంటే తండ్రి మందలించలేదట!' చంద్రం ముందర నోరెత్తే ధైర్యం లేక అతడు బయటకు వెళ్ళిపోయాక ఇంట్లో అందర్నీ నానా మాటలూ అని, పెద్ద గొడవచేసి రుస రుసలాడుతూ వెళ్ళిపోయింది కోడలు!

చంద్రం ఇంట్లో వాళ్ళతోనేకాదు, బయట బిజినెస్‌లో కూడా అంతే ఖచ్చితంగా ఉండేవాడు!

చంద్రం స్నేహితుని అన్న ఒకడు ఇంజనీరింగు చదివి, ఉద్యోగం లేక ఖాళీగా ఉన్న సమయంలో చంద్రం తనదగ్గర ఇంజనీరుగా పెట్టుకున్నాడు. అతడుకూడా చంద్రంమీద ప్రేమతో, కష్టకాలంలో వారి చూపాడనే విశ్వాసంతో ఎంతో నమ్మకంగా, చురుగ్గా పని చేసేవాడు!

చంద్రం కేవలం పెట్టుబడిదారే కాకుండా చక్కని 'టేస్టు' ఉన్నవాడుకూడానూ. అందువల్ల ఏ డిజైను వేసినా చంద్రం ఆలోచన లేకుండా దానికి ఒక చక్కని రూపం ఏర్పడేది కాదు! అందువల్లనే ఆ ఇంజనీరు కూడా చంద్రం మాటను మీరేవాడు కాదు!

చంద్రం ఒక స్థిరత్వం సంపాదించుకున్నాక హైదరాబాదులో ఒక సినిమా థియేటర్ని స్వంతంగా నిర్మించాలని పథకం వేసాడు. రాత్రింబగళ్ళూ ఏక దీక్షతో ఒక చక్కని అధునాతన రీతిలో ఇంతవరకూ ఇండియాలోనే లేని విధంగా ఒక 'డిజైను' తయారు చేసాడు. దానిని ఇంజనీరుకు చూపించాడు. అతనికి కూడా ఎంతగానో నచ్చింది. ఇద్దరూ కలిసి దానికి మరికొన్ని మెరుగులు దిద్దారు. ప్రభుత్వం శాంక్షన్ చేసిన వెంటనే పని ఆరంభించాలి అనుకున్నాడు చంద్రం. దానిని ఎంత త్వరగా కట్టించాలో, ఎంత జాగ్రత్త తీసుకోవాలో, ఎంత పొదుపుగా వాడాలో — అన్నీ నిర్ణయించుకున్నాడు.

ప్రొజెక్టరు మొదలయిన పరికరాలకు కూడా ఆర్డరిచ్చాడు! ఫర్నిచరు చేయించటానికి నిపుణులయిన పనివాళ్ళను రప్పించాలని అనుకున్నాడు! అతనికి బయట తిరుగుతున్నా, ఇంటిలోపల ఉన్నా, ఏ పని చేస్తున్నా — బుర్రలో ఒకప్రక్క థియేటరు నిర్మాణం తాలూకూ ఆలోచన్లు తిరుగాడుతూనే ఉండేవి!

'ఇంక రెండు మూడు రోజుల్లో శాంక్షన్ కాగితాలు వస్తాయి, మంచి రోజు చూసి పని ప్రారంభించటమే తరువాయి' అని కలలు కంటూన్న సమయంలో చంద్రం అనుకోని ఎదురుదెబ్బకు గురి అయ్యాడు.

ఏమాత్రం అనుమానం అనేది లేకుండా ఎంతో నిశ్చింతగా ఉన్న సమయంలో, పెద్ద రోకలిబండను తీసుకొచ్చి మాడుమీద బలంగా కొట్టినట్టుగా దిమ్మెరపోయాడు చంద్రం!

ఎంతో నమ్మకంగా ఉంటూన్న ఆ ఇంజనీరు ఇంకెవడో 'చంద్రంకన్నా ఎక్కువ డబ్బిస్తాను, మంచి ప్లాను గీసి ఇవ్వు' అన్నాడట! ఆ డబ్బు కోసం గడ్డి తిని చంద్రం ఎంతో కష్టపడి గీసుకున్న ప్లాను కాస్తా అతని కిచ్చేసాడు. గప్‌చుప్‌గా ఆ ప్లాను తీసుకుని అతడు ఎవరో మంత్రిని పట్టుకుని వాడి కాళ్ళావేళ్ళాపడి ఎలాగయితేనేమి మొత్తంమీద శాంక్షన్ చేయించుకోవటమూ, నిర్మాణ కార్యక్రమాలు ఆరంభించటమూ కూడా జరిగింది!

అపుడు తెలిసింది చంద్రానికి!

ఇంజనీరుని పిలిచి వెంటనే అడిగేసాడు 'దొడ్డు దోవలు తెలిసినవాడే దొంగతనాలు చేయగలడు' అన్నట్లుగా తడుముకోకుండా సమాధానం చెప్పాడతను.

''అంతకంటె మంచిప్లాను మనం తయారు చేసుకోవచ్చు చంద్రం! ఆ ప్లాను వల్ల కొన్ని కష్టాలున్నాయి!' అన్నాడు

అంతే!

ఇహ ఆ తర్వాత చంద్రం ఆ ఇంజనీరుని మరేమీ అడగలేదు నవ్వుతూనే మాట్లాడుతున్నాడు! కానీ— ఏ పర్కు తీసుకున్నా మరెవరో ఇంజనీరుని నియమిస్తున్నాడు. తేలు కుట్టిన దొంగలాగా అతడూ ఏమీ అడగలేకపోతున్నాడు. ఏ చిన్నపనీ అప్పగించడు! ఒక్కరూపాయ డబ్బులూ ఇవ్వడు! మాట్లాడటం మానడు! పరుషంగా ఏమీ అనడు! అతను చెప్పుకునే కష్టాలూ, నష్టాలూ అన్నీ ఆకాశమంత విశాల హృదయంతో ఓపిగ్గా వింటాడు!

అంతే!

ఆ సంబంధం అంతవరకే!

''పోనీలే, పాపం! ఏదో తెలియక చేసాడు! అతన్ని క్షమించి అతనికి మళ్ళీ ఏదో ఒక దారి చూపించు'' అంటూ నచ్చచెప్పబోతుంది తార.

''లేదక్కా! ఈ విషయంలో మాత్రం నన్ను క్షమించు అతడ్ని మళ్ళీ చేర్చుకోవటం అనే ప్రసక్తే లేదు అతడు చేసిన తప్పు తెలుసుకోవాలి! మళ్ళీ ఎప్పుడూ ఇలాటి తప్పుడు పనులు చేయకూడదు! అతడ్ని అలాగే — దూరంగా ఉంచాలి! ముల్లుని ముల్లుతోనే తీయాలక్కా! 'మంచితనానికయినా ఒక హద్దు అనేది ఉండాలి!' అనేవారు బావ ఆయన మాటను నేనెప్పుడూ మరిచిపోను! మన మంచితనం అవతలి వాళ్ళకు అసమర్ధతగా కన్పించకూడదు! ప్లీజ్ అక్కా! ఈ విషయంలో మాత్రం నువ్వు నన్నేమీ అనవద్దు. వీడ్ని చూసి మరో పదిమంది బుద్ధన్నా తెచ్చుకుంటారు!''

చంద్రం అనటమే కాకుండా నిజంగానే — తార కాదు సరికదా రాఘవయ్యగారు మందలించినా నవ్వేసి వెళ్ళిపోయే వాడేగానీ — తన నిర్ణయాన్ని మార్చుకోలేదు!

అలాటి ఖచ్చితమైన నిర్ణయాలతో, ఒక చక్కని క్రమశిక్షణలో, ఒక లక్ష్యమంటూ



ఏర్పరచుకుని కొన్ని ఆశయాలతో, జీవితంమీది నమ్మకంతో, ఉత్సాహంతో పరుగులు తీస్తూన్న చంద్రం పర్యవేక్షణలో తారలో నిద్రపోతూన్న అతి సున్నితమైన భావాలు మేల్కొని మంచి తోటమాలి చేతిలో సుగంధ పరిమళాలను వెదజల్లుతూ ఏపుగా ప్రాకుతూన్న సన్నజాజి తీగెల్లా పెరిగి పెద్దవౌతున్నాయి!

* * *

వెంకటరత్నం చచ్చిపోయిన తర్వాత ఒక సంవత్సరంపాటు వెంకట్రామయ్యగారు పది రోజులకోసారి తప్పకుండా వచ్చి కోడల్నీ, పిల్లల్నీ చూసి పోతుండేవారు. వచ్చినపుడల్లా పిల్లలకు పండ్లు, బిస్కట్లు తెచ్చేవారు. అపుడపుడూ తార చేతిలో "అవసరాలకు ఉంచుకోమ్మా" అంటూ కొంత డబ్బు ఉంచేవారు. తరచూ బియ్యం కూడా పంపుతూండేవారు.

అలాటి ఆయన క్రమంగా నెలకోసారి, రెండు మూడునెలలకోసారి వస్తూండటం ప్రారంభించారు! ఇంక ఇపుడు ఆయన రావటమూ లేదు! డబ్బు పంపటమూ లేదు! బియ్యమూ రావటం లేదు!

'ఎందువల్ల?' అని తార ఆలోచించలేదు! ఆలోచించే అవసరం తారకు కలగలేదు! ఆమెకు ఎలాటి ఇబ్బందీ లేకుండా చంద్రం అతి జాగ్రత్తగా చూసుకుంటూనే ఉంటాడు! అయినా తార ఆలోచనలు అపుడపుడూ గాడి తప్పుతూనే ఉండేవి!

"ఇలాగ ఎన్నాళ్ళు! ఇంకొకరిపై ఆధారపడి ఎన్నాళ్ళు బ్రతకాలి! ఈ పిల్లలు ఏనాటికి పెద్దవారవుతారు! పైగా ఇద్దరూ ఆడపిల్లలే! వాళ్ళకు చదువులూ, పెళ్ళిళ్ళూ — అమ్మయ్యో! ఇపుడు తమ్ముళ్ళు ప్రేమగానే ఉంటున్నా, ఎపుడూ ఇలాగే ఉంటారనే గ్యారంటీ ఏముంటుంది! అయినా ఉండాల్సిన అవసరం మాత్రం ఏముంది? వాళ్ళకూ ఒక సంసారం అంటూ ఏర్పడ్డాక మరో సంసారాన్ని భరించటం అంటే మాటలా!

తమ్ముళ్ళు మంచివాళ్ళే కావచ్చు! కాని, రేపు రాబోయే అమ్మాయిలు ఎలాంటి వాళ్ళు వస్తారో! తమ మూలంగా వాళ్ళమధ్య ఎలాంటి కలతలు వస్తాయో, ఏమిటో! అయినా తమ్ముళ్ళ మంచితనాన్ని ఆసరా చేసుకుని మొత్తం బాధ్యతనంతా వాళ్ళ నెత్తిన వేయటం తనకు మాత్రం ఏం మంచిది! మనల్ని ఇంకోళ్ళు అసహ్యించుకుంటున్నారని బాధ పడేకంటే — అసలా అవకాశాన్ని ఇవ్వకుండా ఉండటం ఉత్తమం!"

ఇలాగ ఆలోచించి ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది తార.

వెంకటరత్నం ఎపుడూ అంటుండేవాడు— "మనుషుల్లో మార్పురావాలి అంటే విజ్ఞానం కావాలి! చైతన్యం తెచ్చే విజ్ఞానాన్ని ప్రతిమనిషీ ఆహ్వానించాలి! ఆ అఖండ జ్యోతి నిరంతరం వెలగాలంటే దానికి విజ్ఞానం అనే చమురు పోస్తుండాలి! ఆ పవిత్రమైన కాంతిలో సంఘంలోని కుళ్ళునంతా కడిగివేయాలి! ఆ రోజు రావాలి అంటే ప్రజలలోని నిరక్షరాస్యతను నిర్మూలించాలి!" అనేవాడు. అందుకు అతను 'వయోజన విద్య' అనీ, 'కార్మిక కర్షక అభివృద్ధి సంఘాల'నీ ఏవేవో స్థాపించి రాత్రింబగళ్ళూ వాటికార్యక్రమాల్లో నే పాల్గొనేవాడు. అతని అడుగు జాడలలో నడవాలంటే అది అందరకూ సాధ్యమయ్యే పనికాదు.

ఓహ్! అందరకూ సాధ్యమయ్యేది అయితే 'వెంకట్' అనే వ్యక్తిలో ప్రత్యేకత ఏముంటుందిహ!

ప్రపంచంలో 'చెడు' అనేది లేకుండాపోతే 'మంచి' అంటూ వేలెత్తి చూపే అవకాశమే ఉండదు!

అదొక మహాయజ్ఞం!

దానికి ఎంతో తెగింపుకావాలి! ధైర్యంకావాలి! ఏం జరిగినా తట్టుకుని నిలబడగలిగే మనోనిబ్బరం కావాలి! అంతటి కార్యదీక్షతకు లోనవ్వాలీ అంటే తనకున్న బాదరబందీ నుంచి విముక్తులవ్వాలి!

అది — తారకు జరిగే పనికాదు! అందువల్ల తార ఎంతగానో ఆలోచించి తీసుకున్న నిర్ణయం — ఒక పాఠశాలను స్థాపించాలని!

నేటి బాలలే రేపటి పౌరులు! వాళ్ళే నవ సమాజ నిర్మాతలు! వాళ్ళల్లో విజ్ఞానపు దివ్వెలను వెలిగించగలిగితే — రేపు వాళ్ళు పెద్దవారవుతూన్న కొలదీ ఆ చిరుదివ్వెలే అఖండ జ్యోతులవుతాయి! ఆ విధంగా వెంకటరత్నం ఆశయాల బాటలో కొంతయినా నడవాలని తార ఉవ్విళ్ళూరుతోంది! దానికి కొంత డబ్బు కావాలి! ఆ డబ్బు చంద్రాన్ని అడిగితే ఎంతో ఆనందంగా ఇస్తాడు! కేవలం ఇవ్వటమే కాకుండా ఒక పాఠశాలను నిర్మించి, దానికి ప్రారంభోత్సవం చేసి, అందులో తారను కూర్చోబెట్టే వరకూ అతడు నిద్రపోడు! ఆ విషయం తారకు బాగా తెలుసు!

కానీ, వెంకటరత్నం ఆశయాలమేరకు ఒక పాఠశాలను నిర్మించాలంటే అందుకు ఇతరుల డబ్బుని ఉపయోగించాల్సినంత పేదవాడు కాదు వెంకటరత్నం! అతడి ఆస్థిని ఊరకే ఎందుకు వదలాలి?

తార వెంకటేశ్వర్రావు ద్వారా వెంకట్రామయ్య గారికి కబురు పంపింది.

పైసా పంపలేదు వెంకట్రామయ్యగారు. "ఏం మాట్లాడలేదక్కా! కాసేపు అట్లా మౌనంగా కూర్చుని, తర్వాత లేచి వెళ్ళిపోయారు. కానీ, ఊరిలో అందరూ అనుకుంటున్నదీ, నాకు తెలిసిందీ ఏమిటంటే — ఉన్న పొలం అంతా ముగ్గురికీ సమంగా పంచేసారని విన్నాను" అది విని తార చాలా బాధపడింది. చంద్రం కోప్పడ్డాడు! "వెధవ పొలం! పోతే పోయిందిలే! ఇపుడు అది లేకపోతే వచ్చిన నష్టం ఏమిటి? స్వప్న, రేణుక నా పిల్లలు కారనుకున్నావా? వీడుకూడా ఉత్త వాజమ్మయిపోయి ఎక్కడ విన్నా, నీ బిడ్డల్నీ సరిగ్గా చూడడో అని భయపడుతున్నావా? అర్థం లేని పనులు చేయబోకు!" అని విసుక్కున్నాడు.

"అదికాదురా! అలాగని కాదు! కాని, న్యాయంగా మనకు రావలసినదానిని ఎందుకు వదులు కోవాలి?"

"అదీ! అలాగన్నావు — బాగుంది! వాళ్ళకు తగిన బుద్ధి చెప్పమంటావా — టిట్ ఫర్ టాట్ లాగా చెప్పేస్తాను. మళ్ళీ, తర్వాత — చూసావా, 'నా అత్తనీ మామనీ అంత సిగ్గులేనివాళ్ళగా చేస్తావుటరా' అని నామీద దండయాత్ర చేయ కూడదు."

"నాయనా చంద్రూ! నువ్వు అంతటి ఘటికుడవని నాకు తెల్సు. కానీ — ఈ విషయంలో మాత్రం నువ్వేమీ జోక్యం చేసుకోబోకురా, నీకేమీ తెలియనట్లే నువ్వుండిపో! ఇది నేనూ, వాళ్ళూ పరిష్కరించుకోవలసిన సమస్య! నిన్న మొన్నటి వరకూ 'నాకు ఐదుగురు కూతుళ్ళనుకుంటాను. నా చేతివేళ్ళలాగా నాకున్న బిడ్డల్లో ఎవర్నీ నేను వదులుకోను' అంటూ పెద్ద పెద్ద కబుర్లు దీర్ఘాలు తీస్తూ చెప్పి కల్లబొల్లి ఏడుపులు ఏడ్చిందావిడ! మరి ఆస్థులు పంచుతూంటే ఈ మాటలు గుర్తుకు రాలేదా? అని నేనే అడుగుతాను. లేనిపోయిన తద్దినం నీకెందుకు?" అంది నవ్వుతూనే.

చంద్రం ఆశ్చర్యపోయాడు.

"నిజంగా నువ్వీ మాటలన్నీ అడుగుతావా?" అన్నాడు.

చంద్రం అలా అడుగుతుంటే రాఘవయ్యగారు కూడా పెద్దగా నవ్వేసారు.

"ఇదిగో, చూడక్కా! నువ్వెళ్ళేటపుడు నాకూ చెప్పు. ఎన్ని పనులున్నా కాన్సిల్ చేసుకుని నేనూ వస్తాను. ఎందుకో తెలుసా? నువ్వు అడిగే మాటలు వినటానికి!"

"ఛ! పోరా!"

నవ్వుతూ బయటకు వెళ్ళిపోయాడు.

* * *

ఏడేళ్ళ స్వప్ననూ, అయిదేళ్ళ రేణుకనూ వెంటబెట్టుకుని మావెళ్ళ వెళ్ళింది తార. ఆమె వద్దని ఎంత వారించినా చంద్రం వినకుండా, పెద్దగా కేకలేసి 'వెళ్తే కారులో వెళ్ళు! లేదా గమ్మున ఇంట్లో కూర్చో' అని కాస్త గట్టిగా అనే సరికి మెత్తబడి చంద్రం మాట ప్రకారమే కారులో వెళ్ళింది.

వెంకటరత్నం చచ్చిపోయాక తార ఆ ఊరినీ, ఆ ప్రజల్నీ దాదాపు మర్చిపోయింది. కాని, ఆ ఊరు మాత్రం తారను మర్చిపోలేదు! తార గూర్చీ, తార తమ్ముడి గూర్చీ, అతడి సంపాదన గూర్చీ చెప్పు కుంటూనే ఉంటారు. 'పొరుగింటి పుల్లకూర రుచి' అన్నట్లుగా మనవికాని విషయాలు ఎంత చెత్తవి అయినాసరే మనకు చాలా ముఖ్యమైన చర్చనీయాంశాలే అవుతాయి!

గుమ్మంలో నిలబడిన తారను చూసి అందరూ తెల్లబోయారు.

ముఖ్యంగా సత్యవతమ్మ ముఖం మరీ జీవం లేనట్లుగా పాలిపోయింది!

తార లోపలకు వచ్చింది.


డ్రైవరు రకరకాల పండ్లు, మిఠాయిలు ఉన్న పెద్ద బుట్టను తెచ్చి లోపల పెట్టాడు.

అదేమిటోగానీ — సినిమాలో 'శుభం' సీనులో లాగా ఇంట్లోని మొత్తం మెంబర్లందరూ అక్కడే ఉన్నారు.

వాళ్ళను చూసి చిన్నగా నవ్వింది.

"బాగున్నారా?" అంది.

పల్లెటూర్లలో రాత్రిపూట వినోదం కోసం ఆడించే తోలుబొమ్మల్లాగా తలలు ఆడించారు.



డిపీ-నే డిపీ-తో
రండి
డిపీలాండ్
Dipy's
Dipy's

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. వి. ఎస్. — నందికుంట

ఒకరిని జయించడం కష్టమా? తనని తను జయించుకోవడం కష్టమా?

★ తనని తను జయించుకోవడమే కష్టం ఎదుటివారిని — 'ఎలాగేనా' జయించవచ్చు

ప్రఫుల్ల — ధర్మవరం

ఈ ప్రశ్నావళి శీర్షిక ద్వారా స్త్రీ లోకానికి మీరు చేసిన ఘనకార్యం ఏమిటి? కోపం చూపించేరు — కాస్త సహనంగా చెప్పండి?

★ ప్రఫుల్లా, అందులోనూ ధర్మవరం. యింక కోపం ఎలా చూపెట్టడం? నేను ఘనకార్యం సాధించాలని ప్రశ్నావళి ప్రారంభించలేదు. సరదాగా వూహలు కలబోసుకుందుకని మొదలెట్టాను. దీనికి మీరు బాధ్యతలు అంటకట్టినా, దీన్ని మీరు హేళన చేసినా — నేను బాధపడకపోడానికి కారణం — అదే లోకంలో అందరికీ యిష్టమయ్యేలాగో, కష్టం కల్గించకుండానో పోవడం అన్నది అసంభవం. అలాంటప్పుడు — స్వంత ఉద్దేశ్యాలు చెప్పుకోడమే మంచిదని నా నమ్మకం. మీరారోపించే ఏదైనా మార్పంటూ వస్తూంటే — అది నా నమ్మకం వల్లగాని నా వల్ల కానేకాదు.

బి. జె. — కాకినాడ

అక్కయ్యా! ఆడదానికి మగవాడికి తేడా చెప్పగలవా?

★ నీ కిప్పుడే అర్థం కాదు తమ్ముడూ, కాస ఓపికపట్టు!

ఎల్. వై. — ఎల్లెందు

డబ్బున్న మానవుడు డబ్బులేని మానవుడిని హీనంగా చూస్తాడెందుకు?

★ ఎందుకేమిటయ్యా? డబ్బులేనివాడు డబ్బుకి కొరగాడన్న మాట వినలేదా?!

ఫ్రాన్సిస్ — ఒంగోలు

గుణవంతులైన భార్యలు భర్త ఒడిలో కన్ను మూయాలని కోరుకుంటారు. మరి గుణవంతులైన భర్తలు ఏమి కోరుకుంటారు?

★ గుణవంతురాలైన తన భార్య తన వడిలో కనుమూయాలని!

వి. ఎమ్. ఎమ్. — రాజమండ్రి

ఆడవారి మాటలకు అర్థాలు వేరులే అన్నారు పెద్దలు. మీరేమంటారు?

★ ఏదో ఒక అర్థమేనా ఉన్నందుకు సంతోషించమంటాను!

జి. ఆర్. — కరివరం

పిల్లల్ని కొట్టే తల్లులకి మీరిచ్చే సలహా?

★ కొట్టడం శుద్ధ దండుగ మనకెవరిమీదో వున్న కోపతాపాలు ఉక్రోషం తీర్చుకోవడమే అనిపిస్తుందిగాని — పిల్లలకి బుద్ధి చెప్పడం కాదు — కొట్టడం; కొందరు కారుతిట్లు తిడతారు. అది మరీ దారుణం. పిల్లల పెంపకంల్లో 'బెత్తం' ముఖ్యమేగాని అది చాలా అరుదుగా వుపయోగిస్తేనే ఫలితం దక్కుతుంది. తప్పుచేసినప్పుడు — తుంటి మీదొక్కటి వడేయడం వేరు — మనకి తీరిక దొరికినప్పుడు — అక్కసుతీరా చితకబాదడం వేరు కొడతానంటే వున్న భయం కొడితే — పోతుంది!

బి. ఎస్. ఆర్. — కంతేరు

అవసరానికి యింకో దారిలేక శీలాన్ని అమ్ముకుంటే యీ సమాజం ఆమెని దూషిస్తుంది. అదే కామం కోసం అన్నీ వున్న ఆడవాళ్లు వ్యభిచరిస్తే ఆదరిస్తుంది. ఈ సమాజాన్ని ఏమనాలి?

★ దాన్లో మీరూ భాగమేగా! ఆలోచించండి ఏమనాలో ... మాట అనడం చాలా సులభం. కాని వివరణ చెప్పడం కష్టం. నూటికో కోటికో ఒకరుంటే—అది మీకు కొట్టవచ్చినట్టు కన్పిస్తుంది కాని — మీ చుట్టూ వున్న అసంఖ్యాకమైన సామాన్య స్త్రీలు, మానం అమ్ముకోకుండా, కామం కోసం వ్యభిచరించకుండా, కాలే కడుపులతో, కాలుతున్న మనసులతో సగం చచ్చిన జీవితాలు గడుపుతున్నారే— సంసారాలు సాగిస్తున్నారే — వీరందరూ మీకు కనపడడం లేదా? సరదాకో అవసరానికో వ్యభిచారం చేసేవాళ్లేలే ఆడవాళ్లంటే? — ఈ సమాజాన్ని మీ రంగు అద్దాలతో కాదు. మామూలు కళ్లతో చూడడం అలవాటు చేసుకోండి. మంచి చెడులు, సుఖదుఃఖాలు, శాంతి అశాంతులు పడుగూ పేకల్లా అల్లుకుపోతూ — సాగే కలనేత యీ సమాజం.

ఎస్. సి. ఎస్. — విజయవాడ

జీవితంలో ప్రేమికులని ఎందరినో ఎన్నో విధాలుగా చూశాను కాని నా జీవితంలో ఇది బాధగా విచిత్రంగా వుంది ...

★ అంతే. అంతే ... ఎవరి ప్రేమ వారికి యూనీక్‌గా తోచకపోతే — ప్రేమించడం కష్టం!

బి. డి. — బొంబాయి

నేను మా క్లాసులో నాతో చదువుకుంటున్న ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తూందా లేదా ఎలా తెలుసుకోను?

★ ప్రేమిస్తూంటే ఈపాటికి తెలిసేది. ఏదో బుద్ధిగా చదువుకుంటూంది. ఒదిలెయ్యండి.

తార

'చంద్రం ఉంటే బాగుండేది! వీళ్ళను కాస్త నిద్ర లేపేవాడు!' అనుకుంది తార.

పిల్లలిద్దరూ క్రొత్తవాళ్ళను బెరుకు బెరుగ్గా చూస్తున్నారు. తాతగారికి, నాయనమ్మకు పిల్లలచేత నమస్కారం చేయించింది.

ఒక గంట గడిచాక కూడా ఆ యింట్లోని వాళ్ళంతా ఏదో క్రొత్త మనిషితో మాట్లాడుతూన్నట్లుగా తూచి తూచి మాట్లాడుతున్నారేగానీ, తారను తమ ఇంట్లోని మనిషిగా భావించలేక పోతున్నారు.

తన మనసులోని ఉద్దేశ్యం నెమ్మదిగా వివరించింది తార. తార చెప్పిందేమిటో అర్థం కానట్లు, ఎక్కడా కనీ వినీ ఎరుగని ఏదో వింత విషయం అయినట్లు చూసారు తార వంక!

తార చెదరలేదు, బెదరలేదు! మెల్లిగానే అయినా ఖచ్చితంగా అడిగేసింది. "ఆయన ఉద్దేశ్యాల కనుగుణంగా తీర్చిదిద్దాలనుకుంటూన్న పాఠశాల నిర్మాణానికి అయ్యే ఖర్చంతా ఆయన వాటాలోనించి ఖర్చుపెడితే బాగుంటుందని నా ఉద్దేశం!"

రెండు మూడు నిమిషాలపాటు ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకోవటమేగానీ ఎవరూ నోరు తెరవలేక పోయారు.

ఆ తర్వాత వెంకట్రామయ్యగారు అటూ ఇటూ పచార్లు చేసి, మరో రెండు నిమిషాల తర్వాత పై కండువాని ఒకసారి దులిపి భుజాలపై వేసుకుని "ఊరికే ఎళ్తన్నా!" అనేసి గబగబా అంగలేసుకుంటూ వెళ్ళిపోయారు. ఆయన వెనుకే అల్లుళ్ళు ముగ్గురూ కూడా ఒకరి వెనుకే ఒకరు వెళ్ళిపోయారు.

"మరే అమ్మాయీ! మీ మామగారు ఇహ పని చేయలేకపోతున్నారు! ఇదివరకటిలాగా పొలాలకెళ్ళి ఆ కూలాళ్ళతో చేయించలేకపోతున్నారిహ! నీ పొలాలు నీవూ చేయించుకోలేవు కదా! అందుకని ఈ సంవత్సరం అల్లుళ్ళు ముగ్గుర్నీ పిలిచి ఈ పనికాస్త వాళ్ళ నెత్తిన పెట్టేసారు. అదికాదే అమ్మాయీ — అళ్ళు మంచోళ్ళు దొరికారు కాబట్టి మీ మామ అన్నదానికి ఒప్పుకున్నారు! లేకపోతే — ఏమయిపోయేవాళ్ళం! చెట్టంత కొడుకు బాధ్యతలన్నీ ఒదిలేసి తనదారి తను చూసుకున్నాడు. ఏం చేస్తాం మరి!" కళ్ళొత్తుకుంది సత్యవతి.

తార నిర్ఘాంతపోయింది! 'అంటే ఆస్థి అంతా ఆ ముగ్గురికీ పంచేసినా! మరి — ఈ పిల్లలు!?'


కాసేపు రాగాలు తీసింది సత్యవతి. కొంచెంసేపటికి ముఖం, కళ్ళూ తుడుచుకుంది.


"అమ్మాయీ, మరే! అల్లుళ్ళు బంగారం అమ్మా! 'పొలం పండించుకోండి' అన్నప్పుడు 'అక్కయ్యగారు ఉండగా ఆమెని అడగకుండా ఎలాగూ' అన్నారు. నేను అన్నాను — 'ఆడకూతురు ఇక్కడకు వచ్చి ఆ పొలాన్ని ఏం పండించుకుంటుంది!' అని. అమ్మాయి నీవే చెప్పవే! అది నీ వల్ల అయ్యేపనేనా! అందుకే ఈ ఇల్లు నీకిచ్చేద్దామనుకుంటున్నాం! మా జీవుడున్నన్నాళ్ళూ మేముంటాము! ఆ తర్వాత నువ్వూ పిల్లలూ ఉందురుగాని, ఏమ్మా! ఇదిగో — ఈ బట్టల బీరువా స్వప్నకూ, ఈ కుండల బీరువా రేణుకూనూ."

ఇంటినీ, ఇంట్లో ఉన్న రెండు బీరువాలనూ చాలా పెద్ద మనస్సుతో పంచేసింది!

తార మాట్లాడలేదు. కొంచెంసేపుండి, పిల్లలను తీసుకుని వచ్చేసింది.

(ఇంకా వుంది)




అత్యుత్తమమైన డిటర్జెంట్ పౌడర్ రూ.14.26* కు దొరుకుతున్నప్పుడు మరొక డిటర్జెంట్ పౌడరుకు రూ.20.50 మరి ఇప్పుడు ఎందుకు చెల్లించాలి?

ఇప్పుడే కొనండి
సూపర్ పవర్
చెక్†
డిటర్జెంట్ పౌడరు

ప్రతి కిలోకు రూ 6/- కు పైగా ఆదా చేయండి

200 గ్రా. ప్యాక్ కూడ దొరుకుతుంది.

*నాణ్యమైన చెక్ యొక్క ధర

సూపర్ పవర్ చెక్ డిటర్జెంట్ పౌడర్ ప్రతి కిలోకు రూ 6/- పైగా ఆదా నిస్తుంది. అధికమైన నురుగుతో మీ బట్టలకు మరింత తెలుపును మరియు తళతళ మెరుపునిస్తుంది. నేడే కొనండి సూపర్ పవర్ చెక్ డిటర్జెంట్ పౌడర్. చెక్‌తో ఉతకండి, తేడా చెక్ చేయండి.

అత్యంత శక్తివంతమైన యస్.టి.పి.పి.* కలిగినది.




సూపర్ పవర్ చెక్* డిటర్జెంట్ పౌడర్

తక్కువ ధర లో ఎక్కువ నాణ్యత

* ఉప్పునీటితో కూడ అధిక నురుగునిస్తుంది.



మధుర స్మృతులు కలిగించే ఆనందం...
రోజంతా నిలిచివుండే తాజాతనం
మీరు ఎప్పుడూ
పరిమళము.



కృష్ణ ఆఫీసు నుండి యింటికొచ్చేసరికి సరిగ్గా ఆరయింది. స్కూటర్ వరండాలో 'పార్క్' చేసి లోపలికి వెళ్ళేసరికి అరుణ నవ్వుతూ కాఫీ గ్లాసుతో రడీగా నిల్చుంది.

"ఏమిటి విశేషం?" అంటూ కుర్చీలో కూర్చున్నాడు కృష్ణ.

"పోటీలో గెల్చిన కథ కాపీ యీ రోజే వచ్చింది" అంది కాఫీ అందిస్తూ అరుణ.

"ఐ సీ" అంటూ కాఫీ సిప్ చేయ సాగాడు కృష్ణ హుషారుగా.

"ఈసారి మామూలు చీరైతే నేనొప్పుకోను. ఖరీదైన పట్టుచీర కొనాలంతే" అంటూ పక్కను కూర్చుంది అరుణ.

"ఓ. కే! గ్రాంటెడ్ మై డియర్" చిలిపిగా నవ్వాడు కృష్ణ. తర్వాత ముఖం కడుక్కొని ఆ పత్రిక తీసి తనకథ చదివాడు. ఆ కథకి బాపు వేసిన బొమ్మ తనకెంతో నచ్చింది. మిగతా కథలు కూడా చదివేసి ఎదురుగా వున్న టీపాయ్‌మీద కాళ్ళు చాచి ఓ సిగరెట్ వెలిగించాడు. ఇంతలో బయట తలుపు దగ్గర ఎవరో చిన్నగా దగ్గారు. తల ఎత్తి చూస్తే రామారావు నవ్వుతూ నిల్చున్నాడు.

"రండి లోపలికి రండి ఫరవాలేదు" అంటూ పిల్చాడు కృష్ణ అతన్ని.

రామారావు మొహమాటంగా లోపలికొచ్చి సోఫాలో కూర్చున్నాడు. అతను ఎలిమెంటరీ స్కూలు టీచరు. ఓ చిన్న సయిజు రచయిత కూడా. అప్పుడప్పుడూ తన కథలగురించి చర్చించడానికి కృష్ణదగ్గరికి వస్తుంటాడు.

"పోటీలో గెల్చిన మీ కథ చదివాను. చాలా బావుంది" అన్నాడు రామారావు.

అలవాటుపడ్డ ఆ వాక్యాలు విని నవ్వాడు కృష్ణ హుందాగా.

"ఈ మధ్య మీరేమయినా రాశారా?" అడిగాడు కృష్ణ.

"అవునండీ. దాని గురించి మాట్లాడదామనే వచ్చాను" అంటూ జేబులోంచి మడతపెట్టి ఉన్న కొన్ని కాగితాలు తీశాడు రామారావు.

"ఈ మధ్య ఆ కొత్త వీక్లీ పోటీల గురించి ప్రకటన చదివే వుంటారు. ఆ కథలపోటీ దృష్టిలో వుంచుకుని రాశాను. దీన్ని చదివి మీ అభిప్రాయం చెప్పాలి" అని ఆ కాగితాన్ని కృష్ణ చేతిలో పెట్టాడు రామారావు.

"ఆ ప్రకటన నేను చూడలేదు. నిబంధనలన్నీ మామూలేగా" మామూలుగా అడిగాడు కృష్ణ.

"అన్నీ మామూలే! కాని రాజకీయాల్ని దృష్టిలో ఉంచుకుని రాయాలన్న విచిత్రమైన కొత్త నిబంధన మాత్రం ఉంది" అన్నాడు రామారావు.

"ఆశ్చర్యంగా వుందే!" కనుబొమలు చిట్లించాడు కృష్ణ.

"అసలు యీ రాజకీయం అంటే మీ ఉద్దేశం?" హఠాత్తుగా అడిగాడు రామారావు!

కృష్ణ మరో సిగరెట్ వెలిగించాడు. ఒక దమ్ములాగి పొగ గాలిలోకివదుల్తూ అన్నాడు.

"'రా' అంటే రావణాసురుణ్ని, 'జ' అంటే జరాసంధుణ్ని, 'కీ' అంటే కీచకుణ్ని, 'య'మర్జంటుగా యీ భూమ్మీద కుదించడం! వారికంటే నీచమైన, నికృష్టమైన, హీనమైన, హేయమైన పనులుచేసి వారినే మరిపించడం!"

"చక్కగాచెప్పారు" అన్నాడు రామారావు.

మరి కొంత సేపయినాక "మరి వస్తానండీ" అంటూ లేచాడు రామారావు.

"మీరు రేపు రండి. మీ కథ మీద నా అభిప్రాయం చెప్తాను" అన్నాడు కృష్ణ. అతను వెళ్ళిపోయాక ఆ కథ కాగితాలు తీసి చదవడం ప్రారంభించాడు కృష్ణ.

* * *

రాజకీయం అంటే?

ఆమె మనసు రోదిస్తూంది- మూగగా!
ఆమె ఎద రగులుతోంది- సెగగా!
ఆమెలో ఏదో విరి క్తత!
అన్నీ ఉన్నా ఏదో నిస్పృహాయత!
ఆమె హృదయం—ఓ సాగరం!
ఆ హోరు, జోరు ఆమెకే పరిమితం!

దానికి కారణం—ఆమె రెండవ కొడుకు-సంజీవరావు హఠాన్మరణం!

ఆమె పేరు శ్రీమతి భారతీదేవి-'ఇందిరా ఏంటర్ ప్రైజెస్' కంపెనీకి మకుటం లేని మహారాణి!

ఆమె శత్రువులకు సింహస్వప్నం!
మిత్రులందరికీ అభయ హస్తం!

ఆమె ఎవరిని అందలం ఎక్కిస్తుందో — ఎవరిని కాలి కింద్రేసి తొక్కేస్తుందో ఆ దేవ దేవుడికి కూడా తెలీదు!

ఆమె కంపెనీకి కారులో వెళ్తుంది. ఆ కారు శబ్దం ఆ 'వర్కర్స' గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది!

ఆమె వెనకాతల ఎన్ని అనుకున్నా, ఆమె ముఖం ముందు మాత్రం పిల్లులై పోతారు.

అలాంటి ఆమెను అశనిపాతం లాంటి చావు వార్త కదిలించి వేసింది! ఆమె ఆశల్ని కూకటి వేళ్లతో కూల్చిపారేసింది! గతం కళ్ల ముందు మెరిసింది!

"... భారతీ దేవి జీవితం ఓ పూల పాన్పు! వడ్డించిన విస్తరి! ఆమె జీవితంలో చెప్పుకోదగ్గ కష్టాలూ, కడగండ్లూ లేవు. ఆమె తండ్రికి ఏకైక కుమార్తె. 'ఇందిరా ఏంటర్ ప్రైజెస్'కు ఏకైక వారసురాలు. పెళ్ళయిన కొద్ది కాలానికే అనుకోకుండా భర్త గుండె పోటుతో మరణించాడు. అయినా గుండె రాయి చేసుకుంది. తరువాత తండ్రి మరణం ఆమెను మరింత కృగదీసింది. అప్పటికే ఆమె చుట్టూ చేరిన అనుచరుల సలహా మేరకు కంపెనీ బాధ్యతల్ని హస్తగతం చేసుకుంది. వర్కర్స ఆందోళనల్ని, సమ్మెల్ని సామదాన భేద దండోపాయాలతో అణచి వేసింది. తన కంటూ ఓ ప్రత్యేకత ఏర్పరుచుకుంది.

ఓ పదేళ్ళిలా గడిచాయి. కాని యింతలో తన దాయాదులు రంగ ప్రవేశం చేసి ఆ కంపెనీలో తమకూ వాటాలున్నాయని

కోణాలు!

చదువనే రోజులలో
నేర్చుకునేవి —
లెక్కలలో లంబకోణాలు...
వదవనే రోజులలో
నేర్చుకునేవి —
లెక్కలలో కుంభకోణాలు!

— విన్ వి. ఆర్. సత్యనారాయణమూర్తి

హైకోర్టులో కేసు పెట్టి గెలిచారు! ఇది ఆమె మొదటి ఓటమి!

అయినా ఆమె చలించలేదు. సుప్రీం కోర్టుకి 'అపీల్' చేసింది తన ముఖ్య ప్రత్యర్థులైన మురారి, రణధీర్, జీవనరావుల మధ్య తగవులు పెట్టింది! మురారి మొండి మనిషి! రణధీర్ అహంభావి! జీవనరావు అసమర్థుడు! ఈ బలహీనతల నాధారంగా సుప్రీంకోర్టులో వారు విభిన్నమైన సాక్ష్యాలిచ్చారు. దాంతో కేసు బలహీనపడి, భారతీదేవి కనుకూలంగా 'తీర్పు' వచ్చింది! మళ్ళీ కంపెనీ అధికారం తన 'హస్తగత' మైంది! ఈ కోర్టు వ్యవహారాల్లో తన రెండవ కొడుకు సంజీవరావు దిట్ట! తన అనుచరులతో అల్లకల్లోలం సృష్టించి తన కెంతో అండగా నిలిచాడు. నిజానికి అతని సలహా దారులూ, మిత్ర బృందాలూ లేకపోతే తన కేసు పోయి వుండేది. అలాంటి కొడుకు మూడు రోజుల క్రితం కారు 'రేష్'గా 'డ్రైవ్' చేస్తూ ఒక చెట్టుకు గుద్దించి యాక్సిడెంట్‌లో చనిపోయాడు! అది తనకి పెద్ద దెబ్బ!

అందుకే ఆ నిర్లిప్తత!

అందుకే ఆ నిస్పృహాయత!

అయినా ఆమె చలించ లేదు!

పెళ్ళి చేసికొని తన భార్యతో విక్కడో ఉంటున్న తన పెద్ద కొడుకు రాజారావుని రప్పించింది! అతని ఉద్యోగానికి రాజీనామా ఇప్పించింది! తనకి అండగా కంపెనీ వ్యవహారాలు చూడమంది! నిజానికి అతనికి వ్యవహారాలు కొత్త! సంజీవరావులో ఉన్న దురుసు తనం, గడుసుతనం రాజారావులో లేవు! అయినా ప్రస్తుత పరిస్థితుల్లో భారతీ దేవికి తన వాడంటూ ఓ మనిషి అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే తన వెనకాల ఓ వ్యూహం తన వారే తయారు చేస్తున్నట్లును మానంగా ఉంది!

రాజారావుకి ఎవరు మిత్రులో, ఎవరు శత్రువులో తెలుసుకునే లౌక్యం, తెలివి కాస్త తక్కువ! అయినా అనుభవం జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పుతుంది. ఇలాగే సరి పెట్టుకుంటూ రోజులు యీడుస్తోంది. అయినా ఆమెలో ఏదో వెలితి! ఏదో లోపం!

ఆమెను అలా నడిపిస్తున్నదెవరో కాదు; ఆశ! రేపు మీద ఆశ! ఈ మిగిలిన ఒక్క కొడుకూ తన తరువాత "ఇందిరా వింటర్ ప్రైజెస్"కి అధినేత అవుతాడన్న ఒక్కగానొక్క ఆశ మాత్రమే!

*　　*　　*

ఆ మర్నాడు సాయంత్రం రామారావు కృష్ణ యింటికి వచ్చాడు. "కథ ఎలా ఉంది సార్?" ఇంట్లోకి వస్తూనే అడిగాడు రామారావు.

"ఏన్ మినిట్, అరుణా రెండు కాఫీ పంపించు" అని లోపలికి కేకేశాడు కృష్ణ.

కాఫీలయ్యాక కృష్ణే కదిపాడు.

"సెటైర్ బాగానే ఉంది కానీ, అసలా కథ ఎందుకు రాసినట్లో అర్థం కాలేదు..." అంటూ ఆగి సిగిరెట్ వెలిగించాడు కృష్ణ.

రామారావు ముఖం చిన్నబోయింది.

"పైగా ఆ ముగింపు అంత 'పకడ్బందీ'గా లేదు. ఈ కథ పోటీకి పంపితే బహుమతి వచ్చే అవకాశాలు చాల తక్కువని నా అభిప్రాయం. ఇంత నిర్మొహమాటంగా చెప్తున్నందుకు నన్ను క్షమించండి" అని ఆ కథ కాగితాలు రామారావు చేతిలో పెట్టాడు కృష్ణ.

రామారావు ఆ కాగితాలందుకుని మడిచి, జేబులో పెట్టుకుని 'మరి వస్తానండి' అంటూ బయటకొచ్చాడు. సైకిలెక్కేముందు జేబులోంచి ఆ కథ కాగితాలు తీసి ముక్కలు ముక్కలుగా చింపి, పక్కనే ఉన్న కాలవలో పారేశాడు. నిరాశగా సైకిల్ తొక్కుకుంటూ యింటి ముఖం పట్టాడు.


మరో రెండు నెలల తరువాత —

ఆ కొత్త వీక్లీ బహుమతులు ప్రకటిస్తూ ఆ పోటీలో గెల్చిన విజేతల ఫోటోలు ప్రచురించారు. మొదటి బహుమతి 'రాజకీయం అంటే?' అన్న కథ. రచయిత శ్రీ కృష్ణ!

గబ గబా ఆ కథ పేజీలు తీసి చదవాడు రామారావు. ఆ నాడు తను కృష్ణకు చూపించిన కథే కొద్దిగ అక్కడక్కడా మార్పులు చేయబడింది.

రామారావు కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి! పళ్ళు పట పట కొరికాడు— ఆ వేశంతో ఊగిపోయాడు! అమాంతం కృష్ణ గొంతు నులిమేద్దామన్నంత కోపంతో వాళ్ళింటికి బయలుదేరాడు. కాని—హఠాత్తుగా ఆ రోజు కృష్ణ తనకి 'రాజకీయం అంటే' చెప్పిన నిర్వచనం గుర్తొచ్చింది.

"రాస్కెల్! ఆ నాడు రాజకీయం గురించి చెప్పింది నా మీదే ప్రయోగించాడన్న మాట!" అనుకుంటూ దిమదిరిగాడు రామారావు కసిగా!



సెన్సేషన్ డైరీ

పట్టపగలు నడిరోడ్డుపై హత్య !

వరంగల్‌కు చెందిన గాదిపల్లి గ్రామసర్పంచి రామారావు అనే ఆయన వరంగల్‌నుంచి మొన్న 8 వ తేది మధ్యాహ్నం మోటారు సైకిలు మీద తనవూరుకు వెళ్తుండగా లక్ష్మి విలాస్ రైస్ మిల్లు ప్రాంతంలో నలుగురు వ్యక్తులాయన్ని ఆపి, కత్తులతో పొడిచి చంపేశారట.

వంటగదిలో కాలిన శవం !

మద్రాసులో అణ్ణానగరుకు చెందిన 29 ఏళ్ల మధుబాల అనే ఓ చిన్ని నటీమణికి ఆరేళ్ళ క్రితం ఓ చిన్న నటుణ్ణి ప్రేమ వివాహం చేసుకుని నాలుగేళ్ల క్రితం ఓ పిల్లాడికి తల్లయిందట. ఇటీవల ఆమె ధనశేఖర్ అనే ఓ 32 ఏళ్ల యువకునితో ప్రేమలోపడి, ఆ భర్త నొదిలి ఇతనితో కాపురం పెట్టిందట. ధనశేఖర్ ఓ బస్సు యజమాని కొడుకుట. ఇదివరకే పెళ్ల యినవాడట. మొన్న ఇటీవల ఆమె వంటింటి గదిలో కాలి,చచ్చి పడుందట. పోలీసులు విచారణలో ఆమెను ధనశేఖర్ చంపి, కాల్చిపారేసినట్లు తేలిందట.

భారతీయ మహిళకి చికాగో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవి !

భారత దేశంలో పుట్టిన భారత మహిళ మధు జైన్ చికాగో విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్స లర్‌గా నియమించబడ్డారట. 32 ఏళ్లయీవిడ ఆరేళ్ల క్రితం తనభర్త సుభాష్‌జైన్‌తో ఉండ డానికి అమెరికా వెళ్లారట. ఆవిడ పోస్ట్ గ్రాడ్యు యేట్ చదువు గ్వాలియర్ విశ్వవిద్యాలయంలో ముగించారట. ఇది భారత దేశానికి గర్వకారణం, చికాగో విశ్వవిద్యాలయం భారత మహిళకు ఇచ్చిన గౌరవం.

తేడా

పేర్లలో తేడా వున్నా
చేసే సంతకం ఒక్కటే;
మనుషుల రూపాలలో భేదమున్నా
శరీరాల్లో పారే రక్తమొక్కటే;
అయినా, వచ్చీరా సంతకం
కొద్ది మందికే పరిమితం
పారేరక్తమొకటైనా
పరోపకారులు కొందరే–

– భైరి సత్యనారాయణ

"ఆరోగ్యమే మహాభాగ్యము"

మీకు అలసటగా ఉంటోందా? వార్ధక్య లక్షణాలు పొడసూపుతున్నవా? అనాకారితనమా? మత్తు పానీయాలవల్ల చెడుగుణమా? దీనికి జవాబు
జీవన్ టోన్. ఈ పై బాధల నివారణకు ప్రత్యేకంగా రూపొందించబడిన 20వ శతాబ్దపు మహిమాన్వితమైన టానిక్.



జీవన్‌టోన్‌లో జంతువుల కొవ్వు చేరినందువలనవేటువంటి గుణం ఇస్తుందని ప్రజలు భావిస్తుంటారు. ఇది పూర్తిగా తప్పు
ఇందులో చేర్చబడిన ప్రత్యేక దినుసుల,, మూలికల ప్రభావమే జీవన్‌టోన్ శక్తికి కారణము. ఈ టానిక్‌ను ఏ సమయమునందైననూ,
ఏ వాతావరణములోనైననూ, అన్ని వయసులవారు, లింగబేధము లేకుండా తీసుకొనవచ్చును. పథ్యము అవసరంలేదు

★ మీకు అవసరమనిపించిన బరువు శరీర దారుఢ్యము లభించినవెంటనే జీవన్‌టోన్ వాడటం విరమించడం మరువవద్దు ★

శరీర నిర్మాణానికి బలమునకు, సహజ దార్ఢ్యమునకు జీవన్‌టోన్ తీసుకొనండి. వెల : 454 గ్రా రు. 25/-

ప్రముఖ మందులషాపు లన్నింటిలో లభించును. * వి. పి. పి. కొరకు అడ్వాన్సుతో వ్రాయండి.

పి. బి. నెం. 880
ఫోన్ : 568240

మెస్సర్స్ జీవన్‌టోన్ ప్రొడక్ట్స్,

17—2 కెంబ్రిడ్జిరోడ్, ఉల్సూరు,
బెంగుళూరు—560008.

ఇతర వివరములకు ఈ క్రింది డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి :

1. మెస్సర్స్: రియల్ కెమిస్ట్స్, ఫార్మస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్, పార్కురోడ్, విజయవాడ—520001.
   సోల్ డిస్ట్రిబ్యూటర్సు: కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలకు.
2. మెస్సర్స్: శివశంకర్ మెడికల్ ఏజెన్సీస, ఫార్మస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్, రైల్వేస్టేషన్ సమీపం, అనంతపూరు—515001. ఆం.ప్ర.
   అనంతపూర్, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలకు సోల్‌డిస్ట్రిబ్యూటర్సు.
3. మెస్సర్స్ గాంధి మెడికల్‌హాల్, ఫార్మస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్, పిక్చర్‌ప్యాలెస్ ఎదుట, నిజామాబాద్—503001, ఆం. ప్ర.
   నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు సోల్‌డిస్ట్రిబ్యూటర్సు
4. మెస్సర్స్ ధవళ మెడికల్స్' డీలర్స్ ఇన్ ఆయుర్వేద, అలోపతిమెడిసన్స్, 29—2—14, జడ్జికోర్టు జంక్షన్, ప్రకాశరావుపేట, వైజాగ్-2
   విశాఖపట్నం—530002.
5. సోల్‌డిస్ట్రిబ్యూటర్సు : విశాఖపట్నంజిల్లా, విజయనగరంజిల్లా, శ్రీకాకుళం జిల్లాకు.
6. మెస్సర్స్ బాలాజి కెమికల్ వర్క్సు, సోల్ బిల్డింగ్, బేగమ్ బజార్. హైదరాబాద్ : హైదరాబాద్, సికింద్రాబాద్.
7. ది ఆల్ ఇండియా పాపులర్ డ్రగ్ హవుస్, జె.పి.ఎన్. రోడ్, వరంగల్-2 : వరంగల్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ.

సమ్మె! నువ్వెంతవైనా తగుదువు!

కె. సరోజ



"విద్యార్థి లోకం"
"వర్ధిల్లాలి"
"విద్యార్థి లోకం"
"వర్ధిల్లాలి"

"కళాశాలలో క్లాసులు జరగడానికి వీలేదు, పరీక్షలు జరగటానికి వీల్లేదు" విద్యార్థి నాయకుడు చెవులు చిల్లులు పడేలా అరుస్తున్నాడు.

మిత్ర బృందం అతడ్ననుసరిస్తూ—

"వర్ధిల్లాలి, విద్యార్థి లోకం" అంటూ గొంతులు చించుకుంటూ మెయిన్‌రోడ్డు మీదకు వచ్చారు.

"అందరూ సమ్మెలో పాల్గొనాలి, లేని పక్షంలో కళాశాల శాశ్వతంగా మూత పడుతుంది."

రోడ్డు మీద బారులు తీరి నడుస్తూ పొలికేకలు పెడుతున్నారు.

* * *

"ఎందుకు నాయనా సమ్మెలూ — పోరాటాలు!" ఎవరో పెద్దమనిషి ప్రశ్నించాడు విద్యార్థి నాయకుడైన రామారావ్‌ని.

రామారావ్ తోక తొక్కిన త్రాచులా బుసలు కొడ్తూ, "మీకేం తెల్సండీ మా ఆవేదన" అన్నాడు.

"ఏం ఆవేదన బాబూ ?"

"మా స్టూడెంట్సు కాపీ చేస్తుంటే ఇన్‌విజిలేటర్ గాడికేం నష్టం చెప్పండి! ప్రిన్సిపాల్‌కి రిపోర్టు చేసి వాళ్లను పరీక్షలు వ్రాయనివ్వకుండా చేస్తాడా, ఎంత ధైర్యం! అందుకే పరీక్షలూ జరగవు, క్లాసులూ జరగవు. మా వాళ్ళు కాపీ అయినా కొట్టాలి, సమ్మె అయినా జరగాలి."

"తప్పుకదు బాబూ!"

"తప్పేంటండీ తప్పు! విద్యార్థులను పరీక్ష వ్రాయనివ్వకపోవటం తప్పు కాదా! వెళ్లండి, వెళ్ళండి మహా చెప్పొచ్చారు"

తన విసుగు, మాటల్లో పూర్తిగా తెలియచేశాడు.

"నా కెందుకులే నాయనా" అంటూ ముసలాయన వెళ్ళిపోయాడు.

'ఇలాంటి ముసలాళ్ళతో చావొచ్చి పడింది' గొణుక్కున్నాడు రామారావ్.

విద్యార్థుల గుంపు నాపరమూకలా ముందుకు కదిలింది.

"ప్రిన్సిపాల్ బయటకు రావాలి
సమ్మెను సమర్థించాలి
ప్రిన్సిపాల్ బయటకు రావాలి"

స్టూడెంట్స్ అరుపులకు కొండరాళ్ళు కూడా బద్దలయేలా వున్నాయి.

ప్రిన్సిపాల్ సౌజన్యరావ్‌గారు నెమ్మదిగా బయటకు వచ్చి, అంతకంటే నెమ్మదిగా మేడదిగి క్రిందికి వచ్చి ...

"బాబూ మీకు పుణ్యముంటుంది. బుద్ధిగా చదువుకుని పరీక్షలు వ్రాయండి. ఎందుకు రూల్సుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తారు!"

నచ్చచెప్పబోయారు.

"అయితే మీరు సమర్థించరన్న మాట?"

"అన్యాయాన్నీ, అరాచకాన్నీ సమర్థించడ మేమిటి!"

"అంతే నంటారా ?"

"ఆం...అంతే"

"అయితే ఈ రోజు మీరసలు అడుగు బయటకు వేయలేరు జాగ్రత్త"

బెదిరించాయి బోలెడు కంఠాలు.

అలా అంటూనే టెలిఫోను కనెక్షన్

పీకి పారేసి ఆయన్ని ఒక్కతోపు తోశారు.

అదృష్టమో, దురదృష్టమో కానీ కొంత దూరంలో వున్న కుర్చీలో పడ్డారు. మొత్తానికి చిన్న దెబ్బ తగిలింది చేతిమీద. చేసేదిలేక కుర్చీలో నుండి లేచి పైకి వెళ్ళిపోయారు.

*   *   *

సమయం మధ్యాహ్నం పన్నెండైంది. ప్రిన్సిపాల్ సౌజన్యరావ్‌గారికి ఇంటి నుండి భోజనం వచ్చింది. కారియర్ మనిషిని పైకి వెళ్ళనివ్వకుండా అటకాయిస్తున్నారు సమ్మెవారులు.

సౌజన్యరావుగారికి విపరీతమైన నీరసం వచ్చేసింది. ప్రొద్దున త్రాగిన ఆ చిన్న గ్లాసెడు కాఫీ తప్ప మరొకటి లేదు. 'లంచ్' లేకుండా తనొక్కరోజు కూడా వుండలేదు. ప్రొద్దున టిఫిను లేకపోయినా ... రాత్రి భోజనం లేకపోయినా ఫర్వాలేదు కానీ ...

పైనుండి ఒకసారి క్రిందకి చూశారు. ఆయనకి కళ్ళు తిరిగి నట్లనిపించడమేకాక అక్కడి దృశ్యం బాధాకరంగా కూడా వుంది.

తన కారియర్ లోని అన్నం – కూరలు విద్యార్థులు చెలా చెదరుగా విసిరేస్తున్నారు. ఆయనకు కడుపులో దేవినట్లనిపించింది.

మళ్ళీ తన రూమ్‌లోకి వెళ్ళారు.

ఆయన అలా తన రూమ్‌లోకి, బయటికి తిరుగుతూనే వున్నారు. సమయం గడిచేకొద్దీ చాలా అనీజీగా ఫీలవుతున్నారు.

మిగిలిన స్టాఫంతా చిన్నవాళ్ళు కాబట్టి ఫరవాలేదు. తను యాభై ఏళ్ళపై చిలుకు వాడు.

సౌజన్యరావుగారి కంతా అగమ్యగోచరంగా వుంది.

ఈ సమ్మె గొడవతో కాలేజ్ కాంటిన్ కూడా మూత పడింది. ఆశ్చర్యమేమంటే విద్యార్థినులు కూడా సమ్మెను సమర్థిస్తున్నారు లెక్చరర్లంతా స్టూడెంట్ల దుండగాలకు దడిసి నోరు మెదపటం లేదు.

టైము ఒంటి గంటైంది. రెండూ, మూడు...

సౌజన్యరావ్‌గారు తను కనీసం ఇంటి కెళ్ళగల్గితే బాగుండుననుకొని మెట్లు దిగటం ప్రారంభించారు.

ఉదయం నుండి ఆహారం లేకపోవటం వల్ల రెండు మెట్లు దిగీ, దిగకముందే కళ్ళు తిర్గి చీకట్లు కమ్మాయి. శరీరం గాలిలో తేలుతున్నట్లుగా వుంది. ఏమిటోగా అయిపోతోంది.

అంతే, మూడో మెట్టు మీద అడుగు పెట్టబోతున్న వారల్లా ఫుట్‌బాల్ లా దొర్లిపోయారు.

ఈ హఠాత్పరిణామానికి ఖంగుతిన్న స్టాఫంతా కలవరపడి, వెంటనే హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళారు.

స్టూడెంట్స్‌లో కొద్దిగా కలకలం చెలరేగింది కానీ, సమ్మె ఆగిపోలేదు.

*   *   *

సౌజన్యరావ్‌గార్ని సునీతా నర్సింగ్ హోమ్‌లో వున్న ఎమర్జన్సీ వార్డులో వుంచారు.

అది 'హార్ట్ ఎటాక్' అని తేల్చారు డాక్టర్స్.

అంతకుముందు అంటే ఆయన యాభై అయిదేళ్ళ జీవితంలో కనీసం తలనొప్పి రావటం కూడా ఎరుగరు. ఎంతో ఆరోగ్యమైన మనిషి. ఎంత దూరమైనా నడిచేవారు. ప్రతిభ, చురుకుదనాల్లో ఆయన కాయనే సాటి.

డాక్టర్ వేణు
మౌత్ టూ మౌత్ రెస్పిరేషని
ఎక్స్‌టర్నల్ కార్డియల్ మాసాజ్
మార్ఫియా పదిహేను మిల్లీగ్రాముల ఇంజక్ష నిచ్చారు.
కాంపోజ్
ఆక్సిజన్ పెట్టారు
ఆబ్ సల్యూట్ బెడ్‌రెస్ట్ ఇచ్చారు.

ఒకరేమిటి చేయగలిగినదంతా చేశారు.

ఆయన మంచం చుట్టూ ఆయన భార్యా – పిల్లలు, కొందరు లెక్చరర్సు, కొందరు విద్యార్థులు ఆత్రుతగా ఆయన వైపు చూస్తున్నారు.

క్షణాలు యుగాల్లా గడుస్తున్నాయి, ఎవరి ముఖం చూసినా విషాదం విలయతాండవం చేస్తోంది

సౌజన్యరావ్‌గారి భార్య శారదమ్మ పమిట చెరుగు నోట్లో కుక్కుకుని దుఃఖిస్తోంది. పెద్ద కూతురూ – కొడుకూ ఆమెను ఓదారుస్తున్నారు.

సౌజన్యరావ్‌గారు కొద్దిగా పక్కకు ఒత్తిగిల్లారు.

"అమ్మయ్య, స్పృహ వస్తోంది" అనుకున్నారంతా

"మరేం ఫర్వాలేదు" అన్నారు డాక్టర్ వేణు.


శారదమ్మ ముఖంలో చిన్న వెలుగురేఖ తళుక్కుమంది.

సౌజన్యరావ్‌గారికి స్పృహ వచ్చేసింది.

అందరివైపు పరికించి చూశారు.

"ఒరేయ్ ప్యూన్ వెంకటేశం తాళాలెక్కడ పెట్టావురా ? ఒరే ఇంగ్లీషు లెక్చరర్ అవధానీ నీకు బుద్ధి వంకరరా! ఒరే పరమేశం నీ కెంత సహాయం చేశానురా.

ఆంజనేయులున్నాడే వాడికి నేనేం అపకారం చేశానురా? ఆ ముకుందరావ్‌గాడికి ఉద్యోగం వూడిపోతుంటే ఎన్ని పాట్లు పడి నిలబెట్టానురా!



నా సర్వీసంతా ఈ కళాశాలకే అంకితం చేశాను. పంథొమ్మిది వందల యాభైలో సరస్వతీ పూజ చేసి మొదటగా నా విద్యార్థి విద్యార్థినులకు పాఠం చెప్పాను, నా సర్వీసింకా మూడేళ్ళకంటే లేదు.

నా స్టూడెంట్సంటే నా పిల్లల కంటే ఎక్కువ. లెక్చరర్సందరూ నా వాళ్ళే అనుకున్నాను. ఎంత పిచ్చివాణ్ణి? చివరకు నా మీదే కక్ష గట్టారు కదురా!"

"ఆ విషయాలు మరచిపోండి నాన్నా" అన్నాడు కొడుకు.

"మర్చిపోవటమా! ..." దోసిట్లో ముఖం దాచుకుని ఏడ్చారు.

"ఏమండీ ఎలా వుంది" శారదమ్మ ప్రశ్నించింది.

"బాగానేవుంది కానీ, నువ్విలా వచ్చి కూర్చో"

""జానీ నాన్నగారికి కొంచెం హార్లిక్సు తీసుకురామ్మా" శారదమ్మ రెండో కూతురికి చెప్పింది.

జానీ వెలుపలకు వెళ్ళింది.

ఆయన భార్య చేతిని తన చేతిలోకి తీసుకుంటూ,

"ఒక్కపూటకే ఎలాగో అయిపోయావు, నాకేం ఫర్వాలేదు కానీ, నువ్వింటికెళ్ళి విశ్రాంతి తీసుకో" అన్నారు.

వారి మధ్య మౌనంగా గడిచాయో పది నిముషాలు.

"శారదా ఏమిటోగా వుంది, డాక్టర్ని పిలవండి" అన్నారున్నట్టుండి.

"సిస్టర్"

సిస్టర్, ఎవరో పిల్చారు. సిస్టర్ డాక్టర్ని పిలవడానికి వెళ్ళింది. ఇంతలోపలే సౌజన్యరావ్‌గారు వాంతి చేసుకుని గిల గిల తన్నుకుని మంచం మీద నుండి పడిపోయారు.

డాక్టర్ వేణు ఆప్రతిభుడై వెంటనే నర్సు సాయంతో ఆయన్ని తిరిగి మంచం మీద పడుకోబెట్టాడు.

డాక్టర్ చక చక తన విధినిర్వహణ కుపక్రమించాడు. నాడి అందలేదు. ఏదో చెప్ప బోయి శక్తి చాలక ఆగిపోయిన ఆ సగం తెరచిన నోరూ — కళ్ళూ అలాగే వుండి పోయాయి.

"ఐయామ్ సో సారీ, నా గురువుని బ్రతికించుకోలేక పోయాను" అని పైకే అనుకుంటూ వెళ్ళిపోయాడు డాక్టర్ వేణు

సమ్మె! నువ్వెంతకైనా...

ఒకప్పటి సౌజన్యరావ్‌గారి శిష్యుడు.

"అమ్మా మిమ్మల్ని విడచి వుండలేనమ్మా అనే వారెప్పుడూ. యిప్పుడు మమ్మల్ని దౌర్భాగ్యులను చేసి వెళిపోయారా! ఆ దేవుడికూడా మీరంటే ఇష్టం కాబోలు" అని గొల్లుమన్నారు పిల్లలందరూ.

శారదమ్మగారి దుఃఖానికి ఆనకట్టలే లేవు.

హార్లిక్స్ గ్లాసుతో లోపలికి ప్రవేశించిన జానీ చేతిలో నుండి గ్లాసు జారిపడింది.

శారదమ్మగారికి ఎవరి సానుభూతి వచనాలు ఓదార్పు నివ్వటంలేదు.

> **అంతరం**
>
> నీకూ...నాకూ...
> ఎప్పుడూ
> రెండూ...రెండూ...
> నాలుగే!
> ఓటొచ్చి
> నేను మితవాదిని
> కాదు తాను
> నువ్వు అతివాదివి
> హెచ్చు వేసావు!
>
> — పీయస్సెస్వీ కవిత

ఇది మామూలు చావు కాదు. 'హత్య, హత్య' అని ఘోషించిందామె హృదయం.

ఆ ఊర్లో ఎవరి నోట విన్నా అదే వార్త, 'పాపం సౌజన్యరావ్‌గారు పిల్లలు గలవారు, ఇది హత్యే అసలు. ఏ నాడూ అనారోగ్యం అనేది ఎరగని మనిషి, అతి మంచి వ్యక్తి' ఇత్యాదులు.

ఊరికి పడమర దిక్కున ఆయన అంతిమ యాత్రకు సన్నాహం.

తూర్పు దిక్కున 'సమ్మె ముగింపు'

విద్యార్థి, విద్యార్థినులు, వారి నాయకుడు ప్రిన్సిపాల్ గారికి శాశ్వతంగా వీడ్కోలివ్వడానికి వచ్చారు.

"సమ్మె ముగిసింది సార్! మిమ్మల్ని బలికొన్నది సార్!" అంటూ కన్నీరు నింపుకున్నారు.

"ఇంత దారుణం జరుగుతుందనుకోలేదు. అసలీ పరిస్థితికి కారకులెవరో తెలుసా సార్! వాళ్ళకు జీతాలు రాలేదని, మమ్మల్ని సాధనాలుగా వాడుకున్న కొందరు లెక్చరర్సు సార్. అయినా కమిటీ కాలేజీలో ప్రిన్సిపాల్‌కేం పవర్సుండవని వాళ్ళకు తెలియకనా సార్! మీరూ వాళ్ళలాగా జీతంతో బ్రతికేవారే కదా సార్!

లెక్చరర్ల మాట విని మిమ్మల్ని తిండి తినకుండా చేసింది మేమేసార్. మీరు ప్రిన్సిపాలైనప్పటి నుంచీ మీ మీద ఈర్ష్యగా వున్నవాళ్ళే యిలా చేశారు సార్. ఆక్సిజన్ ట్యూబ్ తీసెయ్యండని మీరు అంటూ లేవబోతుంటే మీ స్థితికి నవ్వుకున్నారు సార్ వాళ్ళు! వాళ్ళంతా మేకవన్నె పులులు సార్. మాకు తెలియక పొరపాట్న వాళ్ళను నమ్మాం సార్! మిమ్మల్ని మెట్ల మీద నుండి నెట్టింది మేమే సార్. మీ లాంటి అతి మంచి వ్యక్తిని పొట్టన బెట్టుకున్నాం సార్. మమ్మల్ని క్షమించమనడానికూడా అర్హత లేదు సార్!" అంటూ భోరున ఏడుస్తూ, ఆయన భౌతిక కాయంపై పూలు చల్లాడు విద్యార్థి నాయకుడు రామారావ్.

పశ్చాత్తాపాగ్ని అతన్ని నిలువునా దహించి వేస్తోంది. ఎవరు ఏమనుకున్నా, పశ్చాత్తాప పడినా—మానినా సౌజన్యరావ్‌గారు ఇంక తిరిగి రాలేని చోటుకి వెళ్ళిపోయారు.

అసలు మనదేశంలో సమ్మెల పేరుతో జరుగుతున్న ఇలాంటి అక్రమాలకు, అవినీతికీ బాధ్యులెవరు? అని ప్రశ్నిస్తే—

ఆ ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోతుంది.

నడివయసులోని భార్య, ఎక్కువ సంతానం, చదివించవలసిన పిల్లలు, పెళ్ళి చేయవలసిన పిల్లలు...

వీరి బాధ్యతలను ఎవరు స్వీకరిస్తారు?

పెళ్ళై తన సంసార బాధ్యతల్లో మునిగి పోయిన అమ్మాయా? చదువుకునే అబ్బాయా? లోకం పోకడ తెలియని చిన్నారులా? విద్యార్థులా? విద్యార్థి నాయకుడా? అదృశ్య హస్తంలాగ విద్యార్థులను పురికొల్పిన వారా?

ఎవరు?

వారి సమస్యలకి పరిష్కారం కాలమే చెప్పాలి!

> **అంకితం**
>
> గురువుగారు శ్రీ ఎమ్. వి. యస్. శర్మగారికి చిరు సుమమాల —
>
> — రచయిత్రి

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.





వంటలు

గోధుమ మాల్ట్

కావలసిన వస్తువులు : గోధుమలు — అరకేజి, పంచదార — ఒక గ్లాసు, ఏలక పొడి — ఒక స్పూను.

చేయు విధానము :—

గోధుమలు మంచి రకం తీసికొని శుభ్రంగా బాగుచేసుకొని నీటిలోపోసుకోవాలి. గోధుమలు కొనేటప్పుడు పిండి గోధుమలు తీసుకోవాలి. చిరగోధుమలు రవ్వకు పనికి వచ్చేవి మాత్రం తీసుకోకూడదు గోధుమల్లో ఉన్న గింజల్ని కూడా శుభ్రంగా ఏరి నీటిలో పొయ్యాలి. గోధుమల్ని నానబెట్టిన పన్నెండు గంటల తర్వాత, ఆ నీటిని పారపోసి మళ్ళీ మంచినీటిని పోసి ఉంచాలి గోధుమల్ని ఒకరోజు నానబెట్టిన చాలు. తర్వాత గోధుమల్ని బాగా కడిగి ఒక సన్నపాటిగుడ్డను తడిపి అందులో వేసి గట్టిగా మూటగట్టి వుంచాలి. మధ్య మధ్యలో నీళు చలుతూ వుండాలి నీరు ఆరిపోతే గోధుమలుమొక్కలు రాకుండా ఆరిపోతాయి. తర్వాత గోధుమలు చిన్న చిన్న మొక్కలు వచ్చినపుడు తీసి ఎండలో ఆరబెట్టాలి బాగా ఎండిన తర్వాత బాణలిని కాల్చి గోధుమలువేసి వేయించాలి. ఎక్కువ మంటమీద వేయించకూడదు. గోధుమలు మాడిపోకుండా దోరగా వేయించి తీసుకోవాలి [అంటే గోధుమలు నోట్లో వేసుకుంటే కరకరమనాలి.]

తర్వాత తిరగలిని శుభ్రంగా తుడిచి గోధుమల్ని వేసి మెత్తగా పిండి విసరాలి. గోధుమలు విసిరేటప్పుడే పంచదార, ఏలక పొడి వేసుకోవాలి. తర్వాత పిండి జల్లెడతో 'మాల్ట్'ను జల్లించి తీసుకోవాలి ఒక గట్టి మూత ఉన్న సీసాలో మాల్ట్ పోసుకొని మూత పెట్టుకోవాలి గోధుమలతోపాటు పంచదార కూడా వేసి విసరటం వల్ల మళ్ళీ వేరేగా పంచదార కల్పుకునే పని ఉండదు. ఈ గోధుమ మాల్ట్ ఆరోగ్యానికి చాలా మంచిది. కాఫీ, టీ లు ఎక్కువగా తీస్కొనే వారు ఈ మాల్ట్ తాగితే వాటిని చాలా మటుకు తగ్గిస్తారు. పదిహేను రోజులకు సరిపడునంత చేస్కొని సీసాలో పోసి ఉంచుకుంటే నిల్వ ఉంటుంది. ఏలకపొడి ఘుమ, ఘుమలతో మాల్ట్ చాలా రుచిగా ఉంటుంది.

రాగుల మాల్ట్

కావలసిన వస్తువులు :- రాగులు 1 కేజి, ఏలకపొడి 2 స్పూన్లు.

తయారుచేయు విధానము :- ముందుగా రాగుల్ని కొని ఇసుక, తుక్కు లేకుండా బాగుచేసుకొని ఎండలో కొన్ని గంటలు ఉంచాలి రాగులు ఎండటంవల్ల పై పొర తొందరగా ఊడిపోతుంది. తరువాత రోటిని శుభ్రంగా తుడిచి రాగుల్ని వేసి దంచాలి. రాగులు పొడి అవకుండా పొట్టు పోయేలాగా దంచితే చాలు. తరువాత చాటలోపోసి శుభ్రంగా పొట్టు, ఇసుక పోయేలాగా చెరిగి నీటిలో పోసుకోవాలి. రాగుల్ని ఒకరోజు పూర్తిగా నానబెట్టితే చాలు. నానిన తరువాత బాగా కడిగి ఒక సన్నపాటి గుడ్డలో రాగుల్ని వేసి గట్టిగా మూటకట్టి గాలి, వెలుతురు ఉండే ప్రదేశంలో ఉంచాలి. మధ్య మధ్యలో నీళ్ళు జల్లుతూ ఉండాలి.

రాగులు నాని చిన్న చిన్న మొక్కలు వచ్చిన తరువాత తీసి ఎండలో ఎండబెట్టాలి. రాగులు బాగా ఎండిన తరువాత బాణలిలో వేసి వేయించాలి. వీటిని ఎక్కువగా వేయించ కూడదు. మాడిపోకుండా చూసుకొంటూ ఎర్రగా వేగిన తరువాత దించి చల్లారనివ్వాలి. తిరగలిని శుభ్రంగా తుడిచి రాగుల్ని వేసి మెత్తగా పిండి విసరాలి. పిండి జల్లెడతో మెత్తగా ఉండేట్లు 'మాల్ట్' జల్లించుకోవాలి. మాల్ట్‌లో ఏలకపొడి కలపాలి. తరువాత గటి మూత ఉన్న సీసాలో మాల్ట్ పోసి మూత పెట్టుకోవాలి.

రోజూ ఒక గ్లాస్ పాలల్లో రెండు చెంచాల మాల్ట్, పంచదార కలిపి తాగితే చాలా ఆరోగ్యంగా ఉంటుంది. రాగులు బలవర్ధక ఆహారం. వీటిలో చాలావిటమిన్‌లు ఉన్నాయి. పై చెప్పిన గోధుమ మాల్ట్‌లో పంచదార విధిగా కలపాలని లేదు కలపకపోయినా ఫరవాలేదు. పంచదార కల్పటం వల్ల మూత తిన్నగా పెట్టుకోక గాలి తగిలితే మాల్ట్ ఉండలు కడుతుంది. ఎండాకాలంలో ఈ మాల్ట్‌లు చాలా ఉపయోగపడతాయి.

— పి. భానుమతి, కృష్ణజ

ఏక్ సె బఢ్ కర్ ఏక్

మొవ్వ బాబూరావు



చిక్కడపల్లి...

రాజధానిలోని రద్దీ ప్రాంతపు కూడలి.

సినిమా టాకీసులు మీ ఇష్టం వచ్చిన చోట్లలో కట్టుకోకుండా మాంచి సెంటర్స్‌లో కట్టుకుంటేనే మేం పర్మిషన్ ఇస్తామని అన్నారేమో ప్రభుత్వం వారు — నగరపు నడిబొడ్డున నలువైపులా నలభై థియేటర్లు.

ముచ్చటగా మూడు గంటల దాక సినీ ప్రేక్షకుల్ని తమ తమ కడుపుల్లో దాచుకున్న థియేటర్లు అప్పుడే ప్రసవించి నట్లున్నాయి.

అది జన సందోహం కాదు — జన ప్రవాహం. చీమల పుట్టలో మంచి పను న్న చీమల్లా బారులు తీరి ఉన్న జనం. ఎట్నించి ఎటు పోతున్నారో, అసలు ఎక్కడికి వెళ్లాలో వాళ్ళకి తెలుస్తోందా! అన్నట్లుంది ఆ ప్రవాహం.

దేశానికి కావాల్సింది అణ్వస్త్రాలు కావు, అన్నవస్త్రాలని అన్నారు ఆయ నెవరో ప్రముఖుడు.

విదానంగా ఆలోచిస్తే అది కూడా పొరబాటే. మన ఇప్పటి ప్రజలకు కావల్సింది అన్నవస్త్రాలు కూడా కాదు, అంగవస్త్రాలతో నటిస్తున్న వెండితెర నటీనటుల సినిమాలు. అవి చూస్తే చాలు - మరేం అక్కర్లేదు.

తమ జీవితాలలో ఏలాను లేవు రంగులు. కనీసం సినిమాల్లోనైనా ఆ రంగులు తనివి తీరా చూడచ్చు అన్న ఆశ.

సినిమా హాళ్ళు వాళ్ళ దృష్టిలో దేవేంద్ర భవనాలు.

సినిమా తారలే వాళ దృష్టిలో దేవుళ్లూ — దేవతలు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్కుని కంట్రోలో పెట్టలేకపోతున్నాడు

దిక్కుచిలా పని చేసే ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయటం ఆగిపోయాయి.

చేతులు ఏటువైపు సాచాలో అర్థం కావటంలేదు ఇనస్పెక్టరికి.

కమాండర్ ఆర్డర్ ఇచ్చిన మిలటరీలా ట్రాఫిక్ ఆ రద్దీ ప్రాంతం నుంచి తప్పించు కోవటానికి ఓ నియమం, నిబంధన లేకుండా ఒక బండికి ఒక బండీ తోసుకుంటూ, ఒకర్ని ఒకరు ఏదుర్కొంటూ, ఢీ కొడుతూ, గంటలు, హారన్లు మ్రోగిస్తూ, చిందర వందరగా, ఆదరా బాదరగా కుమ్ముకుంటూ, కొట్టుకుంటూ అమ్మవారి జాతరలా కడు రమ్యాతి రమ్యంగా ఉంది ఆ దృశ్యం. ఇంతలో ఓ ప్రక్కన —

స్కూటర్ మహానుభావుడు అదే వేంగిలో తప్పించుకు పోతున్న ఓ నల్ల కారుకు ఢీ కొట్టాడు.

కారు వాడు ఇదేమి పట్టించుకోకుండా ముందుకు పోబోయాడు. స్కూటర్ ముందు భాగం సొట్టపోయింది.

తప్పించుకు పోబోతున్న కారుని జనం ఏలాగైతే పట్టుకున్నారు అప్పుడే చూసొచ్చిన తెలుగు సినిమాలో హీరో గురుకు వచ్చాడేమో వాళ్ళకి, బలవంతంగా కారులో ఉన్న పెద్ద మనిషిని క్రిందకి దింపారు. అంతే - స్కూటర్ నడిపిన పెద్దమనిషి స్కూటర్ దిగి కారు పెద్దమనిషిని చితకబాదాడు. అంతే ఒకటి, రెండు, మూడు ..ఏవరికి చేతనైన సహాయం వాళ్ళు చేసారు. కుయ్ కుయ్ మనకుండా అలా దెబ్బలు తింటూనే ఉన్నాడు కారు మనిషి



ఏక్ సే బఢ్ కర్ ఏక్

కసకసా చేసిన మనిషిలా ఉన్నాడు కాబట్టి ఆ దెబ్బలకు నిభాయించుకోలిగాడు, మరొకడైతే ప్రియా పచ్చడై పోయేవాడు. స్కూటర్ వాడికి ధైర్యం మరింత హెచ్చింది.

పబ్లిక్ పబ్లిక్‌గా తనకి సహాయం చేస్తోంది. తనని సమర్థిస్తోంది. తనతో పాటు నాలుగు దెబ్బలు వాళ్ళూ వేస్తూనే వున్నారు.

ఎవరిది రాంగ్ సైడో అసలు ఎవరికీ తెలీదు.

స్కూటర్కి చిన్న చిన్న గాయాలు తగిలాయి కాబట్టి తప్పంతా కారుదే అని ఏకగ్రీవంగా తేల్చారు. అంతే...

స్కూటర్ పెద్దమనిషి మెదడు పదునుగా పనిచేస్తోంది.

“కొత్త బండి, మొన్ననే బ్లాక్‌లో కొన్నాను. ఇప్పుడు చూడు నువ్వు చేసిన ఘనకార్యానికి ఎలా తయారయిందో! దీన్ని నువ్వు ఇప్పుడు బాగుచేయించావా సరే, లేకపోతే నువ్వూ నీ కారూ ఇక్కడ్నించి కదల్నియ్యను...” స్కూటర్కి ఉన్న పాతగాయాల్నికూడా కొత్త లెక్కల్లో చూపించేసాడు.

‘అవును వదలద్దు... బాగుచేయించమనండి...’ జనం ఏకగ్రీవంగా గోల పెడుతున్నారు.

కారు సర్దార్‌జీ స్కూటర్ మార్వాడీ అక్రమానికి ఒప్పుకుంది చేసేదేమీ లేక.

జనం క్షణక్షణానికి ఆవేశపూరితులవుతున్నారు.

పక్కనే ఉన్న మోటార్ రిపేర్ షాపులో ఉన్న కుర్రాణ్ణి పిలిచి స్కూటర్ని బాగుచేయమన్నాడు.

కుర్రాడు ఆశ్చర్యపోయాడు. దీనికోసమా ఇంతమంది కలిసి పాపం సర్దార్‌జీని తెగ బాదారు. అవి మైనర్ రిపేర్స్. పైగా ఎప్పట్నించో ఉన్నవిలా ఉన్నాయి. కొత్తగా తగిలిన గాయాలు ఏవీ లేనట్టున్నాయి. మార్వాడీ గోల్డెన్ బుర్రని మెచ్చుకోక తప్పింది కాదు.

ఐదు రూపాయల కూలీతో అయ్యేపనిని, పరిస్థితిని, పరిసరాలను బట్టి పాతిక రూపాయలు వసూలు చేసింది ఆ చిన్నాడి సిల్వర్ బుర్ర.

ఎలాగైతే స్కూటర్ బాగుపడింది.

గురుకులాలు–కులగురువులు

అలనాటి
గురుకులాల
గురువులు
ఈనాటి
విద్యాలయాల
కులగురువులు !
కులాలు నిలిస్తే
యూనివర్సిటీలు
టంకశాలలైతే —
కులాల వారి
కాలేజీల్లో
వల్లధనమున్న
బుల్లోళ్ళకు
చెల్లని నాణాలే
పంతులు !

— పిప్పళ్ల సూర్యప్రకాశరావు

బాగుపడటానికి అసలు అక్కడ అయిందేముంది? చేసిందేముంది?

క్లచ్ ఒక్కసారి నొక్కి సరిగ్గా ఉందో లేదో చూసుకోమన్నాడు సర్దార్‌జీ!

అతని అమాయకత్వానికి లోలోపలే నవ్వుకున్నాడు మార్వాడీ మహారాజా.

ఎప్పట్నుంచో బాగుచేయిద్దామన్న ఆ రిపేర్లు బాగుపడ్డాయి. తన తెలివితేటలకు తనే మురిసిపోయాడు.

సర్దార్‌జీ పాతిక రూపాయలు జేబులోనుంచి తీసి స్కూటర్ రిపేర్ చేసిన కుర్రాడికి ఇచ్చాడు.

తన పని తను నిర్విఘ్నంగా జరుపుకున్నట్టు, స్కూటర్ స్టార్ట్ చేసాడు గర్వంగా మార్వాడీ.

ఇంతలో సర్దార్‌జీ అతి మామూలుగా స్కూటర్ పెద్దమనిషి చేయిపట్టుకున్నాడు.

ఏమిటన్నట్టు ప్రశ్నార్థకంగా చూసాడు.

చెల్లాచెదురైపోతున్న జనం మళ్ళీ ఏం జరగబోతుందనో ఆసక్తితో ముందుకు వేసిన రెండడుగుల్ని వెనక్కి తీసారు.

“భాయీ! నీ స్కూటరు బాగుపడినట్టేనా?”

“బిల్‌కుల్” అన్నాడు స్కూటర్ భాయి గర్వంగా.

‘దాన్ని బాగుచేయించిందెవరు?’

'మస్తే!' అన్నాడు. ఇంకెవరుచేయిస్తారు మగాడా! అన్నట్టుంది అతని జవాబు.

కొంపదీసి కారు కూడా ఏదైనా రిపేరు కొచ్చిందా ఏం ఖర్మ! అనుకున్నాడు.

అదృష్టం కొద్దీ అలాంటిదేమీ లేనట్టుంది.

అప్పటికే అక్కడి జనంలో ఓ పదిమంది దాకా సర్దార్జీలు ఎక్కడ్నుంచి వచ్చారో! కారు సర్దార్జీ వెనక చేరి 'క్యాహువా భాయి బోలో' ధైర్యం చెప్పారు.

''దేఖో భాయి! నీ స్కూటర్కి దెబ్బలు తగిలాయి. నా తప్పని అందరూ అన్నారు. దానిని అందరి ముందు రిపేర్ చేయించాను. ఈ యాక్సిడెంట్ ఎందుకు జరిగిందో, ఎలా జరిగిందో, అసలు ఎవరిది తప్పో ఎవరికీ తెలియదు. కాని తప్పు నాదేనని అందరూ కలిసి నన్ను కొట్టారు'' అంటూ నుదుటిమీద అదిమి పెట్టి ఉన్న చేతిని నెమ్మదిగా తీసాడు. రక్తం కారుతోంది.

అది చూసి మిగిలిన సోదర సర్దార్జీలు ఆవేశపూరితు లయ్యారు.

మార్వాడి వైపు ఒక అడుగు ముందుకు వేసారు.

బలవంతం మీద కారు సర్దార్జీ వాళ్ళని ఆపగలిగాడు.

''చూడు బిరదర్! నా ఈ గాయం మాయాలంటే ఆస్పత్రిలో నేను అడ్మిట్ అవాలి కనీసం కొన్ని వందలైనా ఖర్చు అవుతుంది. ఓ రెండొందలు నాకిచ్చి నువ్వూ, నీ స్కూటర్ నిరభ్యంతరంగా ఇక్కడ్నించి వెళ్ళచ్చు'' తాపీగా చెప్పి స్కూటర్ హేండిల్ని బలంగా పట్టుకున్నాడు.

'పిచ్చిగాని ఎక్కలేదు కదా' అన్నాడు స్కూటర్ బాబ్జి.

జనం విస్తుపోయి చూస్తున్నారు.

'పిచ్చి పిచ్చిగా వాగకు, నీ స్కూటర్ని నేను బాగు చేయించాను. నాకు మీ రందరూ ప్రసాదించిన ఈ గాయాన్ని మీరే బాగుపడేటట్లు చేయించండి. లేకపోతే నే నడిగిన రెండొందలు మర్యాదగా ఇయ్యి.'

సర్దార్జీ చెయ్యి స్కూటర్ మనిషి కాలర్ దాకా వెళ్ళింది.

అనుకోని ఈ సంఘటనకు విభ్రాంత పోయాడు స్కూటర్ భాయి.

చుట్టూ వింత చూస్తున్న జనం పరిస్థితీ అలానే ఉంది.

అప్పుడే అటుగా వచ్చిన పోలీసు కూడా పరిస్థితిని అర్థం చేసుకుని సర్దార్జీనే సమర్థించాడు.

పరిస్థితి తారుమారయింది.

ఇంకా కాస్సేపుంటే ఏమవుతుందో?

'నా దగ్గిర డబ్బు లేదు' అమాయకంగా అన్నాడు స్కూటర్ బాబ్జి.

'అడగవయ్యా! ఇందాక నన్ను కొట్టటానికి సహాయం చేసిందిగా ఈ జనం! ఇప్పుడు కూడా అడుగు డబ్బు ఏదైనా సహాయం చేస్తారేమో' సర్దార్జీ గర్జించాడు. నుదుటి మీద నుంచి రక్తం కారుతూనే ఉంది.

ఇంకో రెండు నిమిషాలలో కర్ఫ్యూ విధిస్తారేమో అన్నట్టుంది పరిస్థితి. జనం నెమ్మది నెమ్మదిగా జారుకుంటున్నారు. తెలుగు సినిమాలోని హీరో ఇప్పుడు గుర్తుకు రావటంలేదు.

గుమిగూడిన జనం అంతా ఓ నిమిషంలో మంత్రం వేసినట్టు మాయమయి పోయారు.

స్కూటర్ మనిషి పోలీసు వంక సాదేయ పూర్వకంగా, ఆశగా చూస్తున్నాడు 'మన్నైనా నన్ను కాపాడలేవా' అన్నట్టు.

అవతల సర్దార్జీలంతా తన వంక క్రూరంగా చూస్తున్నారు. జేబులో రెండు పదులు తప్ప మరేం లేదు.


సర్దార్జీ ఓ నిర్ణయానికి వచ్చినట్టున్నాడు. ఇంకేం అనదలచుకోలేదు. తన చేతిలోనే ఇరుక్కుపోయిన బాబ్జీగారి వేలి ఉంగరాన్ని బలంగా ఊడబెరికాడు. 'ఇదిగో నా అడ్రస్, రెండొందలు తెచ్చి ఇస్తే నీ ఉంగరం నీకు దక్కుతుంది. లేదా అంతే' అంటూ తాపీగా కారు వైపు నడిచాడు తోటి మిత్రులకు కృతజ్ఞతలు చెబుతూ.

గుడ్లప్పగిస్తూ అలానే చూస్తుండి పోయాడు ది గ్రేట్.

ఇందులో తను జోక్యం కలగ చేసుకోటానికి ఏమీ లేదనుకుంటూ నెమ్మదిగా జారుకున్నాడు రక్షక భటుడు.

'నుదుట మీద కురుపు తనకి ఎంత సహాయం చేసిందో' అని ఉప్పొంగి పోయాడు సర్దార్జీ, సరి అయిన టైంలో తనకొచ్చిన తెలివితేటల్ని మెచ్చుకుంటూ.

స్కూటర్ బాబ్జి గోల్డెన్ బుర్రని మెచ్చుకున్న రిపేర్ చేసిన కుర్రాడి సీక్రెట్ బుర్ర, సర్దార్జీ ప్లాటినం బుర్రకి జోహార్లు అర్పించింది.



హైదరాబాద్ నోట్‌బుక్

వీరాగ్రణి శ్రీ సుబ్బారాయుడు !

సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ బి.వి. సుబ్బారాయుడు గారు ఏప్రిల్ 10 వ తేదీన కాలధర్మం చెందడంతో ఆంధ్రప్రదేశ్ గొప్ప సివిల్ న్యాయవాదిని, గొప్ప ఇండో యూరోపియన్ భాషల విజ్ఞుని, భారత సంస్కృతి కోసం జీవితాన్నే ముడుపు కట్టిన వీరాగ్రేసరుణ్ని, ఆధునిక పద్ధతులతో సులభంగా సంస్కృతి నేర్పే సంస్కృతాచార్య సత్తముణ్ని కోల్పోయింది. శ్రీ సుబ్బారాయుడు జన్మించింది పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకా ఉండిలో 1909 సెప్టెంబర్ 2 వ తేదీన. ప్రాథమిక, ఉన్నత పాఠశాలా విద్యను ఉండిలోనే పూర్తి చేసి, విజయనగరంలోని మహారాజా కాలేజీలో పట్టభద్రుడై, కాశీవిశ్వ విద్యాలయంలో ఏకకాలంలోనే సంస్కృతంలో ఎం. ఏ. పట్టం, ఎల్.ఎల్.బి. పట్టం పుచ్చుకొన్నారు. 1933 లో హైదరాబాద్ వచ్చారు. పనాలంటే ప్రారంభిద్దామంటే ఉరుదు అవసరం. కనుక ఉరుదూ నేర్చుకోడానికి, జీవితరంగంలో అనుభవం సంపాదించుకోడానికి పూనుకొని గురుకులంలో సంస్కృతాధ్యాపకులుగా చేరారు. కొన్నేళ్ళు జాగీర్ కమిషన్‌లో ఎస్టేట్ సెక్రటరీగా పని చేశారు. కొంతకాలం ట్రావన్‌కూరు బ్యాంకులో రిసీవర్‌గా పని చేశారు. ఏ పనిలో ఏ వృత్తిలో వున్నా చిటారు కొమ్మ అందుకోగల వారు. కాని, ప్రధానాశయం న్యాయవాదిగా—వుండి దీనులకు సేవ చేయడం గనుక 1940 లో రాజా బహద్దూర్ అరవ మదు అయ్యంగార్ వద్ద జూనియర్‌గా చేరారు. ఏడేళ్ళ వివిధ రంగాల అనుభవం న్యాయవాది వృత్తికి వినియోగపడింది. కొన వూపిరి వరకు న్యాయవాదిగా అక్షరాలా న్యాయవాదిగా, అత్యుత్తమ అగ్రశ్రేణి న్యాయవాదిగా జీవితం గడిపారు. 1960 నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ సిటీ సంఘ చాలక్‌గా వున్నారు. 1975 లో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. అప్పుడు ఆర్. ఎస్. ఎస్.వారిని కారాగారాలలోకి తోయడం ప్రారంభమయింది. శ్రీ సుబ్బారాయుడు ధైర్యంగా నిలబడ్డారు. 19 నెలలు కారాగారక్లేశం అనుభవించారు. విడుదలయిన పిదప ఆయన యశశ్చంద్రికలు ప్రత్యర్థులకు చాల వేడిగా, అభిమానులకు మరింత చల్లగా ఉంటూ సత్కార్య కలాపాలను తమతో పాటు విస్తరింప జేశాయి. ఆయన తన ఆశయం నుంచి ఏనాడూ అణువైనా ప్రక్కదోవ లేదు. పొల్లు మాట పలకలేదు, పలికినది కాదనలేదు. ఈ చేత చేసింది ఆ చేతికి తెలియకుండా గుప్త దానాలు చేశారు. పలువురు విద్యార్థులకు సహాయం చేశారు. ఆపన్నులకు న్యాయసహాయం చేశారు. న్యాయమైన కేసులే చేపట్టారు. తిమ్మిని బమ్మిగాను బమ్మిని తిమ్మిగాను చూపడానికి ఎన్నడూ ప్రయత్నించలేదు. అది ఆయన తత్త్వం కాదు. ఆయనకు భాషా శాస్త్రం అభిమాన విషయం. బహిరంగ ఉపన్యాసాలలో ఆయన అపార పాండితి తెలిసేది. స్మృతులలో ప్రత్యేకంగా కృషి చేశారు. ఉరుదూలో వున్న ఇన్‌కం టాక్స్ యాక్ట్‌ను ఆంగ్లంలోకి అనువదించారు. బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహానికి అధ్యక్షులుగా వున్నారు జీవితాంతం. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమారుడు శ్రీ పురుషోత్తం టెక్స్‌టైల్ కార్పొరేషనులో పని చేస్తారు. రెండవ కుమారుడు శ్రీ శేషశాయి న్యాయ శాస్త్రం చదువుతున్నారు. తండ్రికి నిజమైన వారసుడు కావాలని ఆయన ఆకాంక్ష. శ్రీ సుబ్బారాయుడుగారిని చూచినప్పుడల్లా నాకు మార్క్సిస్టు నాయకుడు శ్రీ పి.రామమూర్తి జ్ఞాపకం వస్తాడు. ఇద్దరికీ ఒకే కాలు అవుడు. ఆశయాలు వేరయినా, ఆదర్శాలు భిన్నమయినా, స్వభావాలు మాత్రం ఒక్కటే. అదే దృఢ సంకల్పం. అదే పట్టుదల, అదే వాగ్ధాటి, అదే న్యాయవాది శాస్త్ర పాండిత్యం. అదే నవ్వు చెప్పే తీరు. ఆయన—ఒక్క మాటలో సత్పురుషుడు. అలాంటి మహా వ్యక్తి కాలధర్మం చెందడం ఆప్తులకు, బంధువులకే కాదు—ప్రత్యర్థులకు కూడా విచారకరమే. ఆయన వంటి వ్యక్తి అరుదుగా జన్మిస్తారు.

ప్రతిపక్షాల మౌన ప్రదర్శనం :

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడానికి వెళ్తున్న భారతీయ జనతా కార్యకర్తల పై పోలీసులు జరిపిన లాఠీ బాష్ప వాయు ప్రయోగాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఏప్రిల్ 15 న నగరంలో మౌన ప్రదర్శనం జరిపింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావు మున్నగు వారు ఈ మౌన ప్రదర్శనలో పాల్గొన్నారు. వేలాది మహిళలు, కార్యకర్తలు పాల్గొన్న ఈ ప్రదర్శనం ఉదయం తొమ్మిదిన్నరకు ప్రారంభమై గంట తర్వాత అంబేద్కర్ విగ్రహం చేరింది. వీధుల కిరువైపులా వేలాది మంది ఈ ప్రదర్శనను చూచారు. ఆసక్తితో ప్రదర్శన అనంతరం జరిగిన సమావేశంలో శ్రీ రామారావు ప్రసంగిస్తూ మానవతకు, సమానతకు ప్రతీక అయిన డాక్టర్ అంబేద్కర్ జయంతి నాడు పోలీసులు దుర్వ్యవహారం జరుపడం అమానుష మని విమర్శించారు. శ్రీ నాదెండ్ల భాస్కరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఏప్రిల్ 16 వ తేదీన ప్రతిపక్షాలు పోలీసుల దమనకాండకు నిరసనగా మౌన ప్రదర్శన జరిపాయి. 14 వ తేదీన భారతీయ జనతా పార్టీ పై జరిగిన అమానుషకృత్యం పై న్యాయవిచారణ జరుపాలని ప్రతిపక్షాలు కోరాయి. ఈ ప్రదర్శనలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వల్లూరి బసవరాజు, లోకదళ్ అధ్యక్షుడు శ్రీ గౌతులచ్చన్న, జనతాపార్టీ నాయకుడు శ్రీ జైపాల్ రెడ్డి, రిపబ్లికన్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరీబాయి, బి.జె.పి. నాయకుడు శ్రీ వెంకయ్య నాయుడు, తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. నారాయణ, రాష్ట్ర బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ పి.వి. చలపతిరావు, శ్రీ బంగారు లక్ష్మణ్, సి.పి. ఎం. నాయకుడు శ్రీ భాస్కరరావు, పలువురు శాసన సభ్యులు పాల్గొన్నారు. మౌన ప్రదర్శనం తర్వాత ప్రతిపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, ట్యాంక్ బండ్ పోలీస్ స్టేషను పక్క వున్న పార్కులో బహిరంగ సభ జరిపారు. పోలీసులు లాఠీచార్జి



కళాసాగర్ (మద్రాసు) 10వ జన్మదినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భరతనాట్య ప్రదర్శన యిచ్చి, సంస్థ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. లింగం వద్దనుంచి మొమెంటోని అందుకుంటున్న పిపినటి సంగీత.

మీాద న్యాయ విచారణ జరిపించాలని బి.జె.పి. తరపున శ్రీ వెంకయ్య నాయుడు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదించారు.

ముఖ్యమంత్రి తొలి విజయం :

ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికలు జరిగే ప్రసక్తి లేదని ఇందిరా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఏప్రిల్ 16న అధికార రీత్యా ప్రకటించడం ముఖ్య మంత్రి శ్రీ వెంకటరామ్ తొలి ఘన విజయమనవచ్చు. తాము ఇప్పుడే అధికారానికి వచ్చారు కనుక కొంతవ్యవధి వుంటే, కొన్ని మంచి పనులతో ప్రజలను ఆకట్టుకొనడానికి కృషి చేయవచ్చునని , కొత్తగా తలయెత్తిన తెలుగు దేశం పార్టీ బలాబలాలు అప్పటికి తేలుతాయని, ముఖ్యమంత్రి అధిష్ఠాన వర్గానికి వచ్చచెప్పడంలో కృతకృత్యులయ్యారు. ఇప్పుడిక వ్యవధి లభించింది గనుక మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, పార్టీ పటిష్ఠీకరణ, ఎన్నికలకు సమాయత్తీకరణ, చురుకుగా సాగించవచ్చు. ఎన్నికలు హటాత్తుగా తలపై పడితే తమ భవితవ్యమేమిటా అని గుబులు పడుతున్న పలువురి గుండె దడ కూడా అధిష్ఠాన వర్గం ప్రకటనతో తగ్గింది. కొన్ని ప్రతిపక్షాలు మధ్యంతర ఎన్నికలు పాలక పక్షానికి నష్ట దాయకమని చెప్పుతున్నా పాలక పక్షం వారు కొందరు తమకెక్కడ ఎన్నికల్లో ఉద్వాసన కలుగుతుందో ఏమోనని జంకే వారు. వారంతా గుండె మీద చేయివేసుకొని నిద్ర పోతున్నారని వినికిడి. తెలుగుదేశం వంటి కొత్త పార్టీ కూడా తమకు పుంజుకోడానికి కొంత అవకాశం కలిగి నదంటూంది. ఏమైనా ఎన్నికల హడావుడి తగ్గింది గనుక అన్ని పక్షాలు వూపిరి తీసుకుని నిర్మాణ కార్యక్రమం సాగించవచ్చు.

ఉపశ్రుతి :

ఏం శాస్త్రిగారూ, మీాకు సన్మానం చేసి, వెయ్యిన్నూట పదార్లు కానుక ఇచ్చారుట గదా— అన్నాను మిత్రులు శ్రీ పిలకా గణపతిశాస్త్రి గారితో ఇటీవల మద్రాసులో కలుసుకొన్నపుడు. అదొక గాధ— అన్నారు ఆయన సహజహాస్య ధోరణిలో . ఏమిటా గాధ? అనడిగాను. శాస్త్రి గారికి సభలో వేయిన్నూట పదార్లు అని పైన వ్రాసిన కవరు అందజేశారు. సభానంతరం విప్పి చూస్తే ఒట్టి కాగితం వుందట. ఆయనసహజ సంకోచ స్వభావుడు. ఆలోచించి ఆలోచించి నిర్వాహకులను అడిగారట ఏమిటిది? అని. కొన్ని చిక్కుల్లో వున్నాము, వాడుకొన్నాము. రెండు మూడు నెలల్లో ఇస్తాము లెండి. ఎక్కడికి పోతాయి మీా డబ్బులు.? అన్నారట సన్మాన నిర్వాహకులు. ఆరు నెల్లు గడిచి పోయాయి అన్నారు— శాస్త్రిగారి సన్మాన సభకు వెళ్ళిన ఆయన మిత్రులొకరు. పాపం! గణపతి శాస్త్రిగారు— అనుకున్నాను.

—తిరుమల రామచంద్ర

అవీ.. ఇవీ.. అన్నీ..

ఆంధ్ర సారస్వత సంఘం (అసన్‌సోల్) రజితోత్సవ సంచిక

అసన్‌సోల్ ఆంధ్ర సారస్వత సంఘంవారు తమ సంస్థ రజితోత్సవ సందర్భంగా వెలువరించిన ఈ ప్రత్యేక సంచికలో సంస్థకి సంబంధించిన వివరాలతో పాటు కథలు, కవితలు, వ్యాసాలనేకం ఉన్నాయి. ప్రతులకు వివరాలకి, శ్రీ వై. ఎం. కె మూర్తి, కార్యదర్శి 889, ట్రాఫిక్ కాలనీ, ఈస్టరన్ రైల్వే, అసన్‌సోల్ — 713 301 (పశ్చిమ బెంగాల్)

రుధిరజ్యోతిస్సర్వం

శ్రీరంగం నారాయణబాబు కవితా జీవితం (ఆరుద్ర పీటికతో). రచన : శ్రీ అవంత్స సోమసుందర్. 124 పేజీలు. వెల పది రూపాయలు. ప్రచురణ : కళాకేళి ప్రచురణలు, పిఠాపురం —533450.

ప్రతులకు : (1) విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ—520 004. (2)నవోదయా పబ్లిషర్సు,ఏలూరు రోడ్డు, విజయవాడ—520 002. (3) ఆంధ్ర సారస్వత పరిషత్, తిలక్ రోడ్, హైదరాబాద్—500 001.

స్తోత్ర మంజరి

పారాయణ యోగ్యమైన 27 సంస్కృత అష్టకాల సంపుటి. 104 పేజీలు. వెల 6 రూపాయలు. ప్రతులకు : అనుపమ పబ్లికేషన్స్, ఎస్—114, 6వ అవెన్యూ, ఈస్ట్ అన్నానగర్, మదరాసు— 600 102.

చైతన్య స్వరాలు

దుందుభి ఉగాది మినీ కథల సంకలనం 20 పేజీలు, వెల 2 రూపాయలు. ప్రతులకు విజయ సాహితి, విజయపురి నార్త్, హిల్ కాలనీ—508202, కెనాల్స్, నాగార్జునసాగర్.

ఆర్య చాణక్య

ఏకపాత్రాభినయం. రచన శ్రీ డి.వి.ఆర్ కె. ప్రసాద్ (రాధశ్రీ). 8 పేజీలు వెల రు. 1.50. ప్రతులకు రచయిత పేర పిడుగురాళ్ళ (పోస్టు) గుంటూరు జిల్లా కి రాయాలి.

మరో ప్రపంచపు మంటల్లో పోలెండు

రచన: శ్రీ శివరాం. 32 పేజీలు గల ఈ పుస్తకం వెల రు. 1.25. ప్రతులకు సాహిత్య నికేతన్, 3—4, 705 4 నారాయణగూడ, హైదరాబాద్—29.



శ్రీ విజయ మ్యూజిక్ అండ్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్ బెంగుళూరువారు ఇటీవల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ సత్యంని సన్మానించి "సంగీత రత్న" బిరుదుని ప్రదానం చేశారు. సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ కె. రత్నం, కర్నాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ ఎ ఆర్ రాజు, సన్మానితుడు శ్రీ సత్యం, శ్రీ ఎస్. బి గారప్ప గార్లని చిత్రంలో చూడవచ్చు.

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

ముఖచిత్రం

మాధవి ముఖచిత్రం (23—4—82) చాలా అసహ్యకరంగా ఉంది. దయచేసి ఇక ముందు ఇటువంటి అసభ్యకరమైన ముఖచిత్రాలు వేయరని ఆశించుచున్నాము.

ఎ నాగమణిరెడ్డి (హిరమండలం)

కథలు

23—4—82తేది పత్రిక మాధవి ముఖచిత్రం ఏమి బాగాలేదు.

'తల్లి చాటుతల్లి' కథలో పిల్లలు ఎంత విసిగిస్తున్నా వాళ్లను సముదాయిస్తూ వాళ్లతోనే తమ జీవితాన్ని పెనవేసుకోవడంలో ఎంతమాధుర్యముందో తెలిపారు.

ఎస్. ఇందుముఖి (హైదరాబాద్)

* * *

23—4—82 సచిత్ర వారపత్రిక ఆంధ్ర పత్రికలో ముమ్మెంతో ఆకట్టుకొన్న కథలు "బహుదూరపు బాటసారులు" "సమాధానం" "ఆపదలో ఆత్మీయుడు." ప్రచురించినకార్యానులన్నిమమ్మెంత గానో నవ్వించాయి.

వై. మురళీకృష్ణ, శేఖర్, జయశ్రీ, పద్మప్రియ (తిరుపతి)

* * *

23—4—82 సంచికలోని కథలలో మాకు 'అన్వేషణ'' కథ బాగా నచ్చింది. కథలో ఎన్నుకొన్న థీమ్, కథనుచెప్పే తీరు బావున్నాయి. కవితలలో "గ్యాప్" కవిత చిన్నదయినా బావుంది.

వి.ఎం.డి. ప్రసాద్ (ఆదోని)

23—4—82సంచికలో ముసునూరి పేరయ్య శాస్త్రిగారు తమ "బహుదూరపు బాటసారులు కథలో ప్రస్తుత సమాజంలో వేషమ్యా ఆఫీసుల గూర్చి చక్కగా వివరించారు. అదేవ్య వెంకటనూ నారాయణగారు తమకథ "సమాధానం"లో చిన్న పిల్లలు ఆటలలో చూపే శ్రద్ధా సక్తి తెలియ జేశారు. రచయితలకి మా కృతజ్ఞతలు

వేమూరిసాయి, ప్రసాద్, దేవసేవి

పొరపాటు

నా కథ 'బహుదూరపు బాటసారులు'' సంచిక) కథలో యాదృచ్ఛికంగా ఒక ఎంప్లాయిమెంటు కార్యాలయుంది అన్నా కానీ,దాన్ని లాప్సయిందని అంటారు. పాఠకులు విషయాన్నిగమనించగలరని ఆశిస్తాను. ఇది అ కుండా ఒరిగిన పొరపాటు.

ముసునూరి పేరయ్యశాస్త్రి

సీరియల్స్

"మాధవి" ముఖచిత్రంలో వెలువడిన పత్రిక అసభ్యకరంగా తోంది ఈవారం సీరియల్ ఎంతో సస్పెన్స్‌తో సాగింది. యల్ మొదటి నుంచి చివరి వరకూ మా చేత వోర్పుతో చదివింప జేస్తోంది రసవత్తరమైన యల్‌నులంద చేస్తున్న రచయిత్రిగారికి మా వాదాలు.

రాకుర్తి సత్యనారాయణశ్రీనివాస్ (కాకి

* * *

23—4—82 నటి మాధవి ముఖచి వెలువడిన మీ (మా) పత్రిక చదివినాం. మీ రిస్తున్న రెండుసీరియల్స్ ఆణిముత్యా పోటీ పడుతున్నట్లు ముందుకు సాగుతూ లను రంజింప చేస్తున్నాయి

చోడవరపు పద్మా,

ఫాల్గుణుని డైరీ

23—4—82న వెలువడిన మీ వారపత్రిక ముఖచిత్రం చాలా అసభ్యం పోతే మీ ఫాలాక్షునిడైరీలో 'ప్రపంచం వంతెన'గా గంగానది బ్రిడ్జి పొడవు 500 మీటర్లు అని పేర్కొన్నారు. కాని అది తప్పు. బ్రిడ్జి పొడవు 5 5 కి మీ

బి ఎస్ ఆర్. మూర్తి,

* అచ్చు పొరపాటుకి చింతిస్తున్నాము.

(సం.)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.
Editor : S. Radhakrishna.